అక్షర కలం తెలుగు దిన పత్రికలో
పదవి విరమణ, కోర్టు నోటీసులు,
జన్మదిన, వ్యాపార అభివృద్ధి కొరకు
మరియు అన్ని రకాల ప్రకటనలు
ప్రచురించబడును.
సంప్రదించండి
93962 18955
aksharakalam@gmail.com
అక్షరకలం
తెలుగు దినపత్రిక

epaper. aksharakalam. com

# అక్షరకలం

తెలుగు దినపత్రిక

aksharakalam@gmail.com

అక్షరకలం
తెలుగు దినపత్రిక
విలేఖరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో సంచలనంగా దూసుకెళ్తున్న 'అక్షర కలం'తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు మండలాల వారిగా, నియోకవర్గాలవారిగా, జిల్లాల వారిగా విలేకరులు, యాడ్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను.
గమనిక : డిగ్రీ ఉత్తీర్ణులు మరియు వివిధ పత్రికలలో పని చేసిన అనుభవం ఉన్నవారికి ప్రాముఖ్యత కలదు
epaper.aksharakalam.com
aksharakalam@gmail.com
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ :
93962 18955

సంపుటి : 17 సంచిక : 206 | 05-09-2025 శుక్రవారం | ఎడిటర్ : పిట్టల రామకృష్ణ | నల్లగొండ | హైదరాబాద్ | వరంగల్ | మహబూబ్‌నగర్ | పేజీలు : 12 వెల : రూ.1.00


# బాధితులకు భరోసా

వివరాలు 2లో..

- కామారెడ్డి జిల్లాలో సీఎం రేవంత్ పర్యటన
- వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటన
- వరద నష్టాలపై స్థానికులతో చర్చ
- బ్రిడ్జిల నిర్మాణంపై నివేదికలు తయారుకు ఆదేశం

వందేళ్లలో ఎప్పడూ రానంత వరద ఈ ఏడాది వచ్చిందని.. తమ ప్రభుత్వం బాధితులను కచ్చితంగా ఆదుకుంటుందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి భరోసా కల్పించారు. ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ బాధితులకు అండగా నిలిచి ఆస్తి, ప్రాణ నష్టం జరుగ కుండా చూశారని చెప్పకొొచ్చారు. కష్టం వచ్చినప్పడు అండగా ఉండే వారే నాయకులని తెలిపారు. బాధి తులకు అండగా ఉండి ఎమ్మెల్యే మదన్ మోహన్ ఆదుకున్నారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అభినందించారు.





## టారిఫ్ యుద్ధాన్ని ముగించండి

ట్రంప్‌కు శశిథరూర్ సలహా

వార్త 2లో

# అధికారులు సమన్వయంతో పని చేయాలి

- విపత్తుల సమయంలో అప్రమత్తంగా ఉండాలి
- కామారెడ్డి వరదల్లో అధికారుల కృషి ప్రశంసనీయం
- నష్టానికి సంబంధించి నివేదికలు సిద్ధంచేయాలి
- కేంద్రం నుంచి సాయం అందేలా చూడాలి
- యూరియా కోసం పడిగాపులు పడకుండా చూడండి
- కామారెడ్డిలో అధికారులతో సీఎం రేవంత్ సమీక్ష

వివరాలు 2లో..



వరదలు, విపత్తుల సమయంలో అధికారులు సమన్వయంతో పనిచేయాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. ఇటీవల కురిసిన వర్షం, వరదలతో కామారెడ్డి జిల్లాకు తీవ్ర నష్టం జరిగిందన్నారు. పంటలకు, ఆస్తులకు తీవ్ర నష్టం చేకూరిందన్నారు. గురువారం సీఎం రేవంత్ రెడ్డి కామారెడ్డి జిల్లాలో పర్యటించారు. ఇటీవల కురిసిన భారీ వర్షానికి కామారెడ్డి వణికిపోయిన విషయం తెలిసిందే.



## పోలీసుల ఆంక్షలపై రాజాసింగ్ ధ్వజం

గణేశ్ నిమజ్జనాలను ఉద్దేశించి రాజాసింగ్ వ్యాఖ్యలు
డీజేలు, బ్యాండ్లు వద్దనడానికి పోలీసులు ఎవరని ప్రశ్న
హిందూ పండుగలపై ఆంక్షలు సరికావన్న రాజాసింగ్

వార్త 2లో

## ఈ నెల 7న ఆకాశంలో అద్భుతం.. సంపూర్ణ చంద్రగ్రహణం

- ఈ దశాబ్దంలోనే అత్యంత ప్రకాశవంతమైన గ్రహణం
- రాత్రి 8:58 గంటలకు గ్రహణం ప్రారంభం
- రాత్రి 11 గంటలకు సంపూర్ణ చంద్రగ్రహణం
- తెల్లవారుజామున 2:25 నిమిషాలకు పూర్తి



ఈ నెల 7వ తేదీన ఆకాశంలో అద్భుతం చోటుచేసుకోనుంది. గడిచిన దశాబ్ద కాలంలోనే అత్యంత ప్రకాశవంతమైన చంద్రగ్రహణం ఏర్పడనుంది. రాత్రి 8:58 గంటలకు మొదలై 11 గంటలకు సంపూర్ణ చంద్రగ్రహణం ఏర్పడి, తెల్లవారుజామున 2:25 గంటలకు గ్రహణం విడవనుంది. నార్త్, సౌత్ అమెరికాలోని కొన్ని ప్రాంతాల్లో మినహా మిగతా దేశాల ప్రజలు నేరుగా గ్రహణాన్ని చూడొచ్చని పరిశోధకులు వెల్లడించారు. ఆకాశం మేఘావృతమై ఉండకపోతే కనుక, డాబాపైకి ఎక్కి ఈ అద్భుతాన్ని వీక్షించవచ్చని చెప్పారు. టెలీస్కోప్ కానీ, బైనాక్యులర్ కానీ అందుబాటులో ఉంటే గ్రహణాన్ని మరింత చక్కగా చూడవచ్చని తెలిపారు. రాత్రి 11 గంటలకు సంపూర్ణ చంద్రగ్రహణం ఏర్పడుతుందని వివరించారు.

## హరీశ్‌రావుపై అనుచిత వ్యాఖ్యలు సహించేది లేదని హెచ్చరిక

- కవిత సస్పెన్షన్‌ను స్వాగతించిన పద్మా దేవేందర్‌రెడ్డి
- రేవంత్ రెడ్డి డైరెక్షన్‌లో కవిత నడుస్తున్నారని ఆరోపణ
- తన గొయ్యి తానే తవ్వుకున్నారంటూ తీవ్ర వ్యాఖ్యలు
- కేసీఆర్ కుమార్తెగా గౌరవాన్ని నిలబెట్టుకోలేక పోయారన్న పద్మ

2లో



## ఓటరు కార్డులు ఒకటికి మించి ఉంటే నేరం

అలాంటి వాటిని వెంటనే సరెండర్ చేయాలి
లేకుంటే చర్యలు తప్పవన్న ఎన్నికల సంఘం

న్యూఢిల్లీ, అక్షరకలం ప్రతినిధి

ఓటరు కార్డులకు సంబంధించి ఎన్నికల సంఘానికి ఇటీవల ఫిర్యాదులు వెల్లువెత్తుతున్న నేపథ్యంలో ఒకటికి మించి ఓటరు కార్డులు కలిగి ఉండటం నేరమని ఎన్నికల సంఘం పేర్కొంది. ఒకవేళ రెండు, అంతకన్నా ఎక్కువ ఉన్నట్లయితే ఒకదాన్ని మాత్రమే పెట్టుకొని, అదనపు కార్డులను సరెండర్ చేయాలని స్పష్టం చేసింది. అలా చేయకపోవడం తీవ్రంగా పరిగణిస్తామని అన్నారు. రెండు ఓటరు కార్డులను కలిగి ఉండటం ప్రజా ప్రాతినిధ్య చట్టం-1950 ప్రకారం నేరం. సెక్షన్ 31 కింద వారికి గరిష్ఠంగా ఏడాది శిక్ష లేదా జరిమానా లేదా రెండూ ఉండొచ్చు. ఒకవేళ ఎవరి వద్దనైనా రెండు, అంతకంటే ఎక్కువ కార్డులు ఉంటే ఒకటి మాత్రమే తమ వద్ద ఉంచుకోవాలని ఈసీ అధికారులు వెల్లడించారు. ఓటరు జాబితాలో రెండు చోట్ల ఓటరుగా ఉన్నట్లయితే.. ఒకచోట తమ పేరును తొలగించాలని కోరుతూ ఫారం-7 ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఇందుకోసం ఆన్‌లైన్‌లోనూ వెసులుబాటు- ఉందన్నారు. కాంగ్రెస్ సీనియర్ నేత, ఆ పార్టీ మీడియా-పబ్లిసిటీ- సెల్ ఛైర్మన్ పవన్ ఖేడాకు రెండు ఓటరు కార్డులున్నాయనే ఫిర్యాదు రావడంతో ఎన్నికల సంఘం ఆయనకు ఇటీవల నోటీసు జారీచేసింది. దీనిపై ఖేడా స్పందిస్తూ.. ఎన్నికల అధికారుల తీరును తప్పుపట్టారు. డిలీట్ చేయాలని గతంలోనే దరఖాస్తు చేసుకున్నప్పటికీ ఈసీ నిర్లక్ష్యంగా వ్యవహరించి ఓటరు జాబితా నుంచి తన పేరు తొలగించలేదన్నారు.

# టారిఫ్ యుద్ధాన్ని ముగించండి

## ట్రంప్‌కు శశిథరూర్ సలహా

**న్యూఢిల్లీ, అక్షరకలం ప్రతినిధి**

ప్రపంచానికి అత్యవసరమైన భారత్–అమెరికా వ్యహాత్మక బంధాన్ని కాపాడేందుకు డొనాల్డ్ ట్రంప్ టారిఫ్ యుద్ధాన్ని ముగించాలని కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ సూచించారు. అమెరికకా అధ్యక్షుడు న్యూదిల్లీని దూరం చేసుకొంటే క్వాడ్ కూటమి బలహీనపడిపోతుందని ఆయన హెచ్చరించారు. ఓ ఆంగ్లపత్రికకు రాసిన వ్యాసంలో ఈ అంశాలను ప్రస్తావించారు. ఫలితంగా ప్రాంతీయ భద్రతలో అస్థిరత ఏర్పడటమే కాకుండా.. భారత్ అమెరికా వ్యతిరేక కూటమిలోని రష్యా, చైనాకు దగ్గరవుతుందన్నారు. వ్యూహాత్మక స్వతంత్ర వైఖరి అనేది సార్వభౌమాధికారమని అమెరికా గుర్తించాలన్నారు. భారత్ కేవలం వాణిజ్య భాగస్వామే కాదు. అది ఇండో–పసిఫిక్‌లో నిర్ణయాత్మక పాత్ర పోషించే దేశం. న్యూదిల్లీని దూరం చేసుకొంటే క్వాడ్ బలహీనపడే ప్రమాదం ఉంది. ఈ కూటమి సదస్సును భారత్ త్వరలో నిర్వహించనుంది. ఏ దేశమైన జాతీయ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని నిర్ణయాలు తీసుకొంటుంది. తమ ఇంధన సరఫరాదారుల ఎంపిక.. లేదా ఆయుధ కొనుగోళ్లను విషయంలో భారత్‌ను శిక్షించడం సరికాదు. అవి ప్రతికూల ప్రభావం చూపుతాయని థరూర్ పేర్కొన్నారు. భారత్–అమెరికా సంబంధాలు మెరుగుపడటానికి ఆయన కొన్ని ప్రతిపాదనలు చేశారు. భారత్ లేబర్ మార్కెట్‌ను ప్రభావితం చేసే విధించిన టారిఫ్‌లను తొలగించడం, చర్చలను వేగవంతం చేయడం, అత్యున్నత స్థాయిలో దౌత్యాన్ని వేగవంతం చేయడం వంటివి పాటించాలన్నారు. అంతకుముందు థరూర్ అల్ అరేబియా ఇంగ్లిష్‌తో మాట్లాడుతూ భారత్ 200ఏళ్ల పరాయి పాలనను మర్చిపోయి.. విధానాల తయారీలో విదేశీ జోక్యాన్ని అనుమతించే పరిస్థితి లేదన్నారు. ఈ టారిఫ్‌లు పూర్తిగా అన్యాయమని పేర్కొన్నారు.

# బాధితులకు భరోసా

## కామారెడ్డి జిల్లాలో సిఎం రేవంత్ పర్యటన

### వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటన

### వరద నష్టాలపై స్థానికులతో చర్చ

### బ్రిడ్జిల నిర్మాణంపై నివేదికలు తయారుకు ఆదేశం

**కామారెడ్డి, అక్షరకలం ప్రతినిధి**



వందేళ్లలో ఎప్పుడూ రానంత వరద ఈ ఏడాది వచ్చిందని.. తమ ప్రభుత్వం బాధితులను కచ్చితంగా ఆదుకుంటుందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి భరోసా కల్పించారు. ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ బాధితులకు అండగా నిలిచి ఆస్తి, ప్రాణ నష్టం జరుగ కుండా చూశారని చెప్పుకొచ్చారు. కష్టం వచ్చినప్పుడు అండగా ఉండే వారే నాయకులని తెలిపారు. బాధితులకు అండగా ఉండి ఎమ్మెల్యే మదన్ మోహన్ ఆదుకున్నారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అభినందించారు. కష్టాల్లో ఉన్నప్పుడు ప్రజలకు తోడుగా ఉండాలని నాయకులకు సూచించారు. గురువారం కామారెడ్డి జిల్లాలో సీఎం రేవంత్‌రెడ్డి పర్యటించారు. భారీ వర్షాలతో నష్టపోయిన ప్రాంతాలను పరిశీలించి బాధితులకు ధైర్యం చెప్పారు. బురుగిద్ద వద్ద ఇసుక మేటలు వేసిన పొలాలను ముఖ్యమంత్రి పరిశీలించారు. ఈ క్రమంలో తమకు జరిగిన నష్టాన్ని రైతులు వివరించారు. అలాగే, లింగంపేట్‌లో బ్రిడ్జి పరిస్థితిని పరిశీలించారు. బ్రిడ్జి నిర్మాణానికి పూర్తిస్థాయి ప్రణాళికలు రూపొందించాలని సీఎం ఆదేశించారు. బ్రిడ్జి కమ్ చెక్‌డ్యామ్ తరహాలో నిర్మించేందుకు సాధ్యాసాధ్యాలను పరిశీలించాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి ప్రసంగించారు. వరదలకు మైనర్, మేజర్ ఇరిగేషన్ ప్రాజెక్టులు దెబ్బతిన్నాయి. పోచారం ప్రాజెక్టు వరదలకు తట్టుకుని నిలబడి మిమ్మల్ని కాపాడింది. తక్షణమే తాత్కాలిక మరమ్మతులు చేశాం. ప్రత్యక్షంగా మీ కష్టాలను, జరిగిన నష్టాలను చూడటానికే ఇక్కడకు వచ్చాం. శాశ్వత పరిష్కారం చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించాం. పంటపొలాల్లో ఇసుక మేటలు తొలగించడానికి ప్రత్యేకంగా నిధులు మంజూరు చేస్తాం. పంట నష్టపరిహారం అందిస్తాం. రోడ్లు, ప్రాజెక్టులను మరమ్మతులు చేసేందుకు అధికారులు అంచనాలు రూపొందించాలి. అన్ని సమస్యలు పరిష్కరించే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుంది. క్షేత్రస్థాయిలో పర్యటించి అధికారులు పూర్తిస్థాయిలో వరద నష్టాన్ని అంచనా వేయాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. లింగంపేట మండలంలో వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించి ప్రస్తుత పరిస్థితిపై ఆరా తీశారు. కుర్దులో వరదలకు దెబ్బతిన్న ఆర్అండ్‌బీ వంతెనను పరిశీలించారు. వరదల సమయంలో వంతెన పరిస్థితిపై ఏర్పాటు– చేసిన ఫొటో ఎగ్జిబిషన్‌ను పరిశీలించి అధికారులతో మాట్లాడారు. తాత్కాలిక మరమ్మతులతో సరిపెట్టకుండా వంతెన నిర్మాణానికి పూర్తిస్థాయి ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను సీఎం ఆదేశించారు. భవిష్యత్తులో ఇలాంటి పరిస్థితులు తలెత్తకుండా బ్రిడ్జ్ కమ్ బ్యారేజీ లేదా బ్రిడ్జ్ కమ్ చెక్‌డ్యామ్ తరహాలో నిర్మించేందుకు సాధ్యాసాధ్యాలను పరిశీలించాలన్నారు. పూర్తిస్థాయి అంచనాలతో వంతెన నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను రేవంత్‌రెడ్డి ఆదేశించారు. వరదలతో పేదలు, రైతులు, విద్యార్థులు నష్టపోయారు. విద్యార్థులందరికీ వెంటనే పుస్తకాలు అందజేయాలని ఆదేశించాం. వరదల్లో నష్టపోయిన బీడీ, ఇతర పరిశ్రమ కార్మికులను ఆదుకుంటాం. కొడంగల్ ఎలాగో.. నాకు కామారెడ్డి కూడా అలాగే. అధికారుల అప్రమత్తతతో ప్రాణనష్టం జరగలేదు. సహాయక చర్యల్లో నేతలు, అధికారులు పాల్గొన్నారు. పలు శాఖలను సమన్వయం చేసుకుంటూ సహాయక చర్యలు చేపట్టాం. ముంపు ప్రాంత ప్రజలను కలుసుకునేందుకే ఇక్కడకు వచ్చాం. శాశ్వత పరిష్కారం దిశగా ప్రయత్నాలు చేస్తున్నాం' అని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. వరదలకు మైనర్, మేజర్ ఇరిగేషన్ ప్రాజెక్టుకు దెబ్బతిన్నాయని ఆవేదనను వ్యక్తం చేశారు. మీ కష్టాలకు జరిగిన నష్టాలను చూడడానికే ఇక్కడికి వచ్చామని, శాశ్వత పరిష్కారానికి ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించామని అన్నారు. ఇసుక మేటలు తొలగించుకునేందుకు నిధులు మంజూరు చేస్తామని, కామారెడ్డిలో వరదలకు దెబ్బతిన్న పంటలకు నష్టం పరిహారం అందిస్తామని తెలియజేశారు. క్షేత్రస్థాయిలో పర్యటించి అధికారులు వరద నష్టాన్ని అంచనా వేయాలని చెప్పారు. వరద బాధితులని పరామర్శించి అన్ని సమస్యలు పరిష్కరించే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుందని రేవంత్ రెడ్డి భరోసా ఇచ్చారు. సిఎం వెంట మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సీతక్క, సలహాదారు షబ్బీర్ అలీ తదితరులు ఉన్నారు.







# అధికారులు సమన్వయంతో పనిచేయాలి

### విపత్తుల సమయంలో అప్రమత్తంగా ఉండాలి

### కామారెడ్డి వరదల్లో అధికారుల కృషి ప్రశంసనీయం

### నష్టానికి సంబంధించి నివేదికలు సిద్ధంచేయాలి

### కేంద్రం నుంచి సాయం అందేలా చూడాలి

### యూరియా కోసం పడిగాపులు పడకుండా చూడండి

### కామారెడ్డిలో అధికారులతో సిఎం రేవంత్ సమీక్ష

**కామారెడ్డి, అక్షరకలం ప్రతినిధి**

వరదలు, విపత్తుల సమయంలో అధికారులు సమన్వయంతో పనిచేయాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. ఇటీవల కురిసిన వర్షం, వరదలతో కామారెడ్డి జిల్లాకు తీవ్ర నష్టం జరిగిందన్నారు. పంటలకు, ఆస్తులకు తీవ్ర నష్టం చేకూరిందన్నారు. గురువారం సీఎం రేవంత్ రెడ్డి కామారెడ్డి జిల్లాలో పర్యటించారు. ఇటీవల కురిసిన భారీ వర్షానికి కామారెడ్డి వణికిపోయిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో కామారెడ్డి జిల్లాలోని వరద ప్రభావిత ప్రాంతాలను పరిశీలించడంతో పాటు వరద బాధితులను సీఎం రేవంత్ పరామర్శించారు. అనంతరం అధికారులతో సమీక్ష నిర్వహించి.. పంట, ఆస్తి నష్టం వివరాలు అడిగి తెలుసుకున్నారు. భవిష్యత్‌లో మళ్లీ ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ.. ప్రభుత్వ యంత్రాంగం వెంటనే స్పందించడం ద్వారా వరదల వల్ల ఎక్కువ నష్టం జరగకుండా జాగ్రత్తలు తీసుకున్నామని చెప్పారు. ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్, స్థానిక యంత్రాంగం సహాయక చర్యల్లో పాల్గొన్నాయని తెలిపారు. సమస్య వచ్చినప్పుడు అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. వరదలతో నష్టపోయిన అన్ని నియోజకవర్గాలకు సాయం అందిస్తామని హామీ ఇచ్చారు. కేంద్ర ప్రభుత్వ రూల్స్ ప్రకారం వరద నష్టం వివరాలను నమోదు చేయాలని అధికారులకు సూచించారు. పాఠశాలలు, వైద్యం, ప్రాజెక్టులపై ప్రణాళిక ప్రకారం పని చేయాలని చెప్పారు. యూరియా సరఫరాలో అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. వరద నష్టం ఎక్కువగా జరగకుండా అప్రమత్తమై, సరైన సమయంలో స్పందించి చర్యలు చేపట్టిన అధికారులను ఆయన అభినందించారు. పరిపాలనా సౌలభ్యం కోసం వివిధ శాఖలను ఏర్పాటు– చేసుకున్నామని తెలిపారు. క్రైసిస్ మేనేజ్మెంట్ సమయంలో శాఖల మధ్య సమన్వయం ఉండాలని సూచించారు. జిల్లా కలెక్టర్లు వివిధ శాఖలతో సమన్వయ సమావేశాలు నిర్వహించాలని ఆదేశించారు. సమస్య వచ్చినప్పుడు రాజకీయాలకు అతీతంగా మానవత్వంతో వ్యవహరించాలని ఆయన చెప్పుకొచ్చారు. ఈ సమీక్షా సమావేశంలో తీసుకున్న నిర్ణయాలు పకడ్బందీగా అమలు చేయాలని రేవంత్ రెడ్డి ఆదేశించారు. రాబోయే 15 రోజుల్లో మరోసారి సమీక్ష నిర్వహిస్తామని పేర్కొన్నారు. నిజామాబాద్ ఉమ్మడి జిల్లాకు సంబంధించి ఇంచార్జ్ మంత్రి సీతక్క ప్రత్యేక సమీక్ష నిర్వహిస్తారని చెప్పారు. ప్రజా ప్రతినిధులు తమ నియోజకవర్గాలకు సంబంధించిన సమస్యలను సమీక్షలో సీతక్క దృష్టికి తీసుకురావాలని సూచించారు. నిబంధనల ప్రకారం కేంద్ర ప్రభుత్వం నుంచి రిలీఫ్ ఫండ్‌ను రాబట్టుకోవాలని చెప్పుకొచ్చారు. భవిష్యత్‌లో ఇలాంటి పరిస్థితులు తలెత్తకుండా శాశ్వత ప్రణాళికలు రూపొందించడానికి అధికారులు కృషి చేయాలని సీఎం వివరించారు. యూరియా రైతులు ఎక్కువ సేపు లైన్లో నిలబడి అలిసిపోతున్నారని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. అలిసిపోవడం వల్ల అసలు యూరియా లేదని చెప్తున్నారని పేర్కొన్నారు. యూరియా సరిపడా అందుబాటులో ఉందని చెప్పుకొచ్చారు. అందరూ ఒకే దగ్గర ఉండేసరికి యూరియా కోసం ఉన్న లైన్ పెద్దగా కనిపిస్తుందని స్పష్టం చేశారు. లైన్లో చివర ఉన్న వారికి యూరియా ఇవ్వాలంటే 8 గంటల సమయం పడుతుందని వివరించారు. ఆ 8 గంటలు లైన్లో నిలబడలేక, సహనం కోల్పోయి.. ధర్నాలు చేస్తున్నారని అన్నారు. రైతులను ఎవరో ఒకరు తీసుకెళ్లి కావాలనే రోడ్ల మీద కూర్చో పెడుతున్నారని సీఎం రేవంత్ రెడ్డి ఆరోపించారు. అలా కాకుండా వారికి టోకెన్లు ఇచ్చి సమయానికి యూరియా సరఫరా చేయాలన్నారు. సమీక్షా సమావేశంలో జిల్లా కలెక్టర్‌తో పాటు మంత్రులు సీతక్క, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, పిసిసి చీఫ్ మహేశ్ గౌడ్, సలహాదారు షబ్బీర్ అలీ తదితరులు పాల్గొన్నారు.

# సుగాలి ప్రీతి కేసు సిబిఐకి అప్పగింత

## కేబినేట్‌లో వెల్లడించిన సిఎం చంద్రబాబు

**అమరావతి,**

సుగాలి ప్రీతి కేసును సీబీఐకి అప్పగించామని కేబినేట్‌లో సిఎం చంద్రబాబు నాయుడు మంత్రులకు తెలిపారు. సుగాలి ప్రీతి కుటుంబానికి అండగా ఉన్నందుకు తనను టార్గెట్ చేస్తున్నారన్నారు డిప్యూడీ సీఎం పవన్ కళ్యాణ్. స్వార్థ రాజకీయాల కోసం చేసే విషప్రచారాన్ని ధీటుగా తిప్పికొడదామని పవన్ అన్నారు. పూర్తి వివరాల్లోకి వెళితే.. యూరియాపై జరుగుతున్న దుష్ప్రచారంపైనా కేబినెట్‌లో మంత్రులతో చర్చించారు సీఎం చంద్రబాబు నాయుడు . ఎరువులకు ఇబ్బంది లేకున్నా.. వైసీపీ నేతలు దుష్ప్రచారం చేస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. సరైన సమయంలో వైసీపీ నేతల దుష్ప్రచారాన్ని తిప్పికొట్టలేదని సీఎం చంద్రబాబు.. మంత్రలపై అసహనం వ్యక్తం చేశారు. ఇకనుంచి ఇలాంటి దుష్ప్రచారాలపై అప్రమత్తంగా ఉండాలని ఆయన మంత్రులను హెచ్చరించారు. సోషల్ మీడియా పోస్టులకు ఆధార్ అకౌంటబిలిటీ– ఉండేలా చట్టం ఉండాలనే అంశంపై చర్చించారు సీఎం చంద్రబాబు నాయుడు.

# పోలీసుల ఆంక్షలపై రాజాసింగ్ ధ్వజం

### గణేశ్ నిమజ్జనాలను ఉద్దేశించి రాజాసింగ్ వ్యాఖ్యలు

### డీజేలు, బ్యాండ్లు వద్దనడానికి పోలీసులు ఎవరని ప్రశ్న

### హిందూ పండుగలపై ఆంక్షలు సరికావన్న రాజాసింగ్

హిందూ పండుగల సందర్భంగా పోలీసులు విధిస్తున్న ఆంక్షలపై గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. పండుగలు ఏ విధంగా జరుపుకోవాలో చెప్పడానికి మీరెవరంటూ పోలీస్ కమిషనర్, డీజీపీని ఆయన సూటిగా ప్రశ్నించారు. హిం దూ పండుగలు వచ్చినప్పుడల్లా డీజేలు, బ్యాండ్లు పెట్టవద్దంటూ ఆంక్షలు విధించడంపై ఆయన తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. వివరాల్లోకి వెళితే, రాబోయే గణేశ్ నిమజ్జన ఉత్సవాలను దృష్టిలో ఉంచుకుని రా జాసింగ్ పోలీసుల వైఖరిపై విమర్శలు గుప్పించారు. "ఏదైనా హిందూ పండుగ వస్తే చాలు, పోలీసులు ఆంక్షల పేరుతో ఇబ్బం దులకు గురిచేస్తున్నారు. డీజేలు పెట్టొద్దు, బ్యాండ్ పెట్టొద్దు అంటారు. మా పండుగలు ఎలా చేసుకోవాలో మీరే నిర్ణయిస్తారా?" అని పోలీసు ఉన్నతాధికారులను ఆయన నిలదీశా రు. హనుమాన్ జయంతికి కూడా ఇదే తరహా ఆంక్షలు విధిస్తారని ఆయన గుర్తుచేశారు. గణేశ్ కమిటీ నిర్వాహకులు పోలీసుల ట్రాప్‌లో చిక్కుకోవద్దని రాజాసింగ్ సూచిం చారు.

# హరీశ్‌రావుపై అనుచిత వ్యాఖ్యలు సహించేది లేదని హెచ్చరిక

కవిత సస్పెన్షన్‌ను స్వాగతించిన పద్మా దేవేందర్‌రెడ్డి

రేవంత్ రెడ్డి డైరెక్షన్‌లో కవిత నడుస్తున్నారని ఆరోపణ

తన గొయ్యి తానే తవ్వుకున్నారంటూ తీవ్ర వ్యాఖ్యలు

కేసీఆర్ కుమార్తెగా గౌరవాన్ని నిలబెట్టుకోలేకపోయారన్న పద్మ

ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితపై బీఆర్ఎస్ నాయకురాలు, మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మా దేవేందర్‌రెడ్డి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డైరెక్షన్‌లోనే కవిత నడుస్తున్నారని ఆమె సంచలన ఆరోపణలు చేశారు. పార్టీ నుంచి కవితను సస్పెండ్ చేస్తూ అధినేత కేసీఆర్ తీసుకున్న నిర్ణయాన్ని తాను పూర్తిగా స్వాగతి స్తున్నానని స్పష్టం చేశారు.మాజీ మంత్రి హరీశ్‌రావుపై కవిత చేసిన వ్యాఖ్యలు తనను తీవ్రంగా బాధించాయని పద్మా దేవేందర్‌రెడ్డి అన్నారు. శాసనసభలో కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ ప్రభుత్వ డొల్లతనాన్ని హరీశ్‌రావు ఎండగడుతుంటే... ఆయన సీఎం రేవంత్ రెడ్డి కాళ్లు మొక్కారంటూ కవిత ఆరోపించడం దారుణమని ఆమె పేర్కొన్నారు. హరీశ్‌రావుపై ఇలాంటి అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఎట్టిపరిస్థితుల్లోనూ సహించేది లేదని హెచ్చరించారు. గతంలో కవిత నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశానికి కూడా పార్టీలోని ముఖ్య నేతలకు సమాచారం ఇవ్వలేదని పద్మా దేవేందర్‌రెడ్డి గుర్తుచేశారు. ఆమె ప్రవర్తన మొదటి నుంచి పార్టీకి నష్టం కలిగించేలా ఉందని విమర్శించారు. కేసీఆర్ కుమార్తెగా పార్టీలో లభించిన గౌరవాన్ని కవిత నిలుపుకోలేకపోయారని అన్నారు. కవిత తన గొయ్యి తానే తవ్వుకున్నారని ఎద్దేవా చేశారు. ఆమె చర్యలు స్వయంకృతాపరా ధమేనని పేర్కొన్నారు.

# కొడంగల్ ఎంతో ..నాకు కామారెడ్డి కూడా అంతే

### ఇళ్లు కోల్పోయిన వారికి కొత్త ఇళ్లు కట్టిస్తాం

### నష్టపోయిన రైతులను ఆదుకుంటాం

### నష్టపోయిన విద్యార్థులకు భరోసా

### జలమయమైన కామారెడ్డి జిఆర్ కాలనీలో పర్యటన

### భాధిత ప్రజలతో చర్చించిన సిఎం రేవంత్

**కామారెడ్డి, అక్షరకలం ప్రతినిధి**

: నేను ఆనాడు చెప్పా.. ఈనాడు చెబుతున్నా.. నా సొంత నియోజకవర్గం కొడంగల్ కు ఎంత సాయం చేస్తానో.. కామారెడ్డికి అంతే సాయం చేస్తానన్నారు సీఎం రేవంత్ రెడ్డి. కామారెడ్డి తనకు సొంత నియోజకవర్గం లాంటిదని సీఎం చెప్పారు. ఇటీవల కురిసిన భారీ వర్షానికి కామారెడ్డి జిల్లా అతలాకుతలం అయిన విషయం తెలిసిందే. భారీ వరదకు కామారెడ్డిలోని పలు కాలనీలు నీట మునిగాయి. వేల ఎకరాల పంట వరదలకు కొట్టుకుపోయింది. వర్షం, వరదలతో అల్లాడిపోయిన వరద బాధితులను పరామర్శించేందుకు గురువారం సీఎం రేవంత్ రెడ్డి కామారెడ్డి జిల్లాలో పర్యటించారు. వరదలకు పూర్తిగా జలమయమైన జీఆర్ కాలనీని సందర్శించారు సీఎం రేవంత్. ఈ సందర్భంగా వరద బాధితులతో మాట్లాడి.. వారి సాదకబాదకాలు తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. భారీ వర్షం, వరదలతో కామారెడ్డి జిల్లా ప్రజలు ఇబ్బందులు పడ్డారని అన్నారు. సమస్యను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఆదేశాలు ఇచ్చామని.. అధికారులు అప్రమత్తంగా ఉండటం వల్లే ఆస్తినష్టం జరిగినా ప్రాణనష్టం తగ్గించగలిగామన్నారు. వరదలు రాగానే క్షేత్రస్థాయికి వెళ్లాల్సిందిగా ఇంచార్జ్ మంత్రి సీతక్కను, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, ఎంపీ సురేష్ షెట్కర్‌తో పాటు– స్థానిక ఎమ్మెల్యేలను ఆదేశించానని.. ఎప్పటికప్పుడు అధికారులకు సూచనలు చేశానని చెప్పారు. అయినప్పటికీ ప్రత్యక్షంగా మీ సమస్యలు తెలుసుకోవాలని ఇక్కడికి వచ్చానన్నారు. పూర్తి స్థాయి వరద నష్టంతో పాటు– మళ్లీ ఇలాంటి విపత్కర పరిస్థితులు తలెత్తకుండా శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించానని తెలిపారు. మీ సమస్యల పరిష్కారానికి వంద శాతం ప్రభుత్వం కృషి చేస్తుందని భరోసా ఇచ్చారు. వరదల్లో కొట్టుకుపోయిన విద్యార్థుల పుస్తకాలు, ఇతర సామాగ్రిని అందించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. మరణించిన వారి కుటుంబాలకు రూ.5 లక్షలు, పశు సంపదను కోల్పోయిన వారికి సాయం అందించాలని అధికారులను ఆదేశించారు. ధైర్యంగా ఉండండి.. ప్రభుత్వం మీకు అండగా ఉంటుందని వరద బాధితులకు భరోసా కల్పించారు. భారీ వర్షాలు, వరదల కారణంగా ఇండ్లు కూలిపోయిన వాళ్లకు ఇండ్లిస్తామని హామీ ఇచ్చారు. పరిశీలనలో సీఎం గుర్తించారు.

# మరోమారు పెరిగిన బంగారం ధరలు

హైదరాబాద్,

:దేశీయంగా బంగారం ధర ఆల్‌టైమ్ గరిష్టానికి చేరింది. భౌగోళిక రాజకీయ అనిశ్చితుల నేపథ్యంలో పెట్టుబడిదారులు సురక్షిత ఆస్తుల వైపు మొగ్గు చూపుతుండడంతో బంగారానికి డిమాండ్ పెరుగుతోంది. డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి క్షీణిస్తుండడం కూడా బంగారం పెరుగుదలకు కారణంగా కనిపిస్తోంది. ఈ నేపథ్యంలో ఈ రోజు (సెప్టెంబర్ 4) 24 క్యారెట్ల పది గ్రాముల బంగారం ధర 1, 06, 980కి చేరింది. 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. రూ. 98, 060కి చేరింది ఢిల్లీలో 24 క్యారెట్ల పసిడి రేటు- 10 గ్రాములకు రూ. 1, 07, 130కి చేరుకోగా, 22 క్యారెట్ల గోల్డ్ ధర 10 గ్రాములకు రూ. 98, 210కి చేరుకుంది. ఇక హైదరాబాద్, విజయవాడలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 1, 06, 980కి చేరుకోగా, 22 క్యారెట్ల 10 గ్రాముల గోల్డ్ రేటు- రూ. 98, 060కి చేరింది. వెండి ధరలు నిన్నటితో పోల్చుకుంటే వంద రూపాయల మేర పెరిగాయి. ఈ క్రమంలో దేశంలోని ప్రధాన నగరాల్లో ఉన్న బంగారం, వెండి రేట్లు స్వల్పంగా అటుఇటుగా ఉన్నాయి.

# సుప్రీంలో పిన్నెల్లి సోదరులకు ఊరట

## అరెస్ట్ చేయకుండా మధంతర రక్షణ

న్యూఢిల్లీ,

వైసీపీ మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, ఆయన సోదరుడు వెంకట్రామిరెడ్డిలకు సుప్రీంకోర్టులో ఊరట దక్కింది. తెలుగుదేశం పార్టీ నేతల హత్య కేసులో వారిని అరెస్ట్ చేయకుండా న్యాయస్థానం మధ్యంతర రక్షణ కల్పించింది. టీడీపీ నేతలు వేంకటేశ్వరావు, కోటేశ్వరావుల హత్య కేసులో పిన్నెల్లి సోదరులకు ముందస్తు బెయిల్‌ను ఏపీ హైకోర్టు నిరాకరించింది. ఏపీ హైకోర్టు తీర్పును సుప్రీంలో సవాలు చేశారు పిన్నెల్లి సోదరులు. జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ సందీప్ మెహతాల నేతృత్వంలోని ధర్మాసనం గురువారం విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా ఏపీ ప్రభుత్వానికి, ప్రతివాదులకు నోటీ-సులు జారీచేసింది సుప్రీం ధర్మాసనం. తదుపరి విచారణను మూడు వారాలకు న్యాయస్థానం వాయిదా వేసింది. అంతవరకూ వారిని అరెస్ట్ చేయొద్దంటూ సుప్రీంకోర్టు మధ్యంతర రక్షణ కల్పించింది.

# మరోమారు భారీగా డ్రగ్స్ పట్టివేత

## డ్రగ్స్ పెడ్లర్లతో పాటు 8మంది ట్రాన్స్‌జెండర్ల అరెస్ట్

హైదరాబాద్,

నగరంలో భారీ డ్రగ్ ముఠాను పోలీసులు గుట్టురట్టు చేశారు .. డ్రగ్స్ సేవిస్తున్న పది మందిని ఈస్ట్ జోన్ టాస్క్‌ఫోర్స్ టీమ్‌అదుపులోకి తీసుకుంది. ఇద్దరు పెడ్లర్లతో పాటు- 8 మంది ట్రాన్స్‌జెండర్ (గే) కన్స్యూమర్లను అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు. పెడ్లర్ల నుంచి వంద గ్రాముల ఎండీ ఎంఎస్ స్వాధీనం చేసుకున్నారు.ఓ యాప్ ద్వారా డ్రగ్స్ కొనుగోలు, అమ్మకాలు చేస్తున్నట్లు- గుర్తించారు. ఇందులో ట్రాన్స్‌జెండర్లు (గే) సైతం ఉన్నట్లు- గుర్తించిన పోలీసులు ఆశ్చర్యానికి గురయ్యారు. ఈ నపుంసకులకు డ్రగ్స్ స్లపై చేసిన నైజీరియన్‌ను అదుపులోకి తీసుకున్నారు. మొత్తం పది మందిని అదుపులోకి తీసుకోగా.. అందులో 8 మంది గే లే ఉండటం గమనార్హం. నేటితరం యువతతో పాటు- పాఠశాల విద్యార్థుల్లోనూ మత్తు పదార్థాల వినియోగం పెరుగుతుండటం ఆందోళన కలిగిస్తోంది. వీటిని అరికట్టడానికి కేంద్రం, రాష్ట్రాలు పలు చర్యలు తీసుకుంటున్నాయి. తాజాగా ఈ జాబితాలో 'గే' లు సైతం చేరడం ఆందోళన కలిగిస్తోంది. డ్రగ్స్ నిరోధక చట్టాలను పదును తేల్చడం, శిక్షల పెంపుతో పాటు- పోలీస్, కస్టమ్స్, ఎ-క్సై-÷-సజ్ తదితర విభాగాల సమన్వయంతో సమష్టి కార్యాచరణ చేపడుతున్నాయి. స్వచ్ఛంద సంస్థల భాగస్వామ్యంతో డ్రగ్స్‌కు వ్యతిరేకంగా ప్రచారం నిర్వహించడం, జాతీయ డీ-ఎడిక్షన్ హెల్ప్‌లైన్ (14446) తీసుకురావడంతో పాటు- 'నశా ముక్త్ భారత్' వంటి కార్యక్రమాలను అమలు చేస్తున్నాయి. మాదక ముఠాల పనిపట్టడానికి ఏపీ పోలీస్ శాఖలో ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు- చేశారు. డ్రగ్స్‌వల్ల వాటిల్లే దుష్పరిణామాలపై అవగాహన కల్పించడం, బాధితులకు అండగా నిలవడం వంటి వాటికీ ప్రభుత్వాలు ప్రాధాన్యమిస్తున్నాయి. అయితే, వీటితోపాటు- యువత డ్రగ్స్‌ను కోరుకోవడానికి కారణమవుతున్న సామాజిక, మానసిక అంశాలపై లోతైన అవగాహన అవసరం.

# కవిత సస్పెన్షన్ సరైనదే

## కెసిఆర్ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నా

## హరీష్ రావుపై విమర్శలు అనుచితం: పద్మాదేవేందర్

మెదక్,ా

ఎమ్మెల్సీ కవిత విషయంలో పార్టీ అధినేత కేసీఆర్ తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నట్లు- మాజీ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి పేర్కొన్నారు. బీఆర్ఎస్ పార్టీపై విమర్శలు చేసి కవిత తనకు తానే గొయ్యి తవ్వుకున్నారు అని పద్మా దేవేందర్ రెడ్డి అన్నారు. గత రెండు, మూడు రోజులుగా కవిత మాట్లాడుతున్న మాటలు చూస్తున్నాం. పార్టీ అధినేత కేసీఆర్ తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం. కవిత తన తీరుతో పార్టీ కి ఎంతో నష్టం చేశారు. బీఆర్ఎస్‌కు సంపద లాంటి వ్యక్తి హరీష్ రావు.. ఆయనను బలహీనపరిచేలా వ్యాఖ్యలు చేస్తే తెలంగాణకు నష్టం కాదా..? అని ఆమె ప్రశ్నించారు. కార్యకర్తగా, నేతగా, మంత్రిగా, ఎమ్మెల్యేగా అందరికీ అందుబాటులో ఉండి పనులు చేసిన వ్యక్తి హరీష్ రావు. నాడు హరీష్ రావు పనితీరును పొగిడిన వారే నేడు ఆరోపణలు చేస్తున్నారు. వారికి ఎలా మనసు ఒప్పుతుందో అర్థం కావడం లేదు. ఈ-టె-ల రాజేందర్ పార్టీ నుండి వెళ్లిపోవడంలో హరీష్ రావు పాత్ర లేదు. కాళేశ్వరం ఎత్తిపోతల మీద శాసనసభలో హరీష్ రావు కాంగ్రెస్ డొల్లతనాన్ని ఎండగట్టారు. కవిత హరీష్ రావును టార్గెట్ చేసి మాట్లాడడం విడ్డూరంగా ఉందని పద్మా దేవేందర్ రెడ్డి అన్నారు. పేగు బంధం కన్నా తనను నమ్ముకున్న కోట్లాది ప్రజలే, పార్టీ శ్రేణులు ముఖ్యమని కేసీఆర్ నిరూపించారు. పార్టీ తర్వాతే ఎవరైనా అని కేసీఆర్ సందేశం ఇచ్చారు. పార్టీ నుండి సస్పెండ్ అయినా కవిత మాటలు అర్థ రహితం.. తీవ్రంగా ఖండిస్తున్నాం. కవిత వ్యాఖ్యలను తన విజ్ఞతకు వదిలేస్తున్నాం. ఇంకోసారి హరీష్ రావు గురించి అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదు. సీఎం రేవంత్ రెడ్డి డైరెక్షన్‌లో కవిత పని చేస్తున్నారు. పార్టీ ఉంటె- ఎంత పోతే ఎంత అని కవిత మాట్లాడొచ్చా..? కవితనే కేసీఆర్‌కు మచ్చ తెచ్చిందని ప్రజలు భావించారు. కేసీఆర్ తీసుకున్న నిర్ణయం గొప్పది అని పద్మా దేవేందర్ రెడ్డి పేర్కొన్నారు. శాసనసభలో కాళేశ్వరంపై కాంగ్రెస్ డొల్లతనాన్ని హరీశ్‌రావు ఎండగట్టారని పేర్కొన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి కాళ్లను ఆయన మొక్కారంటూ కవిత ఆరోపించడం బాధ కలిగించిందని తెలిపారు. హరీశ్‌రావుపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదు. కవిత గతంలో రౌండ్ టేబుల్ సమావేశం పెట్టినా పార్టీ నేతలకు సమాచారం ఇవ్వలేదు. సీఎం రేవంత్‌రెడ్డి డైరెక్షన్‌లో ఆమె వెళ్తున్నారు. కేసీఆర్ కుమార్తెగా గౌరవాన్ని నిలుపుకోలేకపోయారు. కవిత తన గొయ్యి తానే తవ్వుకున్నారు' అని పద్మా దేవేందర్‌రెడ్డి వ్యాఖ్యానించారు.

## స్కూలు బస్సు కిందపడి చిన్నారి మృతి

నల్గొండ,

నల్గొండలో విషాదం చోటు-చేసుకుంది. స్కూల్ బస్సు కిందపడి ఎల్‌కేజీ చదువుతున్న చిన్నారి మృతిచెందింది. దేవరకొండ రోడ్డులోని ఓ ప్రైవేట్ స్కూల్ ప్రాంగణంలో ఈ ఘటన చోటుచేసుకుంది. మృతిచెందిన బాలికను జస్మిత (4)గా గుర్తించారు. బస్సును డ్రైవర్ రివర్స్ చేస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. తీవ్రగాయాలపాలైన చిన్నారిని పాఠశాల సిబ్బంది ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు.. అప్పటికే మృతిచెందినట్లు- నిర్ధరించారు. దీంతో బాలిక తల్లిదండ్రులు, కుటుంబసభ్యులు కన్నీరుమున్నీరయ్యారు.

# జీఎస్టీ భారాలతో తప్పుదోవలో కేంద్రం

## ఈ మాత్రం సంస్కరణలకు ఎనిమిదేళ్ల కాలయాపన

## ఘాటుగా వమర్శలు చేసిన చిదంబరం

న్యూఢిల్లీ,



వస్తుసేవల పన్నుపై కేంద్ర ప్రభుత్వం ఇన్నాళ్లూ తప్పుదోవలో వెళ్లిందని కేంద్ర మాజీ మంత్రి చిదంబరం విమర్శించారు. ఆ తప్పును గ్రహించి తాజాగా యూటర్న్ తీసుకుందని అన్నారు. ఈనెల 22 నుంచి 5, 18 శాతాల శ్లాబులు తీసుకొస్తున్నామని ఎన్డీయే ప్రభుత్వం ప్రకటించిన నేపథ్యంలో చిదంబరం స్పదించారు. 'జీఎస్టీ హేతుబద్ధీకరణ, రేట్లు- తగ్గించడాన్ని స్వాగతిస్తున్నాం. కానీ, ఈ నిర్ణయం తీసుకోవడానికి 8 ఏళ్లు పట్టడం చాలా ఆలస్యమేనని పేర్కొన్నారు. జీఎస్టీ రూపకల్పన సరిగా లేదని కాంగ్రెస్ సహా పలువురు ఆర్థికవేత్తలు గతంలోనే ప్రశ్నించారని వ్యాఖ్యానించారు. మధ్యతరగతి, పేద ప్రజలు ఈవిషయంపై గొంతెత్తినా ప్రభుత్వం వినిపించుకోలేదని ఆరోపించారు. జీఎస్టీ ఎల్లప్పుడూ 'గుడ్ అండ్ సింపుల్ ట్యాక్స్'లా ఉండాలని చిదంబరం ఆకాంక్షించారు. తాజా నిర్ణయంతో పేద, మధ్యతరగతి వర్గాలకు కొంత ఉపశమనం లభిస్తుందని అభిప్రాయపడ్డారు. లోపభూయిష్టమైన జీఎస్టీ డిజైన్, సంక్లిష్ట శ్లాబులను ప్రభుత్వం, కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ పలుమార్లు సమర్థించుకున్నారని చెప్పారు. నిన్నటి మార్పులకు వారే చప్పట్లు- కొట్టుకోవడం గమనించాల్సిన విషయమన్నారు. వృద్ధి మందగించడం, గృహ రుణాలు పేరుకుపోవడం, పొదుపు క్షీణించడం, బిహార్ అసెంబ్లీ ఎన్నికలు, ట్రంప్ టారిఫ్‌లే జీఎస్టీ రేట్ల మార్పునకు కారణమా? అని ప్రశ్నించారు. అసలైన జీఎస్టీ 2.0 కోసం ఎదురుచూస్తున్నానని కాంగ్రెస్‌కు చెందిన మరో సీనియర్ నేత జైరాం రమేశ్ వ్యాఖ్యానించారు. జీఎస్టీ 1.5 సంస్కరణలు బాగున్నాయన్నారు. తమ ఆదాయాలను రక్షించుకోవడానికి మరో ఐదేళ్లు పరిహారం పొడిగించాలని రాష్ట్రాలు చేస్తున్న డిమాండ్ ఇంకా మిగిలేఉందని గుర్తు చేశారు. నూతన జీఎస్టీ ప్రైవేటు పెట్టుబడులకు ఊతమిస్తుందా? ఎంఎస్ఎంఈ లపై భారాన్ని తగ్గిస్తుందా? అనే ప్రశ్నలకు కాలమే సమాధానమివ్వాలన్నారు. జీఎస్టీ 1.0 తుది అంకానికి చేరిందనే విషయాన్ని ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ ఎట్టకేలకు గుర్తించారన్నారు. 2017లోనే కాంగ్రెస్ దీనిపై అభ్యంతరం వ్యక్తంచేసిందని చెప్పారు. మంచి సులభతర పన్ను కాస్తా వృద్ధిని అణిచివేసే పన్నుగా మారుతుందని తాము అప్పట్లోనే హెచ్చరించామని తెలిపారు. ఆలస్యంగా అయినా కొంత సడలింపు ఇచ్చినా, పూర్తిస్థాయి సంస్కరణలకు అవకాశం ఇవ్వలేదన్నారు.

# ట్రేడ్ టారిఫ్స్ తీరు దారుణం

## కాలం చెల్లిన వలసవాద విధానాలని విమర్శలు

## అమెరికా సుంకాలపై పుతిన్ అసహనం

బీజింగ్,



భారత్, చైనాలకు రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ అండగా నిలిచారు. అమెరికా విధిస్తున్న సుంకాలను పరోక్షంగా వ్యతిరేకించారు. ఇరు దేశాలపై అమెరికా అవలంబీస్తున్న ట్రేడ్ టారిఫ్స్ ను పుతిన్ తీవ్రంగా ఖండించారు. ఇటువంటి చర్యలు కాలం చెల్లిన వలసవాద మనస్తత్వాన్ని ప్రతిబింబిస్తాయని ఆయన అన్నారు. చైనాలో తన నాలుగు రోజుల పర్యటన తర్వాత పుతిన్ మీడియాతో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. దాదాపు 1.5 బిలియన్ల జనాభా కలిగిన భారతదేశం, శక్తివంతమైన ఆర్థిక వ్యవస్థ కలిగిన చైనా వంటి దేశాలపై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ వ్యవహరిస్తున్న తీరు సరికాదని పుతిన్ అభిప్రాయపడ్డారు. ఇలాంటి చర్యలు.. దీర్ఘకాలంగా ఉన్న ఆయా దేశాల సార్వభౌమాధికారంపై దాడులుగా భావించే అవకాశం కల్పిస్తున్నాయని తెలిపారు. వలస రాజ్యాల యుగం ముగిసిందన్న పుతిన్.. భాగస్వాములతో జాగ్రత్తగా మాట్లాడాలని ట్రంప్‌కు హితవు పలికారు. ప్రస్తుతం ఉద్రిక్త పరిస్థితులు ఉన్నప్పటికీ, చివరికి అన్ని విషయాలూ కొలిక్కివస్తాయని పుతిన్ అన్నారు. మళ్లీ ఆయా దేశాల మధ్య సాధారణ పరిస్థితులు చూస్తామని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఉక్రెయిన్ యుద్ధాన్ని కేవలం ఒక సాకుగా మాత్రమే చూపి ట్రంప్ ప్రవర్తిస్తున్నారని పుతిన్ చెప్పారు. దీనికి ఉదాహరణగా ఉక్రెయిన్ యుద్ధానికి ప్రత్యక్ష సంబంధం లేని బ్రెజిల్ దేశంపై అమెరికా అదనపు సుంకాలను విధించడాన్నీ ఆయన ఎత్తి చూపారు. ఈసందర్భంగా మోదీతో కారులో జరిగిన సీక్రెట్ సంభాషణ గురించి ఓ విలేకరి ఆయన్ను ప్రశ్నించారు. దీనికి పుతిన్ బదులిస్తూ.. 'అదేం పెద్ద రహస్యం కాదు. అలాస్కాలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో జరిగిన చర్చల గురించి మోదీకి వివరించానని పేర్కొన్నారు. కాగా.. ఉక్రెయిన్‌తో యుద్ధం ముగించే అంశంపై ట్రంప్, పుతిన్‌లు ఇటీవల అలాస్కాలో సమావేశమయిన సంగతి తెలిసిందే. ఈసందర్భంగా ఈ ఇద్దరు నేతలు కారులో ప్రయాణించారు. ఆ కారులో అమెరికా అధినేతతో జరిగిన సంభాషణ వివరాలు కూడా ఇప్పుడు పుతిన్ పంచుకున్నారు. ట్రంప్‌తో తన సంభాషణ బ్రోకెన్ ఇంగ్లీష్‌లోనే జరిగిందని తెలిపారు. తాము 30 సెకన్లు మాత్రమే మాట్లాడుకున్నామని.. ట్రంప్ ఆరోగ్యంగా ఉండటం చూసి సంతోషంగా ఉన్నానని అతనితో చెప్పినట్లు- వెల్లడించారు. ఎస్‌సీవో సదస్సుకు పుతిన్ తన వాహన కాన్వాయ్‌ను తీసుకొచ్చారు. పది నిమిషాలు నిరీక్షించి మరీ.. మోదీని పుతిన్ తన కారులో తీసుకెళ్లారు. దాదాపు ముప్పావుగంటసేపు ఇరువురి నేతలు ఏకాంతంగా మాట్లాడుకున్నారని క్రెమ్లిన్ అధికార ప్రతినిధి పేర్కొన్నారు. పుతిన్‌తో కారులో ప్రయాణించిన ఫొటోను మోదీ నాడు ఎక్స్‌లో పంచుకున్నారు. తమ మధ్య చర్చలు ఎప్పుడూ వివేకంతో జరుగుతాయని, ఈసారీ అద్భుతంగా సాగాయని తెలిపారు. అమెరికా సుంకాల బాదుడు నేపథ్యంలో వీరి ద్వైపాక్షిక భేటీ- తీవ్ర చర్చనీయాంశమైంది.

# గణేశ్ నిమజ్జనానికి భారీగా ఏర్పాట్లు

## అమిత్ షా రాకతో భద్రత మరింత కట్టుదిట్టం

## 6న ఉదయమే ఖైరతాబాద్ గణేశుడి తరలింపు

హైదరాబాద్,

గణేశ్ మహానిమజ్జనానికి కేంద్రహోంమంత్రి అమిత్ షా రానుండడం తో ఈ యేడు ప్రత్యేకతను సంతరించుకోనుంది. దీనికితోడు పోలీసులు కూడా మరింత అప్రమత్తంగా ఉండాల్సి ఉంది. తొలుత ఖైరతాబాద్ వినాయకుడిని ఉదయమే ట్రాలీ ఎక్కించి సాగనంపుతారు. శనివారం దర్శనాలకు అనుమతి లేదు. శనివారం జరిగే మహానిమజ్జనం ప్రశాంతంగా, ఇబ్బందులు లేకుండా జరిగేందుకు అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నామని జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్‌వీ కర్ణన్, పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ ఇప్పటికే తెలిపారు. నిమజ్జన శోభాయాత్ర జరిగే మార్గాన్ని జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన, రాచకొండ కమిషనర్ సుధీర్‌బాబు, హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్‌లతో కలిసి బుధవారం వారు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అంతకుముందు బాలాపూర్ గణనాథుడిని వారు దర్శించుకున్నారు. బాలాపూర్ నుంచి మొదలయ్యే శోభాయాత్ర చార్మినార్ సర్కిల్, మొజంజాహి మార్కెట్, తెలుగు తల్లి వంతెన మీదుగా ప్రధాన నిమజ్జన కేంద్రమైన హుస్సేన్ సాగర్‌కు చేరుకోనుంది. ఈ నేపథ్యంలో ఆయా ప్రాంతాల్లో క్షేత్రస్థాయి పరిస్థితులు చేయాల్సిన ఏర్పాట్లు-, పారిశుధ్య నిర్వహణ, విద్యుత్ సరఫరా, ట్రాఫిక్ మళ్లింపు, భద్రతా చర్యలపై అధికారులు చర్చించారు. నిమజ్జన పర్వం ప్రశాంతంగా జరిగేలా భారీ స్థాయిలో భద్రతా ఏర్పాట్లు- చేస్తున్నామని సీవీ ఆనంద్ తెలిపారు. 30 వేల మంది పోలీసులు బందోబస్తులో ఉంటారని పేర్కొన్నారు. కాగా, సెప్టెంబరు 2వ తేదీ వరకు గ్రేటర్ పరిధిలో 1,21,905 విగ్రహాల నిమజ్జనం జరిగిందని బుధవారం విడుదల చేసిన ప్రకటనలో జీహెచ్ఎంసీ పేర్కొంది. అత్యధికంగా కూకట్‌పల్లి జోన్‌లో 41 వేలకుపైగా, శేరిలింగంపల్లిలో 21 వేలకుపైగా విగ్రహాల నిమజ్జనం జరిగింది. అత్యల్పంగా చార్మినార్‌లో 6,254 విగ్రహాలు గంగ ఒడికి చేరాయి. మహా నిమజ్జనం నేపథ్యంలో రవాణా శాఖ వాహనాలను అందుబాటులోకి తీసుకు వచ్చింది. భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి సిఫారసు మేరకు స్థానిక రవాణా శాఖ కార్యాలయాల్లో నిర్వాహకులకు వాహనాలు సమకూరుస్తారు. నేరుగా ఆర్‌టీఏ అధికారులకు దరఖాస్తు చేసుకున్నా అందుబాటులో ఉన్న వాహనాలను పంపుతామని ఓ అధికారి తెలిపారు. ఇప్పటి వరకు 1500లకుపైగా అభ్యర్థనలు వచ్చాయని తెలిపారు. భాగ్యనగర్ గణేశ్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో నాంపల్లి ఎగ్జిబిషన్ మైదానంలో బుధవారం రాత్రి ప్రభుత్వ శాఖల అధికారులతో సీపీలు సమీక్ష నిర్వహించారు. సమావేశంలో భాగ్యనగర్ గణేశ్ ఉత్సవ సమితి ప్రధాన కార్యదర్శి డాక్టర్ రావినూతల శశిధర్ మాట్లాడుతూ ఈ సంవత్సరం సామూహిక వినాయక నిమజ్జనోత్సవానికి కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా రానున్నారని తెలిపారు. రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్‌బాబు మాట్లాడుతూ గతేడాది 13,250 విగ్రహాల నిమజ్జనం జరగగా ఈ సంవత్సరం ఇప్పటికే 11,700 జరిగాయని తెలిపారు. సామూహిక వినాయక నిమజ్జనోత్సవాన్ని శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి సూచించారు.



అక్షరకలం
తెలుగు దినపత్రిక

**సంపాదకీయం...**

# అవినీతి కారణంగా బిఆర్ఎస్ అంతర్ధానం

బిఆర్ఎస్‌లో అవినీతి ఉందని, పాలనను అడ్డంపెట్టుకుని అందరూ బాగా సంపాదించారని కవిత వ్యాఖ్యల వల్ల మరింత స్పష్టం అయ్యింది. హరీష్ రావు, సంతోష్ రావులు బాగా సంపాదించారని కవితే స్వయంగా ఆరోపిస్తున్నారు. వారే మీడియాను ఆడిస్తున్నారని కూడా చెప్పారు. కెసిఆర్ కుటుంబాన్ని విచ్ఛిన్నం చేయడమే వారి లక్ష్యం అని కూడా ఆమె చెప్పారు. మొత్తంగా ఇదంతా బిఆర్ఎస్‌లో అంతర్గత సమస్యలకు కారణంగా చూడాలి. అన్నింటికీ మించి కెసిఆర్ కేవలం ఫామ్‌హౌజ్‌కే పరిమితంకావడం, అధికారం పోగానే ప్రజల్లోకి రాకపోవడం వల్ల పార్టీ పతనానికి చేరిందని చెప్పాలి. అధికారం ఉండగా అవినీతిలో మునిగారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలను కాలరాశారు. అధికారం, డబ్బుతో విర్రవీగారు. తాను అచేతనంగా మారడంతో సమస్యలు వస్తున్నాయని ఇప్పుడు కెసిఆర్ గుర్తించడం లేదు. తాను కట్టిన కాళేశ్వరం సకల సమస్యలకు సమాధానమని చెప్పిన నేత, దానిని ఎదుర్కొనేందుకు ముందుకు రాలేదు. అసెంబ్లీకి ముఖం చాటేశారు. ఇదంతా కేవలం ఏడాదిన్నరలో పార్టీ పూర్తిగా తుడిచిపెట్టుకుపోయే దశకు చేరుకోవడానికి కేవలం కెసిఆర్ స్వయంకృతం తప్ప మరోటి కాదు. నాయకుడు అన్న వాడు ఎప్పుడూ ఉత్సాహంగా ముందుకు సాగాలి. అవినీతిని ఎదుర్కోవాలి. అధికారం ఉంటే అనుభవించమే కాదు...అవమానాలు వచ్చినా ధైర్యంగా నిలబడాలి. అప్పుడే నేతగా ప్రజలు గుర్తిస్తారు. కవిత వ్యవహారంతోఇప్పుడు బిఆర్ఎస్ అవినీతి పతాక స్థాయిలో కనిపిస్తోంది. అనేక పథకాల ద్వారా పార్టీలో ఉన్నవారు ఎంతగా సంపాదించారో ప్రజలకు అర్థం అయ్యింది. ప్రాంతీయ పార్టీలు అన్నీ తట్టుకుని నిలబడగలగాలంటే నేత అన్నవాడు గట్టిగా ఉండాలి. కానీ కెసిఆర్ తనకు నచ్చిన విధంగా ఉంటూ వచ్చాడు. అధికారం ఉన్నప్పుడు నడిచింది. కానీ ఇప్పుడు నడవదు. అందుకే బిఆర్ఎస్ మనుగడ అన్నది ప్రశ్నార్థకంగా మారింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ సీఎంగా మూడు దశాబ్దాల క్రితం ప్రమాణ స్వీకారం చేసిన చంద్రబాబునాయుడు ఇంకా అదే ఉత్సాహంతో ముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. తనను జైలులో వేసినా గట్టిగా నిలబడి కొట్లాడాడు. పార్టీలో కార్యకర్తలకు, నేతలకు ధైర్యం ఇచ్చాడు. తరిగి పార్టీని అధికారంలోకి తీసుకుని వచ్చే వరకు విశ్రమించలేదు. ఇది చంద్రబాబు పట్టుదలకు తార్కాణంగా చూడాలి. చంద్రబాబుతో పోలిస్తే వయసులో చిన్నవాడైనా కెసిఆర్ అంతగా ఏనాడూ నిలబడలేకపోయారు. ఇకపోతే ప్రాంతీయ పార్టీలు కేంద్రంలో ఏ పార్టీతో సంబంధాలు పెట్టుకున్నాయన్నది ప్రధానం కాదు. అవసరార్థం అది కామన్‌గా జరుగుతూనే ఉంటుంది. కాదనుకుంటే వదిలేస్తుంటారు. చంద్రబాబులాగా కరుణానిధి, మమతా బెనర్జీ, జయలలిత కూడా బీజేపీతో నూ కాంగ్రెస్ తోనూ సంబంధాలు ఏర్పర్చుకున్నవారే. అయినా వారు తమ అస్తిత్వాన్ని పణంగా పెట్టి రాజకీయం నెరప లేదు. వారు ప్రజల్లో ఉంటూనే రాజకీయం చేశారు. ఏది జరిగినా ఓటమిని అంత సులభంగా అంగీకరించే వారు కారు. పట్టుబట్టి మళ్లీ గెలవడానికి సర్వశక్తులు ఒడ్డేవారు. ఆ తెగువ కేసీఆర్‌లో కనిపించడం లేదు. ప్రజలకు అసవరమైతే వారే ఓటేస్తారని భావించే రకంగా కెసిఆర్ ఉంటున్నారు. అందుకే ఆయన పార్టీ అనేక ఒడిదుడుకులను ఎదుర్కొంటోంది. తెలంగాణ రాష్ట్ర సమితి ఏర్పడ్డ లక్ష్యాలకు, ఆశయాలకూ దూరం కావడంతో పాటు, కెసిఆర్ నేల విడిచి సాము చేయడం వల్ల పార్టీ ఈ దుస్థితిని ఎదుర్కొంటుందన్నది ముమ్మాటికి నిజం. కవితను బయటకు పంపడం ద్వారా ఓ రకంగా పార్టీకి మరిన్ని సంక్షోభాలు తెచ్చుకున్న ట్లుగానే గుర్తించాలి. అలాగే పార్టీ అవినీతి పాలన చేసిందన్న వాదనకు కవిత వ్యాఖ్యలు బలం చేకూర్చాయి. హరీష్ రావు, సంతోష్‌లపై అవినీతి మరకలు వేసినా అవి నేరుగా కెసిఆర్‌కే తాకాయని గుర్తించాలి. ప్రాంతీయ నాయకులకున్న స్థిరత్వం, లక్ష్యశుద్ధి, ప్రజాస్వామ్య స్ఫూర్తి కేసీఆర్ దగ్గర లేకపోవడం కూడా ఇందుకు కారణంగా చూడాలి. అధికారం వస్తే అనుభవించండ లేకుంటే వదిలేయడం అన్న తార్కిక ధోరణిలో కెసిఆర్ ఉండడం కూడా పార్టీ పతనానికి కారణంగా చూడాలి. తెలంగాణ ప్రజల్లో, ముఖ్యంగా సామాజికంగా బలహీనవర్గాల్లో ఆకాంక్షలు పెరిగిపోయిన క్రమంలో జయశంకర్, కోదండరాం వంటి అనేక మంది నేతలు నిర్మించిన ఉద్యమం ఆయన రాజకీయంగా బలపడేం దుకు తోడ్పడింది. కానీ దానిని ఆయన గుర్తించలేదు. జయశంకర్ సార్ ఎన్ని అవమానాలు ఎదురైనా ఓర్మితో భరించారు. ఇక కోదండరామ్‌తో పాటు అనేకమంది ఉద్యమకారులను కెసిఆర్ మెడపట్టి గెంటేశారు. అసోంలో అస్సాం గణపరిషత్ కూడా ఇలాగే పతనం అయ్యింది. ప్రాంతీయ పార్టీల్లో వారసులు ఉండడం, తండ్రి తరవాత వారు పెత్తనం చేయడం సహజం. మమతా బెనర్జీకి కూడా మేనల్లుడు వారసుడిలా వెన్నంటి ఉన్నారు. కాని ఆ పార్టీలేవీ వారసుల మూలంగా అంతర్గత సంక్షోభంలో చిక్కుకోలేదు. ములాయం, లాలూప్రసాద్, కరుణానిధి, శిబూ సోరెన్‌ల వారసులే ఆ తర్వాత ముఖ్యమంత్రులయ్యారు. పైగా వారి బంధువులు కూడా పార్టీల్లో, పదవుల్లో కీలక స్థానాలు పోషించారు. జయలలిత ఉన్నప్పుడు నెచ్చెలి శశికళ పెత్తనం చేశారు. కానీ పార్టీని దెబ్బతీయలేదు. కాంగ్రెస్‌లో కూడా రాహుల్, ప్రియాంక ఎంత సన్నిహితంగా, ఎవరి బాధ్యతలు వారు నెరవేరుస్తూ, అధికారం కోసం చెమటోడుస్తున్నారు. కానీ బీఆర్ఎస్ కుటుంబసభ్యుల వల్ల దెబ్బతింటున్నదని గట్టిగా చెప్పానికి కవిత సస్పెన్షన్ కారణంగా చూడాలి. కేసీఆర్ పార్టీని గాలికి వదిలేయడం, ప్రజల్లోకి రాకపోవడం, చుట్కోటరీల ప్రభావానికి లోను కావడం వల్ల కవితను దూరం చేసుకోవడంతో పాటు, ఇంటిగుట్టును రోడ్డున పడేసుకున్నారు. కెసిఆర్ అప్రమత్తంగా, జాగ్రత్తగా లేకపోవడం వల్ల, సరైన మార్గదర్శకత్వం అందించపోవడం వల్ల, ఎవరి పాత్ర ఏంటన్నది నిర్దేశించకపోవడం వల్ల ఇప్పుడు కోలుకోలేని దెబ్బతిన్నారనే చెప్పాలి. కెసిఆర్ విషయాన్ని గ్రహించరు...ఎవరైనా ఏమైనా చెబితే అర్థం చేసుకోరు. దేశ రాజకీయాల్లో చక్రం తిప్పగలనని ఆశించిన కెసిఆర్ అలా ప్రచారం చేసుకున్న తీరు కూడా ఆయనలోని నాయకత్వ లోపాన్ని ఎత్తి చూపింది. ఫాంహౌజ్‌లో ఉంటూ పూర్తిగా జాతీయ రాజకీయాలపై దృష్టి సారించడం సాధ్యం కాదని తెలుసుకోలేదు. ఇంటిని చక్కదిద్దుకోలేక ఇప్పుడు ప్రజల్లో అభాసు పాలయ్యారు. ఇంటిగుట్టును బయటపెట్టుకున్నారు. కాళేశ్వరం తదితర ప్రాజెక్టుల్లో అవినీతిపై విచారణ జరుగుతున్న వేళ దానిని ఎదుర్కోవడంలో పూర్తిగా విఫలం కావడం కూడా కెసిఆర్ నాయకత్వ లోపానికి నిదర్శనంగా చూడాలి. అలాగే తనచుట్టూ రాజకీయంగా ఆలోచనలు చేసి చెప్పే అనుభవజ్ఞులను దూరం చేసుకున్నారు. కేవలం అధికారం, డబ్బు సంపాదన మత్తులో తెలంగాణను ఆగం చేసిన పార్టీగా బిఆర్ఎస్ మిగిలిపోయింది. త్వరలో అంతర్థానం అయినా ఆశ్చర్యం లేదు.



# కెసిఆర్‌కు కూతురుకన్నా పార్టీయే ముఖ్యం

## మాజీమంత్రి మల్లారెడ్డి వ్యాఖ్య

**హైదరాబాద్,**

కెసిఆర్‌కు కూతురుకన్నా, పార్టీ ముఖ్యమని, అందుకే సస్పెండ్ చేశారని భారత రాష్ట్ర సమితి నుంచి ఎమ్మెల్సీ కవిత సస్పెన్షన్‌పై ఆ పార్టీ నేత, మాజీ మంత్రి మల్లారెడ్డి స్పందించారు. పార్టీని ధిక్కరించిన ఆమెపై వేటు- వేయడం సరైన నిర్ణయమేనని చెప్పారు. బోయిన్‌పల్లిలో శ్రీవెంకటేశ్వర లారీ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన గణనాథుడి ప్రత్యేక పూజా కార్యక్రమంలో మల్లారెడ్డి పాల్గొన్నారు. అనంతరం ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్‌కు కుమార్తె, కుమారుడు ముఖ్యం కాదు.. ఆయనకు పార్టీయే ముఖ్యం. దేశవ్యాప్తంగా ఇలాంటి సస్పెన్షన్లు ప్రతి పార్టీలో జరిగాయి. ప్రతి కుటుంబంలో గొడవలు సహజం. తెలంగాణ ప్రజలే కేసీఆర్‌కు ముఖ్యం. తన కుమార్తె, కుమారుడి కోసం పార్టీని ఆయన నాశనం చేసుకోలేరు. కాళేశ్వరంపై తప్పుడు ప్రచారం చేస్తున్నారు. ఈ విషయంలో సీబీఐ మాత్రమే కాదు.. ఎవరూ ఏమీ చేయలేరు. సీబీఐ పేరుతో కేసీఆర్‌ను ఇబ్బంది పెట్టాలనుకోవడం సరికాదు. ఆయనలాంటి గొప్ప వ్యక్తి తెలంగాణ నాయకుడిగా ఉండటం మనందరి అదృష్టం. కాంగ్రెస్ ప్రభుత్వం కాళేశ్వరం అంశంపై ప్రజలను తప్పుదోవ పట్టిస్తూ డ్రామాలు చేస్తోందని మల్లారెడ్డి విమర్శించారు.

# 200 కోట్ల యూరియా స్కామ్

## చంద్రబాబు ప్రభుత్వంపై కాకాణి ఫైర్

**నెల్లూరు,**

యూరియా పేరుతో భారీ స్కామ్ జరిగింది.. రెండు వందల కోట్ల మేర చేతులు మారాయని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి ఆరోపించారు.. నెల్లూరులో మీడియాతో మాట్లాడిన ఆయన. చంద్రబాబు మాటలు ప్రకటనలకే పరిమితం .. యూరియా కొరత ఉండదని రైతులు ఆందోళనలు చేస్తున్నా.. చర్యలు శు న్యం అన్నారు.. క్షేత్రస్థాయిలో యూరియా దొరక్క రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.. రైతులు ఎదుర్కొటు-న్న సమస్యలు వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడుకి క్యాజువల్ గా అనిపిస్తుందని మండిపడ్డారు.. యూరియా కోసం రైతులు క్యూలో నిలబడితే తప్పేంటని అవమానకరంగా అచ్చెన్నాయుడు మాట్లాడటం దారుణం అన్నారు.. రైతు ప్రయోజనాలను పణంగా పెట్టి ప్రైవేట్ డీలర్లకు యూరియా ఎందుకు ఇస్తున్నారు..? అని ప్రశ్నించారు.. బ్లాక్ మార్కెట్ ను నియంత్రించకపోవడంలో ఆంతర్యం ఏంటని నిలదీశారు.. యూరియా పేరుతో భారీ స్కాం జరిగింది.. రెండు వందల కోట్ల మేర చేతులు మారాయని ఆరోపించారు.. 270కి రావాల్సిన బస్తా యూరియా.. 400 నుంచి 600 ధర పలుకుతుంది.. రైతులకు యూరియా అందించడంలో సీఎం చంద్రబాబు విఫలమయ్యారని ఫైర్ అయ్యారు.. ఈ పరిస్థితిపై చంద్రబాబు నాయుడు ప్రజలకు సమాధానం చెప్పి తీరాలన్నారు మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి.

# భగ్గుమంటున్న బంగారం ధరలు

## లక్షా పదివేల దిశగా పరుగులు

**న్యూఢిల్లీ,**

బంగారం ధరలు భగ్గుమంటున్నాయి. గత 10 రోజులుగా పెరుగుతూ వస్తున్న గోల్డ్ రేట్స్.. ఎప్పుడూ లేని విధంగా కొత్త గరిష్ఠాన్ని తాకాయి. బుధవారం బులియన్ మార్కెట్‌లో 24 క్యారెట్ల 10 గ్రాముల పసిడి ధర రూ.1,06,970గా.. 22 క్యారెట్ల ధర రూ.98,050గా ట్రేడ్ అవుతోంది. ఈరోజు 24 క్యారెట్ బంగారం 10 గ్రాముల ధర రూ.880.. 22 క్యారెట్ బంగారం రూ.800 పెరిగింది. ఈ 10 రోజుల్లోనే ఏకంగా 5 వేలకు పైగా పెరగడం విశేషం. చరిత్రలో ఎన్నడూ లేని విధంగా బంగారం లక్షా పది వేల రూపాయల చేరువకు వచ్చేసింది. హైదరాబాద్ మార్కెట్‌లో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,06,970గా.. 22 క్యారెట్ల ధర రూ.98,050గా కొనసాగుతోంది. విశాఖ, విజయవాడలో కూడా ఇవే ధరలు కొనసాగుతున్నాయి. దేశ రాజధాని ఢిల్లీలో 24 క్యారెట్ బంగారం 10 గ్రాముల ధర రూ.1,07,120గా.. 22 క్యారెట్ ధర రూ.98,200గా ట్రేడ్ అవుతోంది. ధరలు పెరుగుతుండడంతో సామాన్యులు కంగారుపడి పోతున్నారు. ఇక దీపావళి నాటికి బంగారం ధరలు ఎలా ఉంటాయో అని -టె-న్షన్ పడుతున్నారు.
మరోవైపు వెండి ధర కూడా బంగారం బాటలోనే నడుస్తోంది. గత ఐదు రోజులుగా వెండి పెడుతోంది. బులియన్ మార్కెట్‌లో కిలో వెండిపై ఈరోజు రూ.900 పెరిగి.. రూ.1,27,000గా నమోదైంది. హైదరాబాద్ మార్కెట్‌లో కిలో వెండి లక్షా 37 వేలుగా ఉంది. బుధవారం ఉదయం 10 గంటల వరకు గుడ్ రిటర్న్స్ వెబ్‌సైట్లో నమోదైన గోల్డ్, సిల్వర్ ధరలు ఇవి. ప్రాంతాల వారీగా ధరల్లో మార్పులు ఉంటాయన్న విషయం తెలిసిందే.

# యూరియా ఎందుకు దొరకడం లేదో చెప్పండి

## చంద్రబాబు ఉంటే కరువు లేదంటే..అదంటే అతివృష్టి

## సుగాలి ప్రీతి కుటుంబానికి ఎందుకు న్యాయం చేయలేదు

## కూటమి ప్రభుత్వంపై బొత్స విసుర్లు

**కాకినాడ,**

ఊగిపోయి మాట్లాడావు కదా.. ఇప్పుడు ఏమైంది నీ పౌరుషం పవన్ అని శాసన మండలి ప్రతిపక్షనేత బొత్స సత్యానారాయణ ప్రశ్నించారు. కాకినాడలో బొత్స మీడియాతో మాట్లాడారు. కూటమి ప్రభుత్వం రైతులను పట్టించుకునేవారే లేకుండాపోయారు. కూటమి ప్రభుత్వంలో ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారు. ఒక బస్తా యూరియా కోసం రైతులు నానా అగచాట్లు- పడుతున్నారు. వ్యవసాయం దండగ,లాభంలేదని చంద్రబాబు బుర్రలో ఉంది. చంద్రబాబు అధికారంలో ఉంటే అతివృష్టి లేకపోతే అనావృష్టి. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో యూరియా ఎందుకు దొరుకుంతుంది? కూటమి అధికారంలో ఉన్న ఏపీలో యూరియా ఎందుకు దొరకడం లేదు. 9వ తేదీన రైతు సంఘాలతో కలిసి ఉద్యమిస్తాం. ఆర్డీవో ఆఫీసుల్లో వినతి పత్రాలు ఇస్తాం అని బొత్స అన్నారు. 32మంది బలిదానాలతో విశాఖ ఉక్కు పరిశ్రమ వచ్చింది. విశాఖ ఉక్కుపై ప్రజల్ని చైతన్య పరుస్తాం. విశాఖ ఉక్కుకోసం పెద్ద ఎత్తున ఉద్యమిస్తాం. విశాఖ ఉక్కు గురించి సీఎం,డిప్యూటీ- సీఎం ఎందుకు మాట్లాడరు. పవన్ కల్యాణ్ ఉగిపోయి మాట్లాడావు కదా.. ఏమైందీ మీ పౌరుషం. ఎన్నికలకు పెద్ద పెద్ద మాటలు మాట్లాడిన వాళ్లు ఇప్పుడు ఏమయ్యారు. విశాఖ ఉక్కుపై ప్రభుత్వ భవిష్యత్తు కార్యచరణ ఏంటీ-? పవన్.. మీరు ఉప్పు కారం తినడం లేదా?. ప్రధాని మోదీతో విశాఖ ఉక్కు గురించి చంద్రబాబు ఏం మాట్లాడారు. 15నెలల్లో కూటమి ప్రభుత్వం రూ.2లక్షల కోట్లు- అప్పు చేసిందని వ్యాఖ్యానించారు. 15 నెలలు గడిచిన సుగాలి ప్రీతి కుటుంబానికి ఎందుకు న్యాయం చేయలేదని ఆయన ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. డిప్యూటీ సీఎం తెలిసి మాట్లాడుతున్నారా? తెలియక మాట్లాడుతున్నారా? అంటూ బొత్స మండిపడ్డారు. దమ్ములు గురించి మాట్లాడటానికి ఇవి మల్ల యుద్ధాలు కాదని ఆయన ఎద్దేవా చేశారు. ప్రతిపక్ష హోదా ఇవ్వండి..అసెంబ్లీ లో తేల్చుకుంటామని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. 15 నెలల్లో రెండు లక్షలు కోట్లు- అప్పులు తెచ్చారని.. ఈ విషయం వాస్తవం కాకపోతే.. వెంటనే బయట పెట్టాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చట్టాన్ని చేతిలో తీసుకుని అక్రమంగా అరెస్ట్ లు చేస్తున్నారని ఆరోపించారు. 2029లో వైసీపీ అధికారంలోకి వస్తుందని.. మళ్లీ జగన్ సీఎం అవుతారని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ప్రభుత్వం తీరు ఎప్పటికప్పుడు ఎండగడుతామని బొత్స అన్నారు.

# కెసిఆర్‌పై రేవంత్ కుట్రలు

## ప్రజలే తిప్పి కొడతారన్న జగదీశ్ రెడ్డి

**హైదరాబాద్**

మాజీ సీఎం కేసీఆర్ స్థాయి ఏంటో అందరికీ తెలుసని మాజీ మంత్రి జగదీష్ రెడ్డి తెలిపారు. కేసీఆర్‌పై కుట్ర జరుగుతోందని పేర్కొన్నారు. ఆయనపై అసత్య ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. రేవంత్ పాలనను జనం అసహ్యించుకుంటున్నారని ఆరోపించారు. ఈ మేరకు ఆయన బుధవారం మీడియాతో మాట్లాడారు.. రేవంత్ రెడ్డికి బీఆర్ఎస్ పార్టీ సత్తా ఏంటో చూపిస్తామని ధీమా వ్యక్తం చేశారు. కేసీఆర్‌పై ఆరోపణలు చేస్తే.. తలదించుకోవాల్సింది సీఎం రేవంతే అని జగదీష్ రెడ్డి విమర్శించారు. మళ్లీ అధికారంలోకి వచ్చేది బీఆర్ఎస్సే అని ఉద్ఘాటించారు. కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి అవుతారని ఆశాభావం వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి మీద రాష్ట్ర ప్రజలు నమ్మకం కోల్పోయారని పేర్కొన్నారు. కాంగ్రెస్ మోసపూరిత ఆలోచనలతో.. అధికారంలోకి వచ్చిందని ప్రజలు గ్రహించారని చెప్పుకొచ్చారు. స్థానిక సంస్థల ఎన్నికల నుంచి కాంగ్రెస్ పతనం ప్రారంభం అవుతుందని చెప్పారు. స్థానిక ఎన్నికల్లో ప్రతి కార్యకర్త.. శక్తికి మించి పనిచేయాలని అప్పడే విజయం చేకూరుతుందని పేర్కొన్నారు. కేసీఆర్ మీద వస్తున్న ఆరోపణలకు కాలమే సమాధానం చెబుతుందని.. జగదీష్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు.

# కాంగ్రెస్ పార్టీది దండుపాళ్యం బ్యాచ్

## ప్రజలకు దమ్మిడీ మేలు చేసేది కాదు

## కాంగ్రెస్‌పై మరోమారు కెటిఆర్ విమర్శలు

**హైదరాబాద్,**

కాంగ్రెస్ పార్టీది దండుపాళ్యం బ్యాచ్ అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇది ఎత్తుకుపోయే బ్యాచ్ తప్ప ఇచ్చే బ్యాచ్ కాదని కేటీఆర్ విమర్శించారు. ఖమ్మం జిల్లాకు చెందిన కాంగ్రెస్ నేత ఊకంటి ప్రభాకర్ రావుతో పాటు- 300 మంది కార్యకర్తలు కేటీఆర్ సమక్షంలో చేరారు. దమ్మున్న నాయకుడు ఉంటే దమ్మిడి లేకున్నా సంక్షేమ పథకాలు ఆగవు. చిత్తశుద్ధి గల్ల ప్రభుత్వం ఉంటే పనులు చేస్తది తప్ప సాకులు వెతకదు. ఈ సన్నాసులకు ప్రభుత్వం నడపడం చేతకాదు. ఎంతసేపు ఢిల్లీకి మూటలు పంపడం.. పదవులు కాపాడుకోవాలనే సోయి తప్ప ఇంకోటి లేదు. చివరకు కేసీఆర్‌ను తిట్టాలి అదే వారి పని అని కేటీఆర్ ధ్వజమెత్తారు. బీజేపీ ఎంపీ రఘునందన్ రావు పార్లమెంట్‌లో తెలంగాణలో అప్పులు ఎంత అని ప్రశ్న వేసిండు. పదేండ్లలో కేసీఆర్ ప్రభుత్వం చేసిన అప్పు, వదిలిపెట్టిపోయిన అప్పు మూడున్నర లక్షల కోట్లు- అని కేంద్రం చెప్పింది. అందులో కేసీఆర్ రాకంటే ముందు 72 వేల కోట్ల అప్పు ఉంది. ఆయన వచ్చిన తర్వాత 2 లక్షల 80 వేల కోట్ల అప్పు చేసిండు. ఇది మాత్రమే అప్పు అంటూ కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌లో స్పష్టంగా చెప్పింది. అయినా కాంగ్రెస్ నేతలకు సిగ్గులేదు. ఒకడు ఆరు లక్షలు అంటడు.. ఇంకొకడు ఏడు లక్షలు అంటడు. ఇంకోడు ఎనిమిది లక్షలు.. నోటికి ఎంత వస్తే అంత మాట్లాడుతున్నాడు.. ఆధారం, ప్రామాణికం, పత్రం అడిగితే లేదంటరు. ఉపన్యాసాలు అదరగొట్టాలి.. మీడియా మేనేజ్‌మెంట్ చేసుకోవాలి.. ఇదే కాంగ్రెస్ నేతల పని. వారి మీదికి దృష్టికి రాకుండా.. డైవర్షన్ గేమ్ ఆడుతున్నారు. కాళేశ్వరం, ఫార్ములా రేస్, విద్యుత్ అంశాల మీద సొల్లు పురాణం తప్ప ప్రజలకు పనికొచ్చే పని చేయలేదు అని కేటీ-ఆర్ నిప్పులు చెరిగారు. పంచాయతీ ఎన్నికలు అయినా, ఢిల్లీ ఎన్నికలు అయినా ఎగరాల్సింది గులాబీ జెండానే. కేసీఆర్ నాయకత్వంలో ముందుకు పోవాలి. చిన్నచిన్న సమస్యలు ఉంటాయి.. వాటిని పక్కన పెట్టాలి. తెలంగాణ ప్రజల కోసం కేసీఆర్ మళ్లీ సీఎం కావాలి. ప్రజలు ఇవాళ కేసీఆర్‌ను గుర్తు చేసుకుంటు-న్నారు ఎందుకంటే.. మన మధ్యన ఒక పెద్దాయన ఉంటే ఆయన విలువ తెలియదు. ఆయన ఆ పొజిషన్‌లో లేనప్పుడే తెలుస్తుంది. ఎప్పుడైనా చీకటిని చూస్తేనే వెలుగు విలువ తెలుస్తుంది. గాడిదను చూస్తేనే గుర్రం విలువ తెలుస్తుంది. ఇవాళ గాడిదులు ఎవరైతే ఉన్నారో వారిని చూసిన తర్వాత కేసీఆర్ విలువ ప్రస్ఫుటంగా తెలుస్తుంది. కాంగ్రెస్ పార్టీకి ఓటేసి మోసపోయామని రైతులు బాధపడుతున్నారు. ఆడబిడ్డల పెళ్లిళ్లకు ఇస్తామన్న తులం బంగారం ఇవ్వడం లేదు.. చివరకు ఇనుము కూడా ఇవ్వరు. ఇది ఎత్తుకుపోయే బ్యాచ్ తప్ప ఇచ్చే బ్యాచ్ కాదు. ఇది దండుపాళ్యం బ్యాచ్.. బంగారం ఇచ్చే బ్యాచ్ అసలే కాదు. ఒక్కొక్క వర్గాన్ని చైతన్యవంతం చేసి.. గెలుపు దిశగా పయనించాలని కేటీఆర్ పిలుపునిచ్చారు.

# చేనేత ఉత్పత్తులకు మార్కెంటింగ్ సౌకర్యం

## జాతీయ స్థాయిలోనూ చేనేత బజార్లు ఏర్పాటు

## ఆప్కో ద్వారా అమ్మకాలు పెంచేలా చర్యలు

**అమరావతి,**

సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం రాకతో చేనేతకు మహర్దశ ప్రారంభమైంది. నేతన్నల అభివృద్ధికి ఒకవైపు సంక్షేమ పథకాలు అమలు చేస్తూనే, మరోవైపు చేనేత ఉత్పత్తులకు మార్కెంటింగ్ ప్రభుత్వం సదుపాయం కల్పిస్తోంది. రాష్ట్రంలోనూ, జాతీయ స్థాయిలోనూ చేనేత బజార్లు ఏర్పాటు- చేయిస్తోంది. అదే సమయంలో ఆప్కో ద్వారా అమ్మకాలు పెంచేలా చర్యలు చేపట్టింది. వినియోగదారులకు చేనేత దుస్తులను మరింత చేరువ చేయడానికి ఆప్కో ద్వారా డోర్ డెలివరీ సదుపాయం కల్పించింది. అమెజాన్, ఫ్లిప్ కార్ట్ వంటి ఈ కామర్స్ సంస్థల ద్వారా అమ్మకాలు ప్రారంభించింది. ఇందుకోసం రాష్ట్ర వ్యాప్తంగా 40 ఆప్కో షోరూమ్ లను సిద్ధం చేసింది. నేటితరం అభిరుచులకు అనుగుణంగా ప్రపంచ ప్రఖ్యాతగాంచిన పోచంపల్లి, ధర్మవరం, మంగళగిరి పట్టు-చీరలతో పాటు- రెడీమేడ్ దుస్తులను కూడా ఆప్కో షో రూమ్ లతో పాటు- ఆన్ లైన్ లోనూ ప్రభుత్వం అమ్మకానికి పెట్టింది. యువత, మహిళ, చిన్న పిల్లలు... ఇలా వర్గాల వారిని ఆకట్టు-కునేలా చేనేత రెడీమేడ్ దుస్తులను ఆన్ లైన్, ఆఫ్ లైన్ లో అందుబాటులో ఉంచింది. ప్రస్తుత పోటీ-ప్రపంచంలో ఈ కామర్స్ దే హవా. ఇంటి దగ్గర నుంచే ఇంటికి, తమకు అసవరమైన వస్తువులు, సరకులను ఈ కామర్స్ ద్వారా వినియోగదారులు కొనుగోలు చేసుకుంటు-న్నారు. మారుతున్న అభిరుచులకు అనుగుణంగా, నేతన్నలు నిలదొక్కుకోడానికి ఈ కామర్స్ లోకి రాష్ట్ర ప్రభుత్వం అడుగుపెట్టింది. చీరలు, దోతీలతో పాటు- రెడీమేడ్ చేనేత వస్త్రాలను ఈ కామర్స్ లో లభించేలా విక్రయాలు ప్రారంభించింది. నేరుగా ఇళ్ల వద్దకే చేనేత వస్త్రాలను డోర్ డెలివరీ చేసేలా వ్యవస్థను రూపొందించింది. చాలా తక్కువ కాలంలోనే ఆన్ లైన్ ద్వారా రూ.45 లక్షల విలువైన చేనేత వస్త్రాలు అమ్మకాలు జరిగాయి. ఈ అమ్మకాలను మ రింత పెంచేలా ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఈ కామర్స్ లో చేనేత వస్త్రాల లభ్యతపై విశేష ప్రచారం ప్రారంభించింది. రాష్ట్రంలో ప్రభుత్వ ఆధ్వర్యంలో ఆప్కో ద్వారా చేనేత అమ్మకాలు జరుగుతున్నాయి. రాష్టంతో పాటు- దేశ వ్యాప్తంగా 92 ఆప్కో షో రూమ్ లున్నాయి. గతేడాది కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరవాత పుట్టపర్తి, ప్రొద్దుటూరు, -టె-క్కలి, ఎమ్మిగనూరు, అనకాపల్లిలో అయిదు షో రూమ్ లను ప్రారంభించింది. చేనేత వస్త్రాల వినియోగంపై ప్రజల్లో పెరుగుతున్న ఆసక్తి అనుగుణంగా 40 ఆప్కో షో రూమ్ ల ద్వారా ఆన్ లైన్ లో చేనేత వస్త్రాల అమ్మకాలను ప్రారంభించింది. అమెజాన్, ఫ్లిప్ కార్ట్, జియో మార్ట్ వంటి ఈ కామర్స్ సంస్థలకు ఈ 40 ఆప్కో షో రూమ్ లను అనుసంధానం చేసింది. చేనేత అనగానే అందరికీ గుర్తుకొచ్చేది చీరలు, తువాళ్లు, లుంగీలు, దుప్పట్లు-, షర్ట్ బిట్లు-.

అక్షరకలం
తెలుగు దినపత్రిక

# స్పోర్ట్స్




## అమాంతం బరువు తగ్గిన రోహిత్ శర్మ

భారత క్రికెట్ జట్టుకు అద్భుతమైన కెప్టెన్‌లలో రోహిత్ శర్మ ఒకరు. అంతర్జాతీయ స్థాయిలో భారత్‌కు చిరస్మరణీయ విజయాలు అందించి సక్సెస్‌ఫుల్ కెప్టెన్‌గా రోహిత్ శర్మ గుర్తింపు పొందాడు. టీ20, టెస్ట్ క్రికెట్‌కు వీడ్కోలు పలికిన హిట్‌మ్యాన్ 2027 ప్రపంచకప్ వరకు వన్డే క్రికెట్‌లో కొనసాగాలని భావిస్తున్నాడు. అనంతరం క్రికెట్ నుంచి వైదొలగాలననే ప్రణాళికలో రోహిత్ ఉన్నాడు. అతడి క్రికెట్ పక్కనపెడితే రోహిత్ శర్మ బరువు తగ్గాడనే వార్త వైరల్‌గా మారింది. ఏకంగా 20 కిలోల బరువు తగ్గాడని.. స్లిమ్ అయ్యాడని చర్చ జరుగుతోంది. కొంతకాలంగా రోహిత్ శర్మ ఫిట్‌నెస్‌పై చర్చ జరుగుతోంది. రోహిత్ ఫిట్‌గా లేడని.. ప్రదర్శన




పేలవంగా ఉందని తీవ్ర విమర్శలు వస్తున్నాయి. ఈ క్రమంలోనే అక్టోబర్‌లో ఆస్ట్రేలియాతో జరిగే వన్డే సిరీస్ తర్వాత విరాట్, రోహిత్‌లను వన్డే జట్టు నుంచి తప్పించేందుకు బీసీసీఐ యోచిస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. 2027 ప్రపంచకప్ టోర్నీకి శుభ్‌మన్ గిల్ సారథ్యంలో జట్టు వెళ్తుందనే వార్తలు కలకలం రేపుతున్నాయి. ఫిట్‌నెస్ లేని రోహిత్ శర్మతో ఐసీసీ వన్డే ట్రోఫీ కష్టమనే అభిప్రాయం నేపథ్యంలో హిట్‌మ్యాన్ తన ఫిట్‌నెస్‌పై దృష్టి సారించారని క్రికెట్ వర్గాలు చెబుతున్నాయి.2024 శ్రీలంక వన్డే సిరీస్ పూర్తి చేయడానికి ముందు రోహిత్ శర్మ తన ఫిట్‌నెస్‌పై ప్రత్యేక శ్రద్ధ వహించాడు. రోహిత్ శర్మ తన శరీరాన్ని తిరిగి ఫిట్‌గా మార్చుకోవడానికి తీవ్రంగా కృషి చేస్తున్నాడని తెలుస్తోంది. ఇటీవల మాజీ కోచ్ అభిషేక్ శర్మతో కలిసి బెంగళూరులోని ఎన్‌సీఏలో జరిగిన ఫిట్‌నెస్ పరీక్షలో రోహిత్ శర్మ పాల్గొని ఉత్తీర్ణుడయ్యాడు. ఇప్పుడు అతను పూర్తి ఫిట్‌నెస్‌ను తిరిగి పొందాడనే వార్త అతడి అభిమానులను సంతోషపరుస్తోంది. ఈ క్రమంలో రోహిత్ శర్మ దాదాపు 20 కిలోల బరువు తగ్గాడని తెలుస్తోంది. 95 కిలోల నుంచి 75 కిలోలకు చేరాడని సమాచారం. ఇటీవల రోహిత్ శర్మ బయట కనిపించిన వీడియో వైరల్ గా మారింది.




## బిగ్‌బాష్ లీగ్‌లోకి అశ్విన్ ఎంట్రీ




భారత క్రికెట్?లో ఇప్పటివరకు ఎంతోమంది లెజెండరీ ప్లేయర్స్ వేర్వేరు ఫార్మాట్లలో తమ ముద్ర వేశారు. కానీ ఐపీఎల్?కి గుడ్‌బై చెప్పిన కొద్ది రోజుల్లోనే మరో అంతర్జాతీయ లీగ్?లో అడుగుపెట్టే అవకాశాలు వస్తే ఎలా ఉంటుంది? ఇదే ఇప్పుడు క్రికెట్ అభిమానుల్లో హాట్ టాపిక్ అయింది. రవిచంద్రన్ అశ్విన్ లాంటి లెజెండరీ బౌలర్ ఐపీఎల్? తర్వాత, భారీ క్రేజ్?తో కొనసాగుతున్న ఒక విదేశీ లీగ్?లో ఆడవచ్చని సమాచారం బయటకు రావడంతో ఆసక్తి మరింత పెరిగింది. ఒకవేళ ఇది నిజమైతే ఇండియన్ క్రికెట్ చరిత్రలో కొత్త కొత్త ట్రెండ్ ప్రారంభం అయినట్లే! ఇది అభిమానుల్లో ఆసక్తి, ఆత్రుతను పెంచుతోంది. అశ్విన్ పేరు వినగానే అందరికీ గుర్తొచ్చేది అతని మ్యాజికల్ ఆఫ్ స్పిన్. టెస్ట్ క్రికెట్?తోపాటు, ఐపీఎల్?లోనూ తన ప్రతిభను





నిరూపించుకున్న ఈ ఆటగాడు ఎప్పుడూ సరికొత్త ట్రిక్స్?తో ప్రత్యర్థులను కంగారు పెడతాడు. అశ్విన్ 2011 వరల్డ్ కప్ టీమ్?లో కూడా ఉన్నాడు. తరువాతి దశల్లో భారత క్రికెట్?లో కీలక ఆటగాడిగా ఎదిగాడు. ఐపీఎల్?లో చెన్నై సూపర్ కింగ్స్, రాజస్థాన్ రాయల్స్ తరఫున తన ప్రాతినిధ్యం వహించాడు. ఇందులో తన అద్భుత ప్రదర్శనతో ఆయా జట్ల విజయాల్లో కీలక పాత్ర పోషించాడు. 38 ఏళ్ల వయసులో కూడా క్రికెట్ పట్ల చూపుతున్న ప్యాషన్ నిజంగా ప్రేరణాత్మకం. క్రికెట్ వరల్డ్?లో ఐపీఎల్ తర్వాత అత్యంత ఆదరణ ఉన్న టోర్నీ 'బిగ్?బాష్ లీగ్'. క్రికెట్ ఆస్ట్రేలియా ఈ లీగ్?ను ప్రతీ ఏడాది డిసెంబర్– జనవరిలో నిర్వహిస్తుంది. సాధారణంగా భారత ఆటగాళ్లు విదేశీ లీగుల్లో ఆడటానికి అనుమతి లేదు. అలా ఆడాలి అనుకుంటే పూర్తిస్థాయిలో ఇండియన్ క్రికెట్?కు దూరం కావల్సిందే. బీసీసీఐ కి సంబంధించిన ఎలాంటి లీగ్స్, టోర్నీలలో ఆడటానికి వీలుండదు. అయితే అశ్విన్ ఇటీవల ఐపీఎల్ కు రిటైర్మెంట్ ఇచ్చాడు. దీంతో అతనికి ఫారిన్ లీగుల్లో ఆడేందుకు అవకాశం ఉంది. ఈ క్రమంలోనే ఫారిన్ లీగ్? ఫ్రాంచైజీల నుంచి అశ్విన్?కు ఆఫర్లు వస్తున్నట్లు తెలుస్తోంది. రీసెంట్?గా ఆస్ట్రేలియా క్రికెట్ బోర్డు సీఈఓ టాడ్ గ్రీన్‌బర్గ్ ఇప్పటికే అశ్విన్?తో సంప్రదింపులు జరిపారని వార్తలు వచ్చాయి. ఆయన మాట్లాడుతూ "అశ్విన్ లాంటి ఛాంపియన్ ఆటగాడు మా బిగ్?బాష్ లీగ్ కి వస్తే ఆస్ట్రేలియా క్రికెట్?కు లాభం" అని అన్నారు. అతడి అనుభవం, ప్రఖ్యాతి బీబీఎల్? స్థాయి పెంచుతుందని నమ్ముతున్నారు. కానీ సమస్య ఏమిటంటే, ఇప్పటికే ఎక్కువ జట్లు తమ బడ్జెట్?ను పూర్తిస్థాయిలో వినియోగించాయి. అందువల్ల ప్రత్యేక కాంట్రాక్టులు, స్పాన్సర్ ఆధారిత డీల్స్ ద్వారా అశ్విన్?ను తీసుకోవాలని బోర్డు ప్రయత్నిస్తోంది. ఆటగాడిగా మాత్రమే కాకుండా కోచ్?గా, క్రికెట్ అనాలిస్ట్?గా కూడా అశ్విన్ తన భవిష్యత్?ను నిర్మించుకోవాలని అనుకుంటున్నాడు. ఇప్పటికే తన పాడ్‌కాస్ట్?ల ద్వారా అభిమానులతో నేరుగా కనెక్ట్ అవుతూ ఉన్నాడు. బీబీఎల్ లాంటి లీగ్?లో ఆడటం ద్వారా కోచింగ్?లోనూ కొత్త విషయాలు నేర్చుకోవచ్చని, మీడియా రోల్స్ లో కూడా అవకాశాలు వెతుక్కోవచ్చని భావిస్తున్నాడు. ఇది కేవలం ఒక లీగ్?లో ఆడటమే కాకుండా, భవిష్యత్తులో క్రికెట్?లోనే ఓ రోల్ సంపాదించుకోవచ్చు! ఇప్పుడు అభిమానుల మదిలో ఉన్న ప్రధాన ప్రశ్న, అశ్విన్ బీబీఎల్?లో ఏ జట్టు తరఫున ఆడతాడు? మెల్బోర్న్ స్టార్స్ లేదా రెనిగేడ్స్ జట్లు అశ్విన్?ను తీసుకోవచ్చని చెబుతున్నారు. ఇది జరిగితే బీబీఎల్?కు దక్షిణాసియా మార్కెట్?లో మంచి రెస్పాన్స్ ఉంటుంది. అతని అడుగులు ఇతర భారత ఆటగాళ్లకు కూడా మార్గం చూపే అవకాశం ఉంది. ఐపీఎల్ తర్వాత కెరీర్ కొనసాగించాలనుకునే వారికి ఇది ప్రేరణగా నిలుస్తుంది. మొత్తంగా చూస్తే, అశ్విన్ బీబీఎల్?లో అడుగు పెడతాడా లేదా అనేది ఇంకా క్లారిటీ రాలేదు. కానీ ఆయన పేరు వినిపించడం కూడా లీగ్?కు కొత్త ఊపు తీసుకువచ్చింది. ఇది ఒక ఆటగాడి వ్యక్తిగత ప్రయాణం మాత్రమే కాదు, భారత క్రికెట్ భవిష్యత్తులో ఒక కొత్త ట్రెండ్ కూడా కావచ్చు. అశ్విన్ అడుగులు ఇతర ఇండియన్ స్టార్లకు దారి చూపవచ్చు. మరి అతని నిర్ణయం ఎలా ఉంటుందో చూడాలి.




## సంబరాల్లో విషాదంపై విరాట్ కోహ్లీ ఎమోషనల్ పోస్ట్

క్రికెట్ ఆటకు భారతదేశంలో ఉన్న ఫ్యాన్ ఫాలోయింగ్ మరెక్కడా లేదని చెప్పవచ్చు! ముఖ్యంగా యువతరం ఎంతో ఇష్టపడే క్రికెట్, జీవితంలో ఒక ఏమోషన్?గా మారిపోయింది. %ఖూా%తో అభిమానం మరింత పెరిగింది. ముఖ్యంగా ఎన్నో ఏళ్ల ఎదురుచూపుల తర్వాత ఒక ఫ్రాంచైజీ ట్రోఫీ గెలిస్తే అది మరింత ప్రత్యేకంగా ఉంటుంది. అలాంటి సందర్భం రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టుకు 2024లో వచ్చింది. కానీ ఆ విజయ సంబరాలు విషాదంలో ముగిసాయి. కోట్ల మంది ఫ్యాన్స్ ఆనందంలో మునిగిపోతుంటే, చరిత్రలో నిలిచిపోయేలా ఒక దుర్ఘటన చోటుచేసుకుంది. ఇక ఆ ఘటనపై విరాట్ కోహ్లీ తాజాగా ఒక వివరణ ఇవ్వడం వైరల్ అవుతోంది. 2024 జూన్ 4న బెంగళూరులోని ఎం.చిన్నస్వామి స్టేడియంలో ఆర్సీబీ తొలి



ఐపీఎల్ ట్రోఫీ విజయోత్సవం జరిగింది. దాదాపు 2.5 లక్షల మంది అభిమానులు ఒకేచోట గుమికూడారు. ఆనందం, కేరింతలు, పాటలు అన్నీ నడుస్తున్న వేళ ఒక్కసారిగా నియంత్రణ తప్పింది. జనసంద్రంలో గందరగోళం ఏర్పడి తొక్కిసలాట జరిగింది. ఆ క్షణాల్లోనే 11 మంది ప్రాణాలు కోల్పోయారు. వందలాది మంది గాయపడ్డారు. ఒక టీమ్ సెలబ్రేషన్స్?తో పండుగ కావాల్సిన సందర్భం విషాద వాతావరణం సృష్టించింది. ఆ రోజు జరిగిన దుర్ఘటనపై విచారణకు ఆదేశాలు జారీ అయ్యాయి. నివేదికల ప్రకారం, సరైన అనుమతులు లేకుండా భారీగా ప్రజలను ఆహ్వానించడం, తగిన సెక్యూరిటీ లేకపోవడం ప్రధాన కారణాలుగా తేలింది. సోషల్ మీడియా ద్వారా ఆర్సీబీ విస్తృతంగా ఫ్యాన్స్‌కి ఆహ్వానం పంపినందు వల్లనే జనాలు అధికంగా వచ్చారని అధికారులు చెప్పారు. పోలీసులు కూడా తక్కువ సంఖ్యలో ఉండటం వల్ల గుమికూడిన జనాన్ని కంట్రోల్ చేయలేకపోయారని అంగీకరించారు. ఫలితంగా ఫ్రాంచైజీనే బాధ్యత వహించాలని విమర్శలు వచ్చాయి. ఆర్సీబీలో ప్రధాన ఆటగాడిగా ఉన్న విరాట్ కోహ్లీ, ఆ ఉత్సవాల్లో ముఖ్య పాత్ర పోషించాడు. కానీ ఈ ఘటన తర్వాత ఆయన మనసు బరువెక్కింది. "మన ఫ్రాంచైజీ చరిత్రలో అత్యంత సంతోషకరమైన రోజు విషాదంగా మారింది. ఆ రోజు జీవితంలో మరచిపోలేని బాధ" అని అన్నారు. "ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాల కోసం నేను ప్రార్థిస్తున్నాను. వారి నష్టం ఇప్పుడు మన జట్టు కథలో భాగం. ఇక నుంచి జాగ్రత్త, గౌరవం, బాధ్యతతో ముందుకు వెళ్తాం" అని కోహ్లీ అన్న మాటలు అభిమానుల హృదయాలను కదిలించాయి. ఈ విషాదం తర్వాత ఆర్సీబీ ఫ్రాంచైజీ వెంటనే చర్యలు తీసుకుంది. మరణించిన వారి కుటుంబాలకు 25 లక్షల రూపాయల చొప్పున ఆర్థిక సహాయం ప్రకటించింది. "ఆర్సీబీ కేర్స్" పేరుతో ఒక ఫౌండేషన్‌ను కూడా ప్రారంభించింది. దీని ద్వారా భవిష్యత్‌లో ఇలాంటి సంఘటనలు జరగకుండా చూసే చర్యలు తీసుకోవాలని హామీ ఇచ్చింది. స్టేడియం అధికారులు, లీగ్ నిర్వాహకులు, పోలీసులు కలిసి భద్రతా మార్గదర్శకాలు కఠినంగా పాటించేలా ప్రణాళికలు రూపొందిస్తున్నామని స్పష్టం చేసింది. ఆ రోజు జరిగిన విషాదం ఇంకా అభిమానుల మనసుల్లో చెరగని ముద్ర వేసింది. ఒకవైపు తమ జట్టు విజయంపై గర్వం, మరోవైపు నిరపరాధుల ప్రాణనష్టం పై బాధ. ఇక విరాట్ కోహ్లీ స్పందన, ఆర్సీబీ చర్యలు అభిమానులకు కొంత ఊరటనిచ్చాయి. కానీ ఆ రోజు సంబరాల్లో కలిసిన కన్నీటి జ్ఞాపకం మాత్రం ఎప్పటికీ మరవలేనిది. ఇకనైనా ఇలాంటి ఘటనలు మళ్లీ జరగకుండా చాలా జాగ్రత్తలు తీసుకోవాలి అని ఫ్యాన్స్ రిక్వెస్ట్ చేస్తున్నారు.



# సమస్యలు పరిష్కరించాలంటూ కమిషనర్ కు వినతి



**చిట్యాల : అక్షర కలం (ప్రతినిధి)**

నల్గొండ జిల్లా చిట్యాల మున్సిపాలిటీ లో బీజేపీ ఆధ్వర్యంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలంటూ బిజెపి ఆధ్వర్యంలో చిట్యాల మున్సిపల్ కమిషనర్ కు గురువారం రోజున వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా బిజెపి పట్టణ అధ్యక్షుడు గుండాల నరేష్ గౌడ్ మాట్లాడుతూ చిట్యాల లో అన్ని వార్డుల్లో సిసి రోడ్లు డ్రైనేజీ లైటింగ్ వ్యవస్థని వెంటనే ఏర్పాటు చేయాలి అని , భువనగిరి రోడ్డు ని నాలుగు లైన్లుగా విస్తరణ చేపట్టి డివైడర్ ని ఏర్పాటు చేయాలన్నారు. అదేవిధంగా శివనేనిగూడెంలో మరియు పోతరాజు కుంటలో ఏర్పాటుచేసిన తాత్కాలితో డంపింగ్ యార్డ్ ను వెంటనే తొలగించి నూతన డంపింగ్ యార్డ్ ను ప్రజలకు ఇబ్బంది లేని ప్రదేశంలో ఏర్పాటు చేసి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని అమృత స్కీం 2.0 నరేంద్ర మోడీ కేంద్ర ప్రభుత్వం చిట్యాల పట్టణ కేంద్రానికి 12 కోట్ల 50 లక్షల రూపాయలతో వాటర్ ట్యాంకులు పైప్ లైన్ కోసం మంజూరైన నిధులను విడుదల చేసి ప్రజల యొక్క మంచినీటి సమస్యని పరిష్కరించాలని అన్నారు. 9, 10 వార్డులలో రైస్ మిల్లుల ద్వారా నల్లటి బూడిద అక్కడ కాలనీ వాసు ఇళ్లల్లో రావడం వల్ల ప్రజలకు తీవ్రంగా ఇబ్బందులు పడి అనారోగ్య పాలవుతున్నారని ఈ సమస్యని వెంటనే పరిష్కరించాలి. చిట్యాల మున్సిపల్ కేంద్రంలో అర్హులైన అయినా పేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు కేటాయించాలని, పూర్తి అయినా డబులు బెడ్ రూమ్ ఇల్లు వేంటనే పేదలకు పంపిణీ చేయాలన్నారు. చిట్యాల పట్టణ కేంద్రానికి ప్రత్యేక సబ్ స్టేషన్ ఏర్పాటు చేసి నిరంతరం కరెంట్ వచ్చే విందగా కృషి చేయాలి అని , కేంద్రం రాష్ట్ర ప్రభుత్వాలు అందజేస్తున్న సంక్షేమ కార్యక్రమాలన్నీ లబ్ధిదారులకు అందే విధంగా కృషి చేయాలని వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి మాస శ్రీనివాస్ బిజెపి సీనియర్ నాయకులు చికిల%శీ% మెట్ల అశోక్ కన్నెబోయిన మహలింగం యాదవ్ పల్లె వెంకన్న గౌడ్ గంజి గోవర్ధన్ దామ రోజు నాగరాజు కన్నబోయిన మురళి తదితరులు పాల్గొన్నారు.

# రైతుల యూరియా కష్టాలు తీర్చాలంటూ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ధర్నా



**చిట్యాల : అక్షర కలం (ప్రతినిధి)**

చిట్యాల మండలంలో యూరియా కొరత తో ఇబ్బందులు పడుతున్న రైతన్నల సమస్యలను గుర్తించి వారికి తక్షణం యూరియా సరఫరా చేయాలంటూ నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా గురువారం నాడు చిట్యాల మండల కేంద్రంలో ఉన్న తహసిల్దార్ కార్యాలయం ఎదుట మండలలోని బి ఆర్ ఎస్ కార్యకర్తలతో రైతులతో కలిసి పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం డిప్యూటీ తహసిల్దార్ విజయలక్ష్మి కి రైతన్నల సమస్యలపై చిరుమర్తి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ నిర్లక్ష్యం వలన ఆరుగాలం కష్టపడే రైతన్నలు వ్యవసాయ కార్యాలయాల ముందు క్యూ లైన్ లో పడిగాపులు పడవలసిన పరిస్థితి వచ్చిందని విమర్శించారు ప్రభుత్వం అధికారులు యూరియా విషయంలో విఫలమయ్యారని , రైతులు కష్టాలు పడుతుంటే స్పందించకపోవడం దురదృష్టకరమని, రైతులు అప్పుల పాలు అయ్యే పరిస్థితి వచ్చిందని ప్రతి ఎన్నికలలో కాళేశ్వరం ప్రాజెక్టు పేరు చెప్పి ప్రజలను మోసగిస్తున్నారని ఆరోపించారు. కెసిఆర్ నాయకత్వంలో రాష్ట్రంలోని రైతన్నలు ఎరువుల కోసం ఎదురు చూడలేదని అన్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని బిఆర్ఎస్ కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# సిద్ధివినాయక అసోసియేషన్ ఆధ్వర్యంలో గణపతికి పూజలు





**కుత్బుల్లాపూర్, అక్షరకలం, ఆగష్టు 04:**

నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని రాజీవ్ గృహకల్ప కాలనీలో గురువారం సెవెన్ హిల్స్ సిద్ధివినాయక వెల్ఫేర్ అసోసియేషన్, బీఆర్ఎస్ పార్టీ 31వ డివిజన్ అధ్యక్షులు తోట భిక్షపతి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుడి మండపం వద్ద తొమ్మిదవ రోజు గణనాధుడికి ప్రత్యేక పూజలు, అన్నదానం కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నిజాంపేట్ మాజీ డిప్యూటీ మేయర్ శనిగల ధన్‌రాజ్ యాదవ్, ఎన్ఎంసీ బీఆర్ఎస్ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, ఎన్ఎంసీ ఆర్గనైజింగ్ సెక్రటరీ సాంబశివారెడ్డిలు ముఖ్య అతిథులుగా విచ్చేసి పూజల్లో పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం తోట భిక్షపతి ఆధ్వర్యంలో జరిగిన అన్నదానం కార్యక్రమంలో ఆయన కుటుంబ సభ్యులతో కలిసి భక్తులకు అన్నప్రసాదం వితరణ చేశారు. భిక్షపతి మాట్లాడుతూ ప్రతీ సంవత్సరం వినాయక చవితి వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహిస్తామని, విఘ్నేశ్వరుడి కరుణ కటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎంసీ బీఆర్ఎస్ మహిళా నాయకురాలు, కంటెస్టెడ్ కార్పొరేటర్ నర్మద యాదవ్, 8వ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మధు, రమణతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల్లో అవగాహన పెంపొందించాలి...

## - మెదక్ భరోసా కేంద్రం అవగాహన కార్యక్రమం...





**నర్సాపూర్, సెప్టెంబర్ 04( అక్షర కలం):-**

మెదక్ భరోసా కేంద్రం ఆధ్వర్యంలో టీజీడబ్ల్యూఆర్ జూనియర్ కాలేజీలో విద్యార్థులకు గురువారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ . మహేందర్ , భరోసా లీగల్ అడ్వైజర్ అడ్వకేట్ స్వేత, కౌన్సిలర్ సౌమ్య, కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు పాల్గొన్నారు. విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెంపొందించేందుకు ప్రత్యేక కౌన్సెలింగ్ పద్ధతులను ప్రదర్శించారు. ఫిల్లిస్ క్రిస్టల్ మెథడ్ ద్వారా మానసిక శాంతి, అవగాహన పెరుగుతుందని వివరించారు. మేపోల్ యాక్టివిటీ ద్వారా ప్రతికూల ఆలోచనలు తగ్గుతాయని, బీచ్ బాల్ థెరపీతో భయం, అసురక్షిత భావాలు తొలగుతాయని తెలియజేశారు. అలాగే గోల్డెన్ సర్కిల్ మరియు స్టార్ థెరపీల ద్వారా విద్యార్థులు ధైర్యంగా ముందుకు సాగగలరని వివరించారు. ఈ పద్ధతులను విద్యార్థులు ప్రతిరోజూ సాధన చేయగలిగేలా పీటీ టీచర్‌కు ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. అదనంగా విద్యార్థులకు చట్టపరమైన అంశాలపై అవగాహన కల్పించారు. భరోసా సేవలు, బాలికల భద్రత, పోక్సో చట్టం, చైల్డ్ మ్యారేజ్ చట్టం పరిణామాలు, స్వీయరక్షణ పద్ధతులు, విద్య ప్రాముఖ్యత, లక్ష్య నిర్ధారణ, సానుకూల ప్రవర్తన, గుడ్ టచ్ %–% బ్యాడ్ టచ్ గుర్తించడం, సోషల్ మీడియా వినియోగం, హెల్ప్‌లైన్ నంబర్లు, టి-సేఫ్ యాప్ గురించి విద్యార్థులకు వివరించారు. వాస్తవ సంఘటనల ఆధారంగా కేస్ స్టడీస్ కూడా ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు చురుకుగా పాల్గొన్నారు. యువతకు చట్టపరమైన అవగాహన, భద్రతా చర్యలు, మానసిక ఆరోగ్య పద్ధతులపై అవగాహన కల్పించడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని నిర్వాహకులు తెలిపారు.

# గణేష్ నిమజ్జన శోభ యాత్ర ప్రశాంత వాతావరణములో నిర్వహించుకోవాలి

**కెమెరాలతో శోభాయాత్ర నిరంతర పర్యవేక్షణ**

**1500 మంది పోలీసు సిబ్బందితో శోభాయాత్ర, నిమర్జనం కు పటిష్ఠ బందోబస్తు**

**నిమజ్జన ప్రాంతాల్లో బారి క్రేన్లు గజ ఈతగాళ్ల ఏర్పాట్లు**

**దూర ప్రాంతాలకు వెళ్లకుండా స్థానికంగా చెరువులు, కుంటల లలో నిమర్జనం చేసుకోవడం మంచిది. ౹ ప్రమాదాలకు దూరంగా ఉండాలి.**

**ఎత్తైన విగ్రహాల తీసుకెళ్లే వారు మార్గం మధ్యంలో విద్యుత్ తీగలు గమనించాలి.**

**కె.నరసింహ ఐపిఎస్, ఎస్పి సూర్యాపేట జిల్లా.**

**సూర్యాపేట,సెప్టెంబర్, 4 అక్షర కలం :**

గణేష్ నవరాత్రులు పూర్తి చేసుకుని జిల్లా వ్యాప్తంగా శుక్రవారం రోజున నిర్వహించే గణేష్ నిమజ్జన శోభాయాత్ర ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని శాఖల సమన్వయంతో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జిల్లా పోలీస్ యంత్రాంగం అన్ని రకాల ముందస్తు భద్రతా ఏర్పాటు చర్యలు తీసుకుందని జిల్లా ఎస్పి నరసింహ ఐపిఎస్ గారు తెలిపారు. గణేష్ శోభాయాత్ర, నిమర్జనం ప్రక్రియను జిల్లా పోలీసు కార్యాలయం నందునేర్పటు చేసిన కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా నిరంతర పర్యవేక్షణ ఉంటుంది అన్నారు. ప్పటికే జిల్లాలోని అన్ని గణేష్ విగ్రహాలు, మండపాలకు జియో ట్యాగింగ్ చేసి తమకు కేటాయించిన నంబర్లతో శోభాయాత్ర ప్రశాంత వాతావరణంలో జరిగేలా చర్యలు తీసుకోనున్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలో సద్దల చెరువులో నిమార్జనానికి అన్ని ఏర్పాట్లు చేశాం అన్నారు. నిమజ్జనం కొరకు వినాయక విగ్రహాలను మండపాల నుంచి వీలైనంత త్వరగా బయలుదేరి పోలీసువారికి సహకరించగలరు అని ఉత్సవ కమిటీలను ఎస్పీ గారు కోరినారు. జిల్లా వ్యాప్తంగా 3250 విగ్రహాలు అనుమతి ఇచ్చాము అని తెలిపినారు. గ్రామాల్లో ఏర్పాటు చేసిన ఉత్సవ కమిటీలు నిమర్జనం కోసం దూర ప్రాంతాలకు వెళ్లకుండా స్థానికంగా చెరువులు, కుంటల లలో నిమర్జనం చేసుకోవడం మంచిది. ప్రమాదాలకు దూరంగా ఉండాలి. ఎత్తైన విగ్రహాల తీసుకెళ్లే వారు మార్గం మధ్యంలో విద్యుత్ తీగలు గమనించాలి. ఉత్సవాలు సోదరభావంతో అందరూ కలిసిమెలిసి జరుపుకోవాలి అని కోరినారు. మార్గం మధ్యలో, నిమర్జనం కేంద్రాల వద్ద హెల్ప్ లైన్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగినది. నిమర్జనం కేంద్రాల వద్ద సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకున్నాం, పెద్ద క్రేన్ లు అందుబాటులో ఉంచాం, లైటింగ్ ఏర్పాటు చేశాం అన్నారు. యువత ఆదర్శంగా ఉండాలి. ఎవ్వరూ గొడవలు పెట్టుకోవద్దు. వరుసగా రెండు పెద్ద పండుగలు, ఉత్సవాలు గణేష్ నిమర్జనం, మిలాద్ ఉన్ నభీ పండుగ ఉన్నందున ప్రజలందరూ మత సామరస్యంతో, సోదరభావంతో కలిసిమేసిలి ఉత్సవాలు జరుపుకోవాలి. శోభాయాత్ర సమయంలో మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తించకూడదు, శోభాయాత్ర వాహనాలు నడిపే వాహనదారులు జాగ్రత్తగా ఉండాలి. నిమర్జనం వెళ్లే వాహనాలు త్వరగా వెళ్ళాలి అని కోరారు. పిల్లలు, మహిళలు, వృద్దులు, ఈతరాని వారు నిమర్జనం ప్రదేశంలో దూరంగా ఉండాలి.

### నిమజ్జన భద్రత కోసం 1500 మంది సిబ్బంది

గణేష్ నిమజ్జన శోభాయాత్ర సందర్భంగా జిల్లా పోలీసు శాఖ బారీ భద్రతను ఏర్పాటు చేసింది. ఆడిషనల్ ఎస్పీ లు, ముగ్గురు డీఎస్పీలు, 11 మంది సీఐలు, 60 మంది ఎస్సైలు, ఏఎస్ఐలు, కానిస్టేబుళ్లు, మహిళ కానిస్టేబుల్స్, హోంగార్డులు, బాంబ్ స్క్వాడ్,డాగ్ స్క్వాడ్, ఏ.ర్ సిబ్బంది, హోంగార్డ్స్, స్పెషల్ పార్టీ తో కలిపి మొత్తం 1500 బందోబస్తు విధులు నిర్వహించనున్నారు.

### సిసిటివి కెమెరాలు, వీడియోగ్రఫీ, ఫోటోగ్రఫీ తో పర్యవేక్షణ లో శోభ యాత్ర

జిల్లాలోని పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రధాన రహదారులు, పట్టణాల్లో గణేష్ నిమజ్జన శోభయాత్రను 24/7 జిల్లా పోలీసు కార్యాలయం కమాండ్ కంట్రోల్ పర్యవేక్షిస్తుంది. జిల్లావ్యాప్తంగా పోలీస్ శాఖ తరపున నేను సైతం, కమ్యూనిటీ పోలీసింగ్ ద్వారా మా ప్రాజెక్టు కింద ఏర్పాటు చేసిన సీసీటీవీ కెమెరాలను ద్వారా పర్యవేక్షణ ఉంటుంది అన్నారు. అలాగే ఉత్సవాన్ని వీడియోగ్రఫీ, ఫోటోగ్రఫీ చేస్తున్నాము అన్నారు.

### నిమజ్జన ప్రాంతాల్లో ఏర్పాట్లు పూర్తి .


జిల్లాలోని ప్రధాన నిమజ్జన ప్రాంతాలైన సూర్యాపేట పట్టణంలోని సద్దుల చెర్వు, మూసి రివర్ రత్నాపురం వద్ద, కోదాడ పెద్ద చెరువు వద్ద, మట్టపల్లి బ్రిడ్జి వద్ద, పాలకవీడు మండలం కృష్ణానది మహంకాళిగూడెం వద్ద, నేరేడుచర్ల పరిది చిల్లేపల్లి బ్రిడ్జి వద్ద పోలీసు శాఖ భారీ బందోబస్తు ఏర్పాటు చేసి, పోలీసు పికెట్లు ఫ్లడ్ లైట్లు, అవసరమైన బారి క్రేన్లు , ఏర్పాటు చేశామని,నిమజ్జనం జరిగే ప్రాంతాల్లో గజ ఈతగాళ్లను అందుబాటులో ఉన్నారు. ఎక్కడా ఎలాంటి సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవడంతో పాటు జిల్లాలో ఏ ప్రాంతానికి వెళ్లినా ఐదు నుంచి పది నిమిషాల వ్యవధిలో పెట్రో వాహనాలు, బ్లూకోట్స్, సంబంధిత పోలీసు అధికారులు అప్రమత్తమయ్యేలా ఆన్‌లైన్ విధానంలో భద్రతను పర్యవేక్షిస్తున్నారు.

### ముఖ్య మత్తనాల్లో ట్రాఫిక్ అంతరాయం కలగకుండా చర్యలు

నిమజ్జనం రోజున జిల్లా కేంద్రంలోని ప్రజలకు,వాహనదారులకు శోభ యాత్ర సందర్భంగా ట్రాఫిక్ అంతరాయం కలగకుండా శోభయాత్ర జరిగే మార్గంలో ట్రాఫిక్ అంతరాయం ఏర్పడకుండా చర్యలు తీసుకున్నాం. వినాయక ఉత్సవ కమిటీ నిర్వాహకులు శోభయాత్ర వాహనాలను ఒక క్రమపద్ధతిలో, ఒక వరుసలో వెళ్లేలా చూడాలి, పోలీసు వారికి సహకరించాలి.

# జిఎస్టీ సంస్కరణలతో పేదలకు ఊరట

## దేశవ్యాప్తంగా ప్రజల్లో హర్షాతిరేకాలు మీడియాతో బిజెపి అధ్యక్షుడు మాధవ్



**మచిలీపట్నం**

నరేంద్ర మోదీ ప్రభుత్వం జీఎస్టీని సులభతరం చేస్తూ.. పేద, మధ్య తరగతి ప్రజలకు ఊరట కలిగించే నిర్ణయాలు తీసుకోవడంతో దేశవ్యాప్తంగా ప్రజల్లో హర్షం వ్యక్తమవుతుందని ఏపీ బీజేపీ అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ తెలిపారు. గురువారం కృష్ణా జిల్లా మచిలీపట్నంలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. నరేంద్ర మోదీ ప్రభుత్వం ఎల్లప్పుడూ పేదల సంక్షేమమే ధ్యేయంగా తీసుకుని ముందుకెళుతుందన్నారు. తాజాగా జీఎస్టీ తగ్గింపు నిర్ణయం వల్ల ప్రతీ పేద, మధ్య తరగతి కుటుంబానికి నేరుగా లాభం చేకూరబోతోందన్నారు. దీని వల్ల చిరు వ్యాపారులు, రైతులకు ఎంతో ఊరట లభించనుందని చెప్పారు. బందరులో తొలి జనసంఘ్ సమావేశం జరిగిందని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. మచిలీపట్నం బిజేపీ బలంగా ఉన్న ప్రాంతమని.. అందువల్ల మనం శక్తి ప్రదర్శించే సమయం ఆసన్నమైందన్నారు. విదేశీ కూల్ డ్రింక్స్ బహిష్కరించి.. బందరు బాదం మిల్క్ తాగాలంటూ ప్రజలకు ఈ సందర్భంగా ఆయన పిలుపు నిచ్చారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పుట్టిన రోజు సందర్భంగా స్వదేశీ ఉద్యమం చేయడానికి సిద్ధంగా ఉండాలంటూ ప్రజలను ఆయన అప్రమత్తం చేశారు. కూటమి ప్రభుత్వం మత్స్యకారులను ఆదుకుంటు-ందని.. ఆందోళ చెందవద్దంటూ వారికి ఆయన హామీ ఇచ్చారు. అలాగే మచిలీపట్నం రోల్డ్ గోల్డ్ వస్తువుల మార్కెటింగ్‌కు ఈ ప్రభుత్వం అన్ని విధాల సహకరిస్తుందన్నారు. అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి రాజమండ్రిలో మాట్లాడుతూ..జీఎస్టీ తగ్గించటం వల్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై రూ. 48 వేల కోట్ల బారం పడుతుందన్నారు. యూరియా సరఫరాపై వైసీపీ దుష్ప్రచారం చేస్తుందని మండిపడ్డారు. యూరియా విషయంలో రైతులకు ఇబ్బందులు ఉంటే తాము వెంటనే స్పందిస్తామని స్పష్టం చేశారు. యూరియా అంశంలో వైసీపీ నేతలు దోపిడీ దొంగల్లా వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తనను కలిసేందుకు వీఐపీ పాసులు జారీ చేసే దుస్థితికి ఆ పార్టీ అధినేత వైఎస్ జగన్ దిగజారారంటూ వ్యంగ్యంగా అన్నారు. ప్రదాని మోదీ తల్లిపై కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ మాట్లాడటం దురదృష్టకరమని ఆయన అభిప్రాయపడ్డారు.

అక్షరకలం
తెలుగు దినపత్రిక








# ప్రపంచానికి కెన్యా ప్రకృతి దృశ్యాలు


## రాజమౌళి సినిమాపై

## ఆ దేశ మంత్రి వ్యాఖ్య



మహేశ్‌బాబు హీరోగా రాజమౌళి తెరకెక్కిస్తున్న చిత్రం 'ఎస్‌ఎస్‌ఎంబి29' (వర్కింగ్ –టైటిల్). భారీ బడ్జెట్‌తో ఈ సినిమా రూపొందుతున్న సంగతి తెలిసిందే. అదే స్థాయిలో విడుదల చేసేందుకు రాజమౌళి ప్లాన్ చేశారు. కెన్యాలో షూటింగ్ చేస్తున్న సందర్భంగా.. ఆ దేశ మంత్రి ముసాలియా ముదావాదిని మూవీ టీమ్ మర్యాదపూర్వకంగా కలిసింది. భేటీ అనంతరం ముఖ్యాంశాలను సోషల్ మీడియాలో అక్కడి మంత్రి పోస్టు చేశారు. రెండు దశాబ్దాలుగా రాజమౌళి సినీ ఇండస్ట్రీలో కొనసాగుతున్నారు. చాలా శక్తిమంతమైన కథనాలను, విజువల్స్‌ను, లోతైన సాంస్కృతిని ప్రపంచానికి చాటిచెప్పడంలో ఆయన ఎంతో ప్రసిద్ధి చెందారు. తూర్పు ఆఫ్రికా అంతటా పర్యటించిన అనంతరం 120 మందితో కూడిన రాజమౌళి టీమ్ కెన్యాను ఎంచుకుంది. మసాయి మరా మైదానాల నుంచి మొదలు సుందరమైన నైవాషా, ఐకానిక్ అంబోసెలి వంటి ప్రాంతాలు ఆసియాలోనే అతిపెద్ద చలనచిత్రంగా తెరకెక్కుతున్న మూవీలో భాగం కాబోతున్నాయి. 120 దేశాల్లో ఈ మూవీని విడుదల చేసేందుకు చిత్రబృందం ప్లాన్ చేస్తోంది. ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా 100 కోట్ల మందికిపైనే చేరువయ్యే అవకాశం ఉంది. కెన్యాలో షూటింగ్ చేయడం ఒకమైలురాయిగా నిలిచిపోతుంది. ప్రపంచ వేదికపై మా దేశ అందాలను, ఆతిథ్యాన్ని, సుందర దృశ్యాలను చూపడంలో ఈ సినిమా శక్తిమంతంగా పనిచేయనుంది. ఎస్‌ఎస్‌ఎంబీ 29 చిత్రంతో కెన్యా తన చరిత్రను ప్రపంచంతో పంచుకోవడానికి సిద్ధంగా ఉంది. ఈ విషయంలో గర్వంగా ఉంది అని ముసాలియా ముదావాది పేర్కొన్నారు. అమెజాన్ అడవుల నేపథ్యంలో సాగే ఈ కథలో పలువురు విదేశీ నటులు కనిపించనున్నారు. భారతీయ భాషలతో పాటు–, విదేశీ భాషల్లోనూ దీనిని అనువదించనున్నట్లు– ఇప్పటికే వార్తలు వచ్చిన విషయం తెలిసిందే. భారతీయ చిత్ర పరిశ్రమలో ఇప్పటివరకూ చూడని సరికొత్త ప్రపంచాన్ని రాజమౌళి ఈ చిత్రంతో ఆవిష్కరించనున్నారని రచయిత విజయేంద్రప్రసాద్ గతంలో ఓ ఇంటర్వ్యూలో తెలిపారు.






# మళ్లీ నటించాలనే ఉంది

గోవా బ్యూటీ- ఇలియానా గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. దేవదాసు సినిమాతో తెలుగు తెరకు పరిచయమైన ఈ నటి ఆ తర్వాత రాఖీ, పోకిరి, జల్సా వంటి సూపర్‌హిట్‌లను అందుకోవడమే కాకుండా స్టార్ నటిగా గుర్తింపు తెచ్చుకుంది. ఒకప్పుడు స్టార్ నటిగా రూల్ చేసిన ఈ భామ ప్రస్తుతం సినిమాలు మానేసి ఫ్యామిలీతో సమయం గడుపుతున్న విషయం తెలిసిందే. 2023లో మైఖేల్ డోలన్ అనే వ్యక్తిని వివాహం చేసుకున్న ఇలియానా ఇద్దరు బిడ్డలకు జన్మనిచ్చింది. అయితే గత కొన్ని రోజులుగా ఫ్యామిలీతోనే గడుపుతున్న ఈ భామ.. తాజాగా మళ్లీ సినిమాలు చేయబోతున్నట్లు ప్రకటించింది. ప్రస్తుతం తాను తన ఇద్దరు కొడుకుల సంరక్షణలో బిజీగా ఉన్నానని, అందుకే సినిమాలకు విరామం తీసుకున్నానని ఇలియానా చెప్పింది. అలాగే అభిమానులు నన్ను ఎంతగా మిస్ అవుతున్నారో నాకు తెలుసు. నటన అంటే నాకెంతో ఇష్టం. తెరపై కనిపించడం, విభిన్నమైన పాత్రలు పోషించడం, సెట్‌లో ఉండే సందడి... ఇవన్నీ నాకు చాలా ఇష్టం.



# సుదీప్....మార్క్ సినిమా టైటిల్ గ్లింప్స్ విడుదల

కన్నడ స్టార్ హీరో కిచ్చా సుదీప్ నటిస్తున్న 47వ చిత్రానికి 'మార్క్' టైటిల్ ఖరారు చేశారు. సినిమా –టైటిల్ గ్లింప్స్ రిలీజ్ చేశారు. 'మార్క్' చిత్రాన్ని టీజీ త్యాగరాజన్ సమర్పణలో సత్యజ్యోతి ఫిలింస్, కిచ్చా క్రియేషన్స్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. సెంథిల్, త్యాగరాజన్, అర్జున్ త్యాగరాజన్ నిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు. భారీ యాక్షన్ డ్రామా కథతో దర్శకుడు విజయ్ కార్తికేయా ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. 'మార్క్' సినిమా ఈ క్రిస్మస్ పండగకు పాన్ ఇండియా స్థాయిలో గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. మార్క్' సినిమా –టైటిల్ గ్లింప్స్ పవర్ ఫుల్ గా ఉండి ఆకట్టుకుంటోంది. మ్యాడ్, ఆటిట్యూడ్, రూత్ లెస్, కింగ్...అంటూ మార్క్ పేరులోని అక్షరాలకు డెఫనేషన్ ఇచ్చారు. ఈ గ్లింప్స్ లో అజయ్ మార్కండేయ పాత్రలో కిచ్చా సుదీప్ ను ఇం–టె–న్స్ లుక్ లో పరిచయం చేశారు.



# గ్యాంగ్‌స్టర్ నేపథ్యంలో నిశాంచి

బాలీవుడ్ దర్శకుడు అనురాగ్ కశ్యప్ దర్శకత్వంలో రాబోతున్న తాజా చిత్రం 'నిశాంఛి' జార్ పిక్చర్స్ బ్యానర్‌పై అజయ్ రాయ్, రంజన్ సింగ్ నిర్మిస్తున్నారు. ఈ సినిమాతో ఆయిశ్వర్య్ థాకరే హీరోగా బాలీవుడ్‌కి పరిచయం అవుతుండగా, వేదిక పింటో, మోనికా పన్వార్, మహమ్మద్ జీషన్ అయ్యూబ్ , కుముద్ మిశ్రా(ఔషపష ఃఠసశ) కీలక పాత్రల్లో నటించారు. ఈ సినిమా సెప్టెంబర్ 19న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సందర్భంగా మూవీ నుంచి –ట్రైలర్‌ను విడుదల చేసింది చిత్రయూనిట్. గ్యాంగ్‌స్టర్ కథాంశంతో రాబోతున్న ఈ సినిమా –ట్రైలర్ ప్రస్తుతం ఆకట్టుకుంటుంది.

# గణేష్ నిమజ్జన శోభాయాత్రకు పటిష్ఠ బందోబస్తుతో సర్వం సిద్ధం.

ఊరేగింపులో డి.జె. లకు అనుమతిలేదు .

పట్టణ కేంద్రంలో ట్రాఫిక్ అంతరాయం కలగకుండా ఆంక్షలు

జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్.





నల్లగొండ, సెప్టెంబర్ 4 (అక్షర కలం)

రేపు జిల్లా వ్యాప్తంగా వినాయకుల నిమర్జనాలు జరగనున్న నేపథ్యంలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా సుమారు 950 మంది పోలీసులతో పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పీ గారు తెలిపారు. గణేష్ శోభాయాత్ర సందర్భంగా 1 టౌన్ పట్టణ కేంద్రంలో స్టార్ పంక్షన్ హాల్ లో సిబ్బందికి ఏర్పాటు బ్రీఫింగ్ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ గారు మాట్లాడుతూ రేపు శోభ యాత్ర సమయంలో భక్తులు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిర్దేశించిన ప్రదేశంలో ఉంటూ విధులు నిర్వర్తించాలని తెలిపారు. శోభ యాత్ర వెళ్ళే మార్గంలో ట్రాఫిక్ కు అంతరాయం కలగకుండా ట్రాఫిక్ డైవర్షన్ చేస్తూ అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. శోభ యాత్ర సమయంలో మజీద్లు,దర్గాలలు, చర్చీల వద్ద ఎలాంటి అసౌకర్యం కలగకుండా పకడ్బందిగా విధులు నిర్వర్తించాలని తెలిపారు. నిమర్జనం జరిగే ప్రదేశాలు చెరువులు, కుంటల వద్ద నీళ్ళలోనికి దిగకుండా చూడాలని తెలిపారు. అనుకోని సంఘటనలు ఎదురైనప్పుడు బ్లూ కోల్ట్స్,పెట్రో కార్ విధుల్లో ఉన్న సిబ్బంది తక్షణం స్పందించాలని పలు చూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా గణేష్ ఉత్సవ కమిటీ, మండప నిర్వాహకులు పోలీసు వారితో సహకరించవలసిందిగా ఎస్పీ గారు సూచించారు. గణనాథుని శోభాయాత్ర, నిమజ్జన సమయంలో ఊరేగింపులో డి.జె. లకు అనుమతిలేదు. ఎవరైనా నిబంధనలు ఉల్లంఘించి డి.జె.లు వినియోగిస్తే, అట్టి డి.జె. లను సీజ్ చేయడంతో పాటు, సంభందిత నిర్వాహకులపై కేసులు నమోదు చేయడం జరుగుతుంది. ఎలాంటి వదంతులను నమ్మకూడదు, ఏదైనా సమాచారం తెలిసినా, అసత్య ప్రచారాలు చేసినా అలాంటి వ్యక్తుల వివరాలను డయల్ 100 ద్వారా లేదా సంబంధిత పోలీస్ స్టేషన్ లో సమాచారం ఇవ్వాలని తెలిపారు.

# స్కూల్ ఆఫ్ ఆక్స్ఫర్డ్ లో ఘనంగా గురుపూజోత్సవ వేడుకలు ...




అక్షరకలం /ప్రతినిధి :



నాగార్జునసాగర్ నందికొండ మున్సిపాలిటీ హిల్ కాలనీ మెయిన్ బజార్ లోని స్కూల్ ఆఫ్ ఆక్స్ఫర్డ్ లో గురుపూజోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా గురువులందరినీ విద్యార్థులు సన్మానించారు, స్కూల్ ప్రిన్సిపాల్ ఏ శివకుమార్ మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దే అరుదైన గౌరవం గురువులకే దక్కుతుందని అన్నారు, ఉపాధ్యాయ వృత్తిలో ఉండి విద్యార్థుల మధ్యనే అధిక సమయం గడిపిన మహోన్నత వ్యక్తి సర్వేపల్లి రాధాకృష్ణ అని ఎదుటి వారికి బోధించడం వల్ల తన విజ్ఞానం కూడా అభివృద్ధి చెందుతున్న గాని బాగా నమ్మిన వ్యక్తి అని ఆయనను కొనియాడారు, విద్యాబుద్ధులు నేర్పి మన ఎదుగుదలకు తోడ్పడే గురువులకు మనం ఎంత ఇచ్చినా రుణం తీర్చుకోలేమని, ప్రయోజకులమై ఉన్నత స్థానాలు అధిరోహించడమే అసలైన గురుదక్షిణ అని అన్నారు. కరస్పాండెంట్ నకులరావు మాట్లాడుతూ పిల్లల భవితవ్యాన్ని తీర్చిదిద్దడంలో తల్లిదండ్రుల తర్వాత స్థానం గురువుదేనని, దేశ భవిష్యత్తు తరగతి గదుల్లోనే పురుడుపోసుకుంటుందని, ఉపాధ్యాయులు సైతం సర్వేపల్లి ని ఆదర్శంగా తీసుకొని విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలని అన్నారు. విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఏ శివకుమార్, కరస్పాండెంట్ నకులరావు, పాఠశాల ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇండియన్ ప్రిన్సెస్ స్కూల్ లో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

నాగార్జునసాగర్, అక్షర కలం/ ప్రతినిధి :

నాగార్జునసాగర్ హిల్ కాలనీలోని ఇండియన్ ప్రిన్సెస్ స్కూల్ లో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఆనందోత్సాహాల మధ్య ఘనంగా జరిగాయి. విద్యార్థులు ఉపాధ్యాయుల వేషధారణలో సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. ఈ సందర్భంగా ఇండియన్ ప్రిన్సెస్ స్కూల్ ప్రిన్సిపాల్ జ్వానీస్ మాట్లాడుతూ డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతిని పురస్కరించుకుని ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు నిర్వహిస్తారని, డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ ఒక గొప్ప ఉపాధ్యాయుడు తత్వవేత్త భారతీయ సంస్కృతిని ప్రపంచానికి చాటిన మేధావి అని అన్నారు,




కరస్పాండెంట్ హృదయరాజ్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు సమాజానికి మార్గదర్శకులని, విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే శక్తి కేవలం ఉపాధ్యాయులకు మాత్రమే ఉంటుందని, ఉపాధ్యాయులు సైతం సర్వేపల్లి రాధాకృష్ణన్ ఆదర్శంగా తీసుకొని విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలని అన్నారు. సాంస్కృతిక క్రీడా పోటీలలో గెలుపొందిన ఉపాధ్యాయులను సన్మానించి బహుమతుల ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ జ్వానీస్, కరస్పాండెంట్ హృదయరాజ్, హేమలత, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# " టి ఆర్ ఆర్" ఆర్తో యాక్సిడెంట్ కేర్ యూనిట్లో గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఘనంగా డాక్టర్ లక్ష్మణ్ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం..

అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:

ఖమ్మం నగరంలో గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా "టి ఆర్ ఆర్ ఆర్తో యాక్సిడెంట్ కేర్ లో" ఏర్పాటుచేసిన వినాయక మండపంలో డా.లక్ష్మణ్ భక్తుల సేవాయార్థం స్వామివారి అన్న ప్రసాదములు అందించే దిశగా అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు క్లింటన్, శేషగిరిరావు, శీలంశెట్టి రమాదేవి తోట గోవిందమ్మ ఎక్స్ కార్పోరేటర్ లు లితోటా రామారావు శీలంశెట్టి వీరభద్రం పాల్గొని భక్తులకు అన్న









ప్రసాదములు అందించారు. ఈ కార్యక్రమాలను ఉద్దేశించి వారు మాట్లాడుతూ హిందూ సంప్రదాయంలో ప్రతి ఇంట్లో జరిగే శుభకార్యంలో మొట్టమొదట వినాయకుడి పూజని చేసి జ్ఞానం, సంపద విజ్ఞానం వృత్తి చెందాలని భక్తులు వేడుకుంటారని అటువంటి మహిమగల దేవుడు విఘ్నేశ్వరుడని. వినాయక చవితి అంటే వయసుతో సంబంధం లేకుండా వాడవాడలా వినాయక మండపాలను ఏర్పాటు చేసి తొమ్మిది రోజుల నవరాత్రి ఉత్సవాలలో భక్తుల దైవదర్శన నిమిత్తం అనేక కార్యక్రమాలు కుంకుమ పూజ, సరస్వతీ పూజ అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తుంటారని ఇటువంటి కార్యక్రమాలతో గణేష్ నవరాత్రి ఉత్సవాలకు ప్రత్యేక శోభను తీసుకొస్తున్నాయన్నారు ఇటువంటి భక్తి పర్వమైన కార్యక్రమాన్ని నిర్వహించిన లి డాక్టర్ "తోట లక్ష్మణ్ ను" అభినందిస్తూ ఆ స్వామివారి కృపాకటాక్షములతో మనమంతా ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు ఉండాలని కోరారు. తదనంతరం "డాక్టర్ తోట లక్ష్మణ్" ఈ కార్యక్రమానికి విచ్చేసిన కార్పొరేటర్ లను శాలువాలతో సత్కరించారు. ఈ దైవభక్తి కార్యక్రమంలో పలు ఉత్సవ కమిటీ సభ్యులు చేతి కృష్ణ, వేల్పుల శీను, చింటూ, వంగాల వెంకట్, సంజీవరెడ్డి, నిరంజన్, రియాజ్, రామకృష్ణ, వెంకన్న, శ్రావణ్, బాబా, శివారెడ్డి, కిషన్ నాయక్, అజయ్ మరియు మహిళా కమిటీ సభ్యులు మరియు ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రపంచ పర్యాటక క్షేత్రంలో కోతులు, కుక్కల హల్చల్ ..

కుక్కలు, కోతుల నుండి రక్షించండి మహాప్రభో...

నాగార్జునసాగర్ లో కోతులు, కుక్కల దాడులతో బెంబేలెత్తుతున్న పర్యాటకులు, కాలనీవాసులు..

నాగార్జునసాగర్,అక్షర కలం/ ప్రతినిధి :





ప్రపంచ పర్యాటక క్షేత్రమైన నాగార్జునసాగర్ లో కోతులు, కుక్కలు దాడులతో అక్కడ నివసిస్తున్న ప్రజలు, పర్యాటకులు భయభ్రాంతులకు గురవుతున్నారు. నాగార్జునసాగర్ డ్యాం అందాలను చూడటానికి వచ్చిన పర్యాటకులకు కోతులు నుంచి చేదు అనుభవాలు ఎదురవుతున్నాయి. డ్యామ్ గేట్లు పరిసర ప్రాంతాలలో, బుద్ధవనం, విజయ విహార్ అతిథి గృహాల వద్ద కోతులు గుంపులుగా తిరుగుతూ పర్యాటకుల బ్యాగులు, చేతి సంచులు ఎత్తుకెళ్లి చిందరవందర చేస్తున్నాయి, ఎదురు తిరిగితే దాడులకు దిగుతున్నాయి. కృష్ణమ్మ పరవళ్ళు చూస్తూ ప్రకృతిని ఆస్వాదిద్దాం అనుకున్న పర్యాటకుల ఆశలు కోతుల భయంతో ఆవిరైపోతున్నాయి. నాగార్జునసాగర్ కాలనీలలో నివసిస్తున్న ప్రజల బాధలు వర్ణనాతీతం, ఇళ్లల్లో తలుపులు తీసి ఉంటే కోతులు లోపలికి ప్రవేశించి గిన్నెలు, తినుబండారాలు, కూరగాయలు ఎత్తుకు వెళ్తున్నాయి, కోతులకు భయపడి స్త్రీలు, పిల్లలు, వృద్ధులు ఒంటరిగా బయటకు వెళ్లలేని పరిస్థితి ఏర్పడింది, స్కూల్ పిల్లలు సైతం కోతులు మరియు కుక్కల దాడులకు గురైన సంఘటనలు కూడా ఉన్నాయి. కోతులు, కుక్కలను నివారించాలనీ స్కూల్ విద్యార్థులు సైతం ర్యాలీలు నిర్వహించి అధికారులకు వినతి పత్రాలు అందించిన ఫలితం శూన్యం. మున్సిపల్ అధికారులు కంటి తుడుపు చర్యగా కొన్ని కుక్కలను పట్టి తీసుకువెళ్లి చేతులు దులుపుకున్నారు. వీధి కుక్కలకు కొంతమంది మెడకు బెల్టులు వేయటం వలన కుక్కల్ని పట్టుకెళ్ళ లేకపోతున్నామని మెడకు బెల్టు వేసిన పెంపుడు కుక్కలను తీసుకువెళ్లకూడదన్న నియమంతో అధికారులు ఏమి చేయలేమని చేతులెత్తేస్తున్నారు, వీధి కుక్కలు ద్విచక్ర వాహనాల వెంటపడి ప్రమాదాలు జరిగిన సంఘటనలు చాలానే ఉన్నాయి. కుక్కల దాడిలో గాయపడిన చిన్నారి హారిక పరిస్థితి ఇప్పటికీ విషమంగానే ఉంది, ఇన్ని సంఘటనలు జరుగుతున్న అధికారులకు చీమకుట్టినట్లైనా లేకపోవడం గమనార్హం. వందమంది విద్యార్థులు వివిధ స్కూల్ ల నుంచి ర్యాలీగా వెళ్లి అటవీ శాఖ అధికారులకు వినతి పత్రం ఇచ్చిన కోతులను పట్టించే విషయమై అటవీ శాఖ అధికారుల నుంచి ఇప్పటికి వరకు ఎటువంటి స్పందన రాకపోవడం గమనార్హం, ఇప్పటికైనా అధికారులు తక్షణమే స్పందించి స్థానికులకు పర్యాటకులకు కోతులు కుక్కల నుంచి శాశ్వత పరిష్కారం చూపాలని కోరుతున్నారు.

# కొత్తగూడెం నియోజకవర్గంలో ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి విస్తృత పర్యటన

ఎమ్మెల్యే కూనంనేనితో కలిసి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు

కాంగ్రెస్ ప్రభుత్వంలో అభివృద్ధి, సంక్షేమ పాలన అందుతోంది: రామసహాయం

అక్షర కలం/ భద్రాద్రి కొత్తగూడెం:



కొత్తగూడెం: భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని కొత్తగూడెం నియోజకవర్గంలో ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి గురువారం విస్తృతంగా పర్యటించారు. స్థానిక శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావుతో కలిసి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. తొలుత సుజాతనగర్ లోని రైతు వేదికలో సుజాతనగర్, సింగభూపాలెం, గరీబ్ పేట, లక్ష్మీదేవి పల్లి గ్రామపంచాయతీల లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను పంపిణీ చేశారు. ఆ తర్వాత.. లక్ష్మీదేవి పల్లి లోని గ్రామ పంచాయతీ కార్యాలయ భవనంపై నిర్మించిన మీటింగ్ హాల్ ను ప్రారంభించారు. లక్ష్మీదేవి పల్లి మండలం లోని అనిశెట్టిపల్లిలో అంగన్వాడి భవనాన్ని, చుంచుపల్లి మండలం ధన్ బాద్ లో గ్రామపంచాయతీ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఇంకా..చుంచుపల్లి మండలం అంబేద్కర్ నగర్ లో గ్రామపంచాయతీ కార్యాలయాన్ని ప్రారంభించి, సిసి రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. చుంచుపల్లి మండలం రాంపూర్ లో గ్రామపంచాయతీ కార్యాలయం, విద్యానగర్ కాలనీ బైపాస్ మార్గంలో నర్సింగ్ హాస్టల్ భవనాన్ని ప్రారంభించారు. ఇంకా.. పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఎంపీ రఘురాం రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమానికి కృషి చేస్తోందని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. అన్ని ప్రాంతాల అభివృద్ధికి ప్రాధాన్యమిస్తున్నారని. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ప్రజా సంక్షేమాన్ని విస్మరించారని, కాంగ్రెస్ పాలనలో అభివృద్ధి, సంక్షేమం అందిస్తూ ముందుకు సాగుతున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు అధిఖ సంఖ్యలో పాల్గొన్నారు.



## "ఎర్రబోడులో" మహా అన్నదానం- గ్రామ పెద్దల ఆధ్వర్యంలో





**అక్షర కలం/ కారేపల్లి:**

కారేపల్లి మండలంలో ఎర్రబోడు గ్రామ పెద్దల, ప్రజల, ఆధ్వర్యంలో గణేష్ నవరాత్రుల ఉత్సవాలు సందర్భంగా మహా అన్నదాన కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించారు . సుమారుగా 800 మంది మంది భక్తులు పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని విజయవంతం చేశారని , ఈ తొమ్మిది రోజులు కూడా బొజ్జ గణపయ్య ఎంతో భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు అందుకున్నారని "ఎర్రబోడు" గణేష్ ఉత్సా కమిటీ పెద్దలు దమ్మాలపాటి ప్రభాకర్, అడపా పుల్లారావు, కాటేపల్లి నవీన్, కురసం సత్యనారాయణ, బోజడ్ల గోవిందరావు, పాకాల పాటి చంద్రయ్య, కడియాల రాజు, కడియాల సుధాకర్, వజ్జ రామారావు, కురసం శ్రీను, పాకాల పాటి సత్యనారాయణ, దమ్మాలపాటి ప్రసాద్ ,గాదె ఉపేందర్, పండగ కొండయ్య, పండగ రాంబాబు, దమ్మాలపాటి సీతయ్య, ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## నిర్ణీత సమయంలో అభివృద్ధి పనులు పూర్తి చేయాలి...... జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

**వ్యవసాయ మార్కెట్ పునఃనిర్మాణం సకాలంలో నాణ్యతతో పూర్తి చేయాలి**

**రైతులకు ఇబ్బందులు కలగకుండా అన్ని రకాల మౌళిక సదుపాయాలు కల్పించాలి**

**ఖమ్మం వ్యవసాయ మార్కెట్ పునఃనిర్మాణ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్**

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**

ఖమ్మం వ్యవసాయ మార్కెట్ ను మోడల్ మార్కెట్ గా చేపట్టిన పునఃనిర్మాణ అభివృద్ధి పనులు నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని, రైతులకు అవసరమైన వసతుల కల్పనపై దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ పునఃనిర్మాణం చేపట్టిన ఆధునిక నిర్మాణ పనులను అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య లతో కలిసి జిల్లా కలెక్టర్ పరిశీలించారు. కలెక్టర్ వ్యవసాయ మార్కెట్ పరిసరాలలో తిరుగుతూ పనుల పురోగతిని మార్కెట్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. పనులకు సంబంధించి మ్యాప్ లను పరిశీలించి, చేపట్టాల్సిన పనులపై పలు సూచనలు చేశారు. రైతుల కష్టాలను దృష్టిలో పెట్టుకొని వారికి కావాలసిన సౌకర్యాల ఏర్పాట్లలో ఏలాంటి రాజీ పడవద్దని కలెక్టర్ స్పష్టంగా ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ నిపుణుల కమిటీ సూచనల ప్రకారం చేసిన డిజైన్ ల ప్రకారం నిర్మాణం పక్కాగా జరగాలని, రైతులకు ఇబ్బందులు కలగవద్దని మంత్రివర్యులు నిధులు మంజూరు చేశారని, పనులు నాణ్యతతో సకాలంలో పూర్తయ్యేలా చూడాలని అన్నారు. రైతుల అవసరాలను గుర్తించి ప్రాధాన్యతతో పనులు పూర్తి చేయాలని, ఏజేన్సీ వారు అదనపు బృందాలు




ఏర్పాటుచేసుకొని, వ్యవసాయ సీజన్ లోగా పనులు పూర్తి చేయాలని అన్నారు. రైతుల వ్యవసాయ ఉత్పత్తుల ధరలు, వివరాలు తెలిపేలాగా ఎల్ఈడీ బోర్డులు, విశాలమైన పెద్ద పెద్ద షెడ్ లు, సరుకు నాణ్యత తెలిపే గ్రెడింగ్ యంత్రాలు, తేమశాతం నిర్ధారించే మిషన్లు, స్వచ్ఛమైన త్రాగునీటి కోసం ఆరు ప్రాంతాలలో ఆర్ఓ వాటర్ ప్లాంట్లు, నాలుగు టాయిలెట్ కాంపెక్స్ లు, రైతుల ఆరోగ్య సమస్యలకు హెల్త్ సెంటర్, ఇస్కాన్ సహకారంతో రుచికరమైన భోజన వసతులు ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి వివరించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ హనుమంతరావు, వైస్ చైర్మన్ రమేష్, జిల్లా మార్కెటింగ్ అధికారి ఎం.ఏ. అలీమ్, ఖమ్మం అర్బన్ మండల తహసీల్దారు సైదులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# బోధనాభ్యసన మేళా ద్వారా ప్రాథమిక స్థాయిలో బోధించడం సులభతరం







**జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవం**

**సూర్యాపేట, సెప్టెంబర్ 4 (అక్షర కలం ):**

గురువారం సూర్యాపేట మున్సిపాలిటీ పరిధిలో గల రాయినిగూడెం వద్ద వికాస్ కాలేజి ఆఫ్ ఎడ్యుకేషన్ లో ఏర్పాటు చేసిన 1 నుండి 5 తరగతుల వరకు సూర్యాపేట మండల స్థాయి బోధనాభ్యసన ప్రదర్శన ను కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇలాంటి ప్రదర్శన ఏర్పాటు చేయడం చాలా సంతోషకర విషయమని అన్నారు. ఉపాధ్యాయులు ఏర్పాటు చేసిన 213 స్టాల్స్ ను సందర్శించి ప్రతి స్టాల్ లో ప్రదర్శించిన బోధన పరికరాల ను గురించి కలెక్టర్ ఆసక్తిగా అడిగి తెలుసుకొని, సంబంధించిన ఉపాధ్యాయులను ఆయన ప్రశంసించి ఇవి తరగతి గదిలో విద్యార్థులకు అందుబాటులో ఉంచి అభ్యాసన ఫలితాలు పెంపొందించడానికి కృషి చేయాలని సూచించారు. కలెక్టర్ ప్రతి ఒక్కరినీ పేరుపేరునా పలకరిస్తూ అభినందించి ప్రోత్సాహించారు. ఈ అభ్యాసన ప్రదర్శనలో 8 ఉత్తమమైన వాటిని ఎంపిక చేసి రాష్ట్ర స్థాయిలో పోటీలు పంపడం జరుగుతుందని తెలిపారు. డి ఈ వో అశోక్, కోఆర్డినేటర్ జనార్ధన్, ఎంఈఓ లు సక్క నాయక్, రవి, లింగయ్య, షరీఫ్, ఉపాధ్యాయులు, అధికారులు తదితరులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

# మెరుగైన వనరుల ఏర్పాటుతో భావితరాలకు నాణ్యమైన విద్య.. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

**అత్యాధునిక వసతులతో సుమారు 25 ఎకరాలలో యంగ్ ఇండియా స్కూల్ నిర్మాణం**

**చదువుతో పాటు క్రీడలను ప్రోత్సహించేలా విద్యార్థులకు అవసరమైన సదుపాయాల కల్పన**

**మధిర నియోజకవర్గం బోనకల్ మండలం లక్ష్మీపురంలో చేపట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్**





**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**

పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు అంతర్జాతీయ ప్రమాణాలతో యంగ్ ఇండియా సమీకృత గురుకులాల నిర్మాణం ప్రభుత్వం చేపట్టిందని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. గురువారం మధిర నియోజకవర్గంలో జిల్లా కలెక్టర్ పర్యటించారు. బోనకల్ మండలం లక్ష్మీపురంలో చేపట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణ పనులను, అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ తో కలిసి జిల్లా కలెక్టర్ పరిశీలించారు. నిర్మాణ ప్రాంతాలను తిరుగుతూ పనుల నాణ్యతను క్షేత్రస్థాయిలో తనిఖీ చేశారు. భవనాల నమూనా మ్యాప్ పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ, మధిర నియోజకవర్గం ప్రజలకు ఎంతో మేలు చేకూర్చే విద్యా వ్యవస్థకు ప్రపంచానికి పోటీ పడే విధంగా మన విద్యార్థులను తయారు చేసుకునేందుకు అవసరమైన ప్రణాళికలు, మౌళిక వసతులు ఏర్పాటు చేసుకోవాలని, భవిష్యత్తులో ఉత్తమమైన చదువు అందించే ఉద్దేశంతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ లను ప్రభుత్వం చేపట్టిందని అన్నారు. ఉమ్మడి కుటుంబంలా అందర్ని కలుపుకొని ముందుకు తీసుకెళ్లాలనే ఉద్దేశంతో సమీకృత విద్యా సంస్థలను ఏర్పాటు చేసి అన్ని వర్గాల ప్రజలకు విద్యను అందించే సంకల్పానికి అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు. సమీకృత రెసిడెన్షియల్ పాఠశాలలు విద్యలో సమూలమైన విప్లవాత్మకమైన మార్పులు తీసుకు వస్తాయని, పేదపిల్లల బంగారు భవిష్యత్తుకు నాణ్యమైన నిర్మాణ పనులను పూర్తి చేసి సకాలంలో అందించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. త్వరితగతిన వచ్చే విద్యా సంవత్సరం నాటికి పనులు పూర్తి చేసి పిల్లలకు అందుబాటులో తీసుకురావాలని నిర్మాణ సంస్థను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో బోనకల్ తహసీల్దారు రమాదేవి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అన్ని రకాల జంతువుల సంక్షేమం, సంరక్షణకై మిర్యాలగూడ పట్టణం సమీపంలో జంతు జననం నియంత్రణ కేంద్రం

## మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి




**మిర్యాలగూడ,సెప్టెంబర్ 4 అక్షర కలం :**

గురువారం మిర్యాలగూడ సమీపంలోని అవంతిపురం వద్ద సుమారు 60 లక్షల రూపాయల వ్యయంతో 2 ఎకరాల విస్తీర్ణంలో నిర్మించనున్న ఎనిమల్ బర్త్ కంట్రోల్ కేంద్ర నిర్మాణ పనులకు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠితో కలిసి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఇక్కడ ఏర్పాటుచేసి ఎనిమల్ బర్త్ కంట్రోల్ కేంద్రం ద్వారా అన్ని రకాల జంతువులకు ఇంజక్షన్లు, స్టేరిలైజేషన్లు, జంతువులను




సంరక్షించేందుకు అవకాశం ఉందని ,ముఖ్యంగా కుక్కల జనాభ నియంత్రణ ఆపరేషన్ చేయించే విధంగా ఏర్పాటు చేస్తున్న ఏబీసీ కేంద్రానికి అన్ని రకాల సహకారం అందిస్తామని తెలిపారు. ఈ కేంద్రంలో కుక్కలు,కోతులతో పాటు, అన్ని రకాల జంతువుల సంక్షేమానికి అవకాశం ఉందని ,అన్ని జంతువులు సంరక్షించే విధంగా కృషి చేస్తామని తెలిపారు .మిర్యాలగూడ పట్టణం సమగ్ర అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామని, ప్రభుత్వ కళాశాల, ఏటీసీ కేంద్రం శాండ్ బజార్ వంటివన్నీ ఇక్కడ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ ఇటీవల కాలంలో చిన్నారులపై వీధి కుక్కల దాడులు ఎక్కువయ్యాయని అన్నారు. వీధి కుక్కల జనాభాను నియంత్రించేందుకు హైదరాబాదు లాంటి మహానగరంలో తప్ప ఎక్కడ జంతు జనన నియంత్రణ కేంద్రాలు లేవని, దాన్ని దృష్టిలో ఉంచుకొని నల్గొండ జిల్లా కేంద్రంలో మాదిరిగానే మిర్యాలగూడలో సైతం ఎనిమల్ బర్త్ కంట్రోల్ సెంటర్ ను ఏర్పాటు చేయాలని ఎన్జీవో తో ఒప్పందం చేసుకొని నల్గొండ మోడల్ లాగే మిర్యాలగూడలో ఎనిమల్ బర్త్ కంట్రోల్ సెంటర్ ను ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపట్టడం జరిగిందని తెలిపారు. మున్సిపాలిటీ తో పాటు, చుట్టుపక్కల కుక్కలు ఉంటే తమ దృష్టికి తీసుకొస్తే ఈ ఎనిమల్ బర్త్ కంట్రోల్ సెంటర్లో స్టెరిలైజేషన్ చేయించడం జరుగుతుందని తెలిపారు. ఒకవేళ కుక్కలకు స్టెరిలైజేషన్ చేయనట్లయితే కుక్కల జనాభా విపరీతంగా పెరిగిపోయి కంట్రోల్ చేయలేని పరిస్థితి వస్తుందని అన్నారు. కుక్కలకు స్టెరిలైజేషన్ తో పాటు, వీధి కుక్కలు ,పెంపుడు కుక్కలకు వ్యాక్సినేషన్ ఇప్పించాలని, ప్రభుత్వ పశు వైద్యశాలలో ఉచితంగా వ్యాక్సినేషన్ వేయడం జరుగుతుందని చెప్పారు. ఎవరైనా కుక్కకాటుకు గురైనట్లయితే తక్షణమే యాంటీ రేబిస్ వ్యాక్సినేషన్ తీసుకోవాలని, అన్ని ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాలు, ప్రభుత్వ ఆసుపత్రులలో యాంటీ రెబీస్ వ్యాక్సిన్ అందుబాటులో ఉంటుందని తెలిపారు. దీంతోపాటు, కుక్కలను పెంచుకునే యజమానులు కుక్కలకు టీకాలు వేయించడమే కాకుండా, ఇంట్లో ఉన్న వారందరూ టీకాలు వేయించుకోవాలని, కుక్కలకు ప్రతి సంవత్సరానికి ఒకసారి వ్యాక్సిన్ వేయించాలని అన్నారు. మిర్యాలగూడలో ఎనిమల్ బర్త్ కంట్రోల్ సెంటర్ ఏర్పాటు తర్వాత, దేవరకొండ మున్సిపాలిటీలో కూడా ఎనిమల్ బర్త్ కంట్రోల్ కేంద్రం ఏర్పాటు చేసే చర్యలు తీసుకుంటామని కలెక్టర్ వెల్లడించారు. ఎమ్మెల్సీ శంకర్ నాయక్ మాట్లాడుతూ కుక్క కాటు ప్రమాదమని, నిర్లక్ష్యం చేస్తే రేబిస్ వ్యాధి వచ్చే అవకాశం ఉందని, అందువల్ల కుక్క కరిచిన వెంటనే యాంటీ రేబీస్ వ్యాక్సిన్ తీసుకోవాలని , చిన్నారులు ,పెద్దలు కుక్కల బారిన పడకుండా అవగాహన కల్పించాలని కోరారు. మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ రమేష్ మాట్లాడారు.



# సెప్టెంబర్ 6న మద్యం దుకాణాలు, బార్ .. రెస్టారెంట్లు బంద్, ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్

అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:



ఈ నెల 6న గణేష్ విగ్రహాల శోభయాత్ర, నిమజ్జన కార్యక్రమం వున్న నేపథ్యంలో ఖమ్మం కమిషనరేట్ పరిధిలో సెప్టెంబర్ 6 (శనివారం) మద్యం విక్రయాలను నిలిపివేయాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. సెప్టెంబర్ 6 ఉదయం 6:00 గంటల నుండి సెప్టెంబర్ 7 ఉదయం 6:00 గంటల వరకు కమిషనరేట్ వ్యాప్తంగా వైన్ షాపులు (మద్యం దుకాణాలు) మద్యం సరఫరా చేసే బార్ %డ% రెస్టారెంట్లు, క్లబ్‌లు, హెూటళ్ళు మూసివేయాలని ఆదేశించారు. గణేష్ విగ్రహాల నిమజ్జనాన్ని పురస్కారించుకొని ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకుండా ప్రశాంత వాతావరణంలో నిమజ్జన కార్యక్రమం నిర్వహించేందుకు మద్యం దుకాణాలు బంద్ చేస్తున్నట్లు తెలిపారు. నిబంధనలు అతిక్రమించి ఎవరైనా మద్యం దుకాణాలు ఓపెన్ చేస్తే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. నిబంధనలు పాటిస్తూ శాంతియుతంగా గణేష్ నిమజ్జనం కార్యక్రమం జరిగేలా సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

# విఘ్నేశ్వరుని దర్శించుకున్న ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు



అక్షర కలం/ భద్రాచలం ప్రతినిధి

భద్రాచలం మండలంలో రాజుపేట కాలనీ, ఐ టి డి ఎ రోడ్, ఆదర్శనగర్ కాలనీ సాయిబాబా టెంపుల్ ఏరియాలో ఏర్పాటు చేసిన వినాయక మండపాలను సందర్శించి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు అనంతరం స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావుని కమిటీ సభ్యులు శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజా ప్రతినిధులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణలో గ్రీన్ భద్రాద్రి సేవలు అభినందనీయం




అక్షర కలం/ భద్రాచలం ప్రతినిధి

ఈరోజు స్థానిక అభయాంజనేయ స్వామి పార్క్ నందు, గ్రీన్ భద్రాద్రి మరియు సెయింట్ ఫాల్స్ లూథరన్ స్కూల్ వారి సంయుక్త ఆధ్వర్యంలో మొక్కలు నాటటానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన, భద్రాచలం ఐటిడిఏ పి.ఒ.బి.రాహుల్ ఐ.ఏ.ఎస్, మొక్కలు నాటిన తర్వాత మాట్లాడుతూ... ఈరోజుల్లో పర్యావరణం కలుషితం కావటానికి, వాతావరణ అసమతుల్యత ఏర్పడటానికి అడవులు అంతరించిపోవటమే ప్రధాన కారణమని, మొక్కలు నాటడం ద్వారానే పర్యావరణాన్ని పరిరక్షించిన వారిమౌతామని, ఇందుకు ప్రభుత్వ బాధ్యతతో పాటు, స్వచ్ఛంద సంస్థల తోడ్పాటు తప్పనిసరి అని, గ్రీన్ భద్రాద్రి వారు పదమూడు సంవత్సరాలుగా, నిరంతరంగా మొక్కలు నాటడమే కాదు, వాటిని సంరక్షిస్తూ, వాటికి కావలసిన ఎరువులు వేస్తూ మొక్కలను పెంచి పచ్చదనాన్ని పరిరక్షిస్తున్నారని, గ్రీన్ భద్రాద్రి సేవలు అభినందనీయమని కొనియాడారు. మా యొక్క పూర్తి సహకారం గ్రీన్




భద్రాద్రి వారికి ఉంటుందని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో గ్రీన్ భద్రాద్రి అధ్యక్షురాలు చిట్టే లలిత మాట్లాడుతూ భద్రాద్రి పట్టణంలో మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షిస్తామని, ప్రజల్లో అవగాహన కల్పిస్తామని, అది తమదే కాదు ప్రతి ఒక్కరి బాధ్యతని చెప్పారు. కో ఆర్డినేటర్ పామరాజు తిరుమలరావు, కోశాధికారి పూసం రవికుమారి, ఫౌండర్ బొలిశెట్టి రంగారావు, ట్రస్ట్ అధ్యక్షులు యేగి సూర్యనారాయణ, గౌరవ సలహాదారు సెయింట్ ఫాల్స్ లూథరన్ స్కూల్ అధినేత అబ్రహాం, ఫాస్ట్ ప్రెసిడెంట్ పల్లింటి దేశప్ప, బోణాల నాగ సూర్యనారాయణ, కామిశెట్టి కృష్ణార్జునరావు, తిప్పన సిద్దులు మాస్టారు, గంగాధర వీరయ్య, చారుగుళ్ళ వెంకట నాగభూషణం, లయన్స్ క్లబ్ జటాయువు అధ్యక్షులు నక్కా వెంకన్న, వీధుల రాంబాబు, కురిచేటి శ్రీనివాస్, రామరాజు, రామలక్ష్మి, సెయింట్ ఫాల్స్ స్కూల్ ఉపాధ్యాయులు వీరబాబు, సులేమాన్, ప్రవీణ్, ఉపేంద్ర, రజనీ, జ్యోత్స్న, నవీన మరియు రెండు వందల మంది స్కూల్ విద్యార్థినీ విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# అన్నం పరబ్రహ్మ స్వరూపం



బీఆర్ఎస్ యూత్ ప్రెసిడెంట్ దేవభక్తుని కిషోర్ బాబు దేవభక్తుని ఆధ్వర్యంలో మహా అన్నదానం





అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:

ఖమ్మం: అన్నం పరబ్రహ్మస్వరూపమని, ఎదుటివారి కడుపు నింపేందుకు అన్నదానం చేయడం దేవుడు తనకిచ్చిన అదృష్టమని బీఆర్ఎస్ ఖమ్మం నగర యూత్ ప్రెసిడెంట్ దేవభక్తుని కిషోర్ బాబు అన్నారు. ఖమ్మంలోని 8వ డివిజన్ గోపాలపురం రామాలయం నందు గల వినాయకుని మండపం వద్ద మహా అన్నదాన కార్యక్రమాన్ని దేవభక్తుని కిషోర్ బాబు ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. అనంతరం ఎల్బీనగర్ కొత్త కాలనీ, వైయస్సార్ కాలనీలోని డబల్ బెడ్ రూమ్ ల నందు గల వినాయక మండపం వద్ద నిర్వహించిన పూజా కార్యక్రమాలు, అన్నదాన కార్యక్రమానికి కిషోర్ బాబు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కిషోర్ బాబు మాట్లాడుతూ గణేష్ నవరాత్రులను భక్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించుకున్నారని, అన్నదాన కార్యక్రమాలను ఇంత పెద్ద ఎత్తున నిర్వహించడం సంతోషకరమన్నారు. ఈ నవరాత్రుల్లో ఆధ్యాత్మిక శోభ వెల్లివిరిసిందని తెలిపారు. కులమతాలకు అతీతంగా భక్తులు నవరాత్రులను విజయవంతం చేశారని, వారికి అభినందనలు తెలిపారు. ఇదే ఉత్సాహంతో, భక్తిశ్రద్ధలతో నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహించాలని ఆకాంక్షించారు. అందుకోసం తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షుడు వాంకుడో సురేష్ నాయక్, బి ఆర్ ఎస్ పార్టీ బీసీ సెల్ నాయకులు కందాల వీరేంద్ర గౌడ్, 8వ డివిజన్ నాయకులు జాలఅభిజిత్, వడ్రానపు శీను,చింతల భాస్కర్, అజ్మీర్ గాంధీ, రామ కృష్ణ, బొడ్డుపల్లి వెంకటేశ్వర్లు, పమ్మి రమేష్, రాము, సతీష్, పాషా, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక పూజల్లోపాల్గొన్న పొదెం వీరయ్య



అక్షర/ కలం భద్రాచలం ప్రతినిధి

భద్రాచలం నియోజకవర్గం దుమ్ముగూడెం మండలంలోని కే.లక్ష్మీపురం గ్రామం మరియు పైడిగూడెం గ్రామాలలో గ్రామ పెద్దల ఆహ్వానం మేరకు ఏర్పాటు చేసిన వినాయక నవరాత్రి మండపాలకు ఈ రోజు ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పొదెం వీరయ్య ఈ సందర్భంగా గ్రామస్థులు పొదెం వీరయ్య ని ఘనంగా స్వాగతించి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో మండల మరియు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఏసీబీకి చిక్కిన మరో అవినీతి అధికారిణి..

## కలెక్టరేట్?లోనే లంచం తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్ గా పట్టివేత..!!

అక్షర కలం/ నల్లగొండ:

నల్లగొండ: రాష్ట్రంలో యాంటి కరప్షన్ బ్యూరో (ఏసీబీ) దూకుడు పెంచింది. వేలకు వేలు జీతాలు వస్తోన్న అడ్డదారుల్లో లంచాలు తీసుకుంటున్న అవినీతి అధికారుల భరతం పడుతున్నారు. ఈ క్రమంలోనే ఏసీబీ అధికారులకు మరో అవినీతి అధికారిణి చిక్కారు. పని కోసం వచ్చిన ఓ వ్యక్తి నుంచి లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్?గా పట్టుకున్నారు ఏసీబీ అధికారులు. వివరాల ప్రకారం.. నల్లగొండ కలెక్టర్ కార్యాలయంలో లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డారు జిల్లా మత్స్య శాఖ అధికారిణి ఎం.చరిత రెడ్డి. ఫిషరీస్ కో ఆపరేటివ్ సొసైటీలో కొత్త సభ్యుల పేర్ల నమోదుకు అవకాశం కల్పించడం కోసం ఓ వ్యక్తి దగ్గర లంచం డిమాండ్ చేశారు చరిత రెడ్డి. ఈ క్రమంలో గురువారం (సెప్టెంబర్ 4) బాధితుడి నుంచి రూ.20 వేలు లంచం తీసుకుంటుండగా చరిత రెడ్డిని రెడ్ హ్యాండెడ్?గా పట్టుకున్నారు ఏసీబీ అధికారులు. అనంతరం ఆమెను అదుపులోకి తీసుకుని విచారించారు. ఆ తర్వాత ఏసీబీ కోర్టులో హాజరుపర్చి న్యాయస్థానం ఆదేశాల మేరకు రిమాండ్?కు తరలించారు.




# విద్యార్థులతో టీచర్లూ భోజనం!

### ఫుడ్ పాయిజన్ సమస్యకు ఇదే పరిష్కారమన్న హైకోర్టు

### వారు నాణ్యతపై ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటారని వ్యాఖ్య

### విద్యార్థులు స్కూల్ పనుల్లో భాగస్వాములైతే తప్పేంటి?అని ప్రశ్న

### తాను కూడా చిన్నప్పుడు పాఠశాలలో పనులు చేశానన్న సీజే

అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:

రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాలల్లో విద్యార్థులతో కలిసి ఉపాధ్యాయులు అక్కడే భోజనం చేసేలా చర్యలు చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వానికి హైకోర్టు స్పష్టం చేసింది. ఫుడ్ పాయిజన్ (కలుషితాహారం) ఘటనల సమస్యను ఇది పరిష్కరిస్తుందని అభిప్రాయపడింది. నాణ్యతపై వారు ఎప్పటికప్పుడు చర్యలు తీసుకునేందుకు అవకాశం ఉంటుందని వ్యాఖ్యానించింది. ప్రతీ స్కూల్ విద్యార్థికి ఎంత మొత్తంలో ఆహారం ఇస్తారు? ఏమేమి ఇస్తారు? ఎలా అందిస్తారు? న్యూట్రిషన్ ఎలా లెక్కిస్తారు?.. ఇలా పూర్తి వివరాలతో స్థాయి నివేదికను అందజేయాలని ఆదేశించింది.శ్రమను గౌరవించే గుణం అలవడాలంటే ముందు కష్టం తెలియాలని.. విద్యార్థులు పాఠశాల పనుల్లో భాగస్వామ్యమైతే తప్పేంటని ప్రశ్నించింది. చిన్నతనం నుంచే వారికి తమ పనులు తాము చేసుకోవడం అలవాటు చేయాలని సూచించింది. ఈ కేసుకు సంబంధించిన తదుపరి విచారణ ఈ నెల 19కి వాయిదా వేసింది.ప్రభుత్వ పాఠశాలల్లో అందించే మధ్యాహ్న భోజనంలో నాణ్యతా ప్రమాణాలు పాటించడం లేదని, ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజుల నియంత్రణకు కమిటీని నియమించేలా ప్రభుత్వాన్ని ఆదేశించాలని కోరుతూ హెల్ప్ ది పీపుల్ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షుడు కీతినీడి అఖిల్ శ్రీ గురు తేజ హైకోర్టులో ప్రజా ప్రయోజన వ్యాజ్యం (పిల్) దాఖలు చేశారు.ప్రభుత్వ విద్యా సంస్థల్లో ఫుడ్ పాయిజన్ కేసులకు సంబంధించిన వివరాలు సమర్పించేలా సర్కార్‌ను ఆదేశించాలని కోరారు. ఈ పిల్‌పై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరేశ్‌కుమార్ సింగ్, జస్టిస్ మోహియుద్దీన్ ధర్మాసనం తాజాగా బుధవారం విచారణ చేపట్టింది.

## ప్రభుత్వం చిత్తశుద్ధితో వ్యవహరించడం లేదు..

పిటిషనర్ తరఫున న్యాయవాది చిక్కుడు ప్రభాకర్ వాదనలు వినించారు. 'రాష్ట్రంలోని ప్రభుత్వ హాస్టళ్లు, రెసిడెన్షియల్ పాఠశాలల్లో విద్యార్థులకు అందించే సౌకర్యాల విషయంలో ప్రభుత్వం చిత్తశుద్ధితో వ్యవహరించడం లేదు. చట్టప్రకారం స్వచ్ఛమైన పౌష్టికాహారం అందించాలి. కానీ ప్రభుత్వం సరిగా అమలు చేయని కారణంగా విద్యార్థులు తరచూ అస్వస్థతకు గురవుతున్నారు.ఇదే హైకోర్టు మార్గదర్శకాలు జారీ చేసినా, ప్రభుత్వం సర్క్యులర్ జారీ చేసినా.. ఆహార కల్తీ ఘటనలు జరుగుతూనే ఉన్నాయి. ప్రిన్సిపాల్ లేదా వార్డెన్.. రోజూ కిచెన్, స్టోర్ రూమ్ తనిఖీలు చేయాలి. ఆహార పదార్థాల నాణ్యతను పరిశీలించాలి. ఆ తర్వాతే విద్యార్థులకు వడ్డించేందుకు అనుమతించాలి. కానీ ఇది జరగడం లేదు..'అని చెప్పారు.

## బాధ్యులపై చర్యలు తీసుకుంటున్నాం..

అదనపు అడ్వొకేట్ జనరల్ (ఏఏజీ) ఇమ్రాన్‌ఖాన్ వాదనలు వినిపిస్తూ.. 'ఫుడ్ పాయిజన్ కారణంగా ఎవరూ చనిపోలేదు. అస్వస్థతకు గురైన విద్యార్థులను ఆస్పత్రిలో చేర్చగా, మరుసటి రోజు డిశ్చార్జ్ అయ్యారు. ఇలాంటి ఘటనల్లో బాధ్యులైన, నిర్లక్ష్యం వహించిన సిబ్బందిపై వెంటనే చర్యలు తీసుకుంటున్నాం.రాష్ట్ర వ్యాప్తంగా 3 లక్షలకు పైగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు భోజనం, టిఫిన్ అందిస్తున్నాం. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు అత్యంత ప్రాధాన్యం ఇస్తోంది. మధ్యాహ్న భోజన నిర్వహణపై కమిటీని ఏర్పాటు చేశాం. ఇందులో కేంద్ర ప్రభుత్వం తరపున కూడా ఓ సభ్యుడు ఉన్నారు..'అని నివేదించారు.

## వ్యక్తిగతంగా ఎవరి పనైనా చేస్తేనే తప్పు

సీజే జోక్యం చేసుకుని.. రోజూ పిల్లలతో టీచర్ కూడా కలిసి అక్కడే భోజనం చేసే ప్రక్రియ చేపడితే ఇలాంటి సమస్యలు వచ్చే అవకాశం ఉండదని అభిప్రాయపడ్డారు. పాఠశాలల్లో విద్యార్థులు పని చేయడం తప్పుకాదని, వ్యక్తిగతంగా ఎవరి పనులైనా చేస్తే మాత్రమే తప్పుబట్టాలన్నారు. తాను కూడా చిన్నప్పుడు పాఠశాలలో పనులు చేశానని గుర్తు చేసుకున్నారు.



# ఎం ఆర్ పి ధరలకంటే అధిక ధరలకు యూరియాను విక్రయిస్తున్న నల్గొండ జిల్లా, దోమలపల్లి శ్రీ కనకదుర్గ ఫర్టిలైజర్, సీడ్స్ యజమాని పై కేసు నమోదు.



**నల్లగొండ సెప్టెంబర్,4 (అక్షర కలం) ప్రతినిధి**

ఏ ప్రభుత్వం నిర్దేశించిన ధరలకు కాకుండా అధిక ధరలకు యూరియాను విక్రయించినా,పక్కదారి పట్టించినా,ఎలాంటి అక్రమాలకు పాల్పడినా కఠిన చర్యలు తప్పవు- జిల్లా కలెక్టర్,జిల్లా ఎస్పీ హెచ్చరిక.అధిక ధరలకు యూరియాను విక్రయిస్తున్న నల్గొండ జిల్లా, నల్గొండ మండలం, దోమలపల్లి శ్రీ కనకదుర్గ ఫర్టిలైజర్స్ పెస్టిసైడ్స్ %ड% సీడ్స్ దుకాణ యజమాని పగిడిమర్రి విగ్నేష్, సహాయకులు మొగుదాల శివ, శీలం లింగమూర్తిలపై కేసు నమోదు చేసినట్లు ఒక ప్రకటనలో తెలిపారు. నల్గొండ మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్ రోజువారీ తనిఖీలలో భాగంగా బుధవారం తన సిబ్బందితో మండల పరిధిలోని ఎరువుల దుకాణాలను తనిఖీ చేసిన సందర్భంగా,నల్గొండ మండలం, దోమలపల్లి గ్రామంలో ఉన్న శ్రీ కనకదుర్గ ఫర్టిలైజర్స్, ఫస్టిసైడ్స్ %ड% సీడ్స్ దుకాణాన్ని తనిఖీ చేయడం జరిగిందని, ఆ సమయంలో ప్రభుత్వం సబ్సిడీపై సరఫరా చేస్తున్న యూరియా ధరలను, యూరియా స్టాక్ వివరాలను దుకాణం ఎదుట పట్టికలో ప్రదర్శించలేదని,ఈ విషయం గమనించిన అధికారులు దుకాణంలో ఎరువులు అమ్మిన రశీదు బుక్కుల ఆధారంగా యూరియా కొనుగోలు చేసిన కల్వలపల్లి గ్రామానికి చెందిన వంటేపాక సైదులు, కన్నెబోయిన శంకర్, బీరెల్లిగూడెం కు చెందిన దాసరి బిక్షంలు బస్తా యూరియా 266/ రూపాయల ఎంఆర్ పి ధరకు బదులుగా, 350/- రూపాయలకు కొనుగొలు చేసినట్లు గమనించడం జరిగిందని, అంతేకాక ఇదే విషయాన్ని సదరు షాపు నుండి యూరియాను కొన్న పైన పేర్కొన్న రైతులతో పాటు,మరికొంతమంది రైతులు వ్యవసాయ అధికారి దృష్టికి తీసుకురావడం జరిగిందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత వ్యయ ప్రయాసల కోర్చి యూరియాను సరఫరా చేస్తుండటం, అంతేగాక, ప్రతిష్టాత్మకంగా తీసుకొని రైతులందరికీ యూరియాను అందించేందుకు చర్యలు తీసుకుంటుండగా, రైతులను మోసం చేసి అధిక ధరలకు యూరియాను విక్రయిస్తున్నందుకుగాను పై నల్లగొండ రూరల్ పోలీసు స్టేషన్ లో ముగ్గురిపై బి ఎన్ ఎస్ ఆక్ట్ (భారతీయ న్యాయ సంహిత),సెక్షన్ 318 (4) , నిత్యావసర వస్తువుల చట్టం సెక్షన్-7 మరియు ఎరువుల నియంత్రణ ఆర్డర్ చట్టం-1957 ,సెక్షన్ 19 ,తదితర చట్టాల కింద కేసులు నమోదు చేసినట్లు వెల్లడించారు. యూరియాను అధిక ధరలకు విక్రయించడం, పక్కదారి పట్టించడం, అక్రమాలకు పాల్పడడం వంటి చర్యలకు ఎవరు పాల్పడినా సహించబోమని, అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకొంటామని,అవసరమైతే పి డి ఆక్ట్ నమోదు చేస్తామని జిల్లా యస్.పి గారు హెచ్చరించారు.

# గణేశునికి ప్రత్యేక పూజలు....



**అక్షరకలం/ ప్రతినిధి:**

బోయవాడలో అన్నదానం నల్లగొండ పట్టణంలో ని బోయవాడ పాత భారత్ గ్యాస్ గోదాం వద్ద ఏర్పాటుచేసిన గణేష్ విగ్రహం వద్ద చివరి రోజు సందర్భంగా మాజీ కౌన్సిలర్ అబ్బగోని కవిత ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా సుమారు 1000 మందికి అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో సాయి సిద్ధార్థ, మణిదీప్, సందీప్, వరుణ్, సాయి చరణ్, హేమంత్,కార్తీక్, లోహిత్, ఫణి,రాహుల్,సాయిరాం, వివేక్, వంశీ, సాయి, నివేద్, సుమంత్ శ్రీ వేన్, రామ్ చరణ్, లీల, చరణ్ మణిదీప్, జానకిరామ్, గిరి తదితరులు పాల్గొన్నారు.

# డా. వెల్దండి శ్రీధర్ కు రాష్ట్ర ఉత్తమ అధ్యాపక అవార్డు

**నల్లగొండ, సెప్టెంబర్ 4 (అక్షర కలం) ప్రతినిధి :**



నాగార్జున ప్రభుత్వ కళాశాల తెలుగు శాఖ అధ్యక్షులు డా. వెల్దండి శ్రీధర్ కు రాష్ట్రస్థాయి ఉత్తమ అధ్యాపక అవార్డు లభించినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సముద్రాల ఉపేందర్ తెలిపారు. ఈ మేరకు నిన్న రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ మరియు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు విడుదల చేసింది. శ్రీధర్ ఈ రోజు హైటెక్ సిటీలోని శిల్ప కళావేదిక లో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, ఇతర మంత్రులు, అధికారుల చేతుల మీదుగా ఈ అవార్డు అందుకోనున్నారు. డాక్టర్ వెల్దండి శ్రీధర్ గత రెండు సంవత్సరాలుగా నాగార్జున ప్రభుత్వ కళాశాలలో తెలుగు అధ్యాపకునిగా పనిచేస్తున్నారు. సిద్దిపేట జిల్లా కోహెడ మండల కేంద్రానికి చెందిన శ్రీధర్ మధ్యతరగతి పద్మశాలి కుటుంబంలో ఈశ్వరమ్మ, ఓదయ్య దంపతులకు జన్మించారు. కాకతీయ విశ్వవిద్యాలయంలో హ్యూమానిటీస్ లో డిగ్రీ పూర్తి చేసిన శ్రీధర్ ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఎం.ఏ. తెలుగు చేశారు. అనంతరం అదే విశ్వవిద్యాలయంలో డాక్టర్ నందిని సిద్ధారెడ్డి పర్యవేక్షణలో "ప్రత్యేక తెలంగాణ ఉద్యమ సాహిత్యం సమగ్ర పరిశీలన" అనే అంశంపై పిహెచ్. డి. పూర్తి చేశారు. కవిగా, కథకునిగా, విమర్శకులుగా ప్రసిద్ధి గాంచిన శ్రీధర్ ఇప్పటికే అనేక రచనలు చేశారు. ఆసు కవిత్వం, పుంజీతం కథలు, కథా కచ్చీరు కథ విమర్శ మొదలైన పుస్తకాలు రాశారు. తెలుగు కథ - ప్రాంతీయ ఆస్తిత్వం అనే గ్రంథంతోపాటు పలు గ్రంథాలకు సంపాదకత్వం వహించారు. శ్రీధర్ అనేక జాతీయ అంతర్జాతీయ సదస్సుల్లో పాల్గొని పత్ర సమర్పణ చేశారు. ప్రతియేటా డా. సంగిశెట్టి శ్రీనివాస్ తో కలిసి గత పది సంవత్సరాలుగా తెలంగాణ ఉత్తమ కథా వార్షికలను వెలువరిస్తున్నారు. ఇప్పటికే అనేక జాతీయ సదస్సులు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీధర్ ను ప్రిన్సిపాల్ డా. సముద్రాల ఉపేందర్, వైస్ ప్రిన్సిపాల్స్ డా. పి. రవి కుమార్, డా. అంతటి శ్రీనివాస్, ఐక్యూఏసి కోఆర్డినేటర్ డా. వై.వి.ఆర్. ప్రసన్న కుమార్, పరీక్షల నియంత్రణాధికారి బి. నాగరాజు, అధ్యాపకులు డా. మునిస్వామి, డా. ఆదే మల్లేశం, డా. జ్యోత్స్న, డా. భాగ్యలక్ష్మి, డా. భట్టు కిరీటం, డా. శ్రీనివాస్ రెడ్డి, కోటయ్య, ఇతర అధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్థులు అభినందించారు.


# ఎన్నికలకు ఎదురు చూపులు..
# ఎన్నికల వరుసలు... ఆశ్చర్యపోతున్న ఓటర్లు...

**నర్సాపూర్, సెప్టెంబర్ 04( అక్షర కలం):-**



పల్లెల్లో స్థానిక సంస్థల ఎన్నికల సందడి కనిపిస్తోంది కాక బాగున్నారా.. మావ ఎక్కడ పోతున్నవు, ఓ అక్క ని బిడ్డ మంచిగా ఉన్నాదా... మంచిగా చదువుతుందా.... బాపు యూరియ దొరికిందా చల్లినవా పొలంలో... తాత పాణం బాగుందా.. ఇలా రక రకాల పలకరింపులు తో పల్లెల్లో పులకరిస్తున్నాయి. ఈ యెడు అంత మాట్లాడని వారు, వరుస లు కలుపుతూ పలకరిస్తుండడంతో ప్రజలు ఉబ్బి తబ్బి పోతున్నారు.. కొందరు ఇదేంరా బాబు ఎన్నడూ లేని వీడు వరుసలు కలవుతున్నాడని లోలోపల గోనుగుతున్నారు.. ఓటర్లకు దగ్గర అయ్యేందుకు వివిధ పార్టీల నాయకులు వరుసలు కలుపుకొని జనాలను మచ్చిక చేసుకునే ప్రయత్నం చేస్తున్నారు కాగా కొందరు మీరు జిమ్మిక్కులు మాకు తెలుసులే అని అంటున్నారు కొందరు పార్టీతో పనిలేకుండా ఓటర్లను వలకరిస్తూ.. తాను వచ్చే ఎన్నికల్లో పోటీ చేస్తున్నట్లు ప్రకటిస్తున్నారు.

## కూడగట్టుకుంటున్న మద్దతు




సర్పంచు. ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాలపై కన్నేసిన ఆశావహులు ఇప్పటి నుంచే గ్రామాల్లోకలియదిర ుగుతున్నారు. ఆర్థికంగా బలంగా ఉన్న వారంతా యువత, ఆయా కుల సంఘాల పెద్దలను మచ్చిక చేసుకుంటున్నారు. మరి కొంత మంది విందులు ఏర్పాటు చేస్తూ పలుకుబడి ఉన్న వ్యక్తులను తమవైపు తిప్పుకుంటున్నారు. కులాల వారీగా సమీకరణాలను అంచనా వేసుకుంటున్నారు

## నేతల చుట్టూ చెక్కర్లు.

సర్పంచ్ బరిలో నిలిచేవారి పేర్లు ప్రచారంలోకి వస్తుండడంతో గ్రామాల్లో రోజుకొకరు పోటీ పడుతున్నట్లుగా చెప్పుకుంటున్నారు. తద్వారా ఒకరిని చూసి మరొకరు తయారవుతున్నారు. ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాలకు పార్టీల వారీగా టికెట్ల కేటాయింపు ఉండడంతో నేతల చుట్టూ చక్కర్లు కొడుతున్నారు. ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇన్చార్జి, పార్టీ అధ్యక్షులతో నిరంతరం టచ్లో ఉంటూ వారి ఆశీస్సులు పొందడానికి పాకులాడుతున్నారు.

## ఓటరు జాబితా ప్రచురణ

ఆగస్టు 28వ తేదీ లోపు గ్రామ పంచాయతీల ముసాయిదా ఓటర్ల జాబితా తయారీచేసి గ్రామ పంచాయతీ, మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో వార్డుల వారీగా ఓటర్ల జాబితాలను ప్రదర్శించారు ఇక ఆ మరునాడే.. అంటే ఆగస్టు 29వ తేదీన ఎంపీడీవోల ద్వారా మండల స్థాయిలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఎంపీడీవోల ద్వారా మండల స్థాయిలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు ఏర్పటు చేశారు.. ఆగస్టు 30వ తేదీన ఓటర్ల జాబితాపై అభ్యంతరాల స్వీకరించి ఆగస్టు 31వ తేదీన జిల్లా పంచాయతీ అధికారి గ్రామ పంచాయతీల వార్డుల వారీగా ఫోటో ఓటర్ల తుది జాబితాలను ప్రచురణ చేశారు. దీనికి తోడు సెప్టెంబర్ 30వ తేదీ లోపు స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని తెలంగాణ హైకోర్టు ఆదేశించిన నేపథ్యంలో పల్లెలో పంచాయతీ సందడి కనిపిస్తుంది.

# గుణాత్మక విద్యకు సోపానాలుగా ప్రభుత్వ పాఠశాలలు
# ఆదర్శంగా నిలుస్తాయి... కలెక్టర్...

**- ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతి సాధించాలి....**

**- ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాల ద్వారా వ్యాధుల నిర్మూలించే దిశగా చర్యలు...**

**- నర్సాపూర్ ఆర్డీవో కార్యాలయం పరిశీలించి రెవెన్యూ**





**పరమైన అంశాలపై చర్చించిన కలెక్టర్..**

**- మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్....**

**నర్సాపూర్, సెప్టెంబర్ 04( అక్షర కలం):-**

గురువారం క్షేత్రస్థాయి పర్యటంలో భాగంగా జిల్లా కలెక్టర్ నర్సాపూర్ మండలం రూప్సింగ్ తాండతండాలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, ఇబ్రహీంబాద్ తాండ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతి పనులను జిల్లా కలెక్టర్ గురువారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఐదవ తరగతి చదువుతున్న విద్యార్థిని అవంతిక సామర్థ్యాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. మరింత మెరుగైన విద్యాబోధనకు కృషి చేయాలని ఉపాధ్యాయుని కలెక్టర్ ఆదేశించారు. అనంతరం ఇబ్రహీంబాద్ తండాలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గుణాత్మక విద్యకు సోపానాలుగా ప్రభుత్వ పాఠశాలలో నిలుస్తాయని విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించగా సంతృప్తికరంగా ఉన్నాయని తెలిపారు. అనంతరం ఇబ్రహీంపూర్ తండాలో ఇండ్ల నిర్మాణ పురోగతిని పరిశీలించగా 9 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశామని నర్సాపూర్ మండలంలో 314 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం జరిగిందని, వివిధ దశలలో నిర్మాణంలో ఉన్న ఇండ్లను పరిశీలించడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వం ద్వారా బిల్లులు వెంటనే మంజూరు చేసే విధంగా చర్యలు తీసుకుంటామని త్వరితగతిన ఇళ్ల నిర్మాణం పూర్తి చేసుకోవాలని తెలిపారు. ఇబ్రహీంపూర్ తాండా గ్రామంలో పారిశుద్ధ్యన్ని పరిశీలిస్తూ నీరు నిల్వ ఉండకుండా చూడాలని దోమల లార్వాల నిర్మూలించాలని తెలిపారు. ప్రజలందరూ వ్యక్తిగత శారీరక పరిసరాల పరిశు భ్రత పై దృష్టి సారిస్తూ సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలన్నారుఅనంతరంనరసాపూర్ ఆర్డీవో కార్యాలయాన్ని పరిశీలించారు. ఆర్డీవో కార్యాలయం ద్వారా రెవిన్యూ సంబంధిత అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ ఆర్డీవో మహిపాల్ రెడ్డి ,పంచాయతీ సెక్రెటరీ స్వాతి ప్రియ, ఎంపీ ఓ వైద్య శ్రీనివాస్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.





అక్షర కలం

APTELRNI No. 2009/27246

# నేర నియంత్రణలో సీసీటీవీ కెమెరాల పాత్ర కీలకం... జిల్లా ఎస్పీ

## మిర్యాలగూడ డీఎస్పీ కార్యాలయాన్ని సందర్శించి తనిఖీ చేసిన ఎస్పీ

**నల్గొండ జిల్లా: సెప్టెంబర్ 4 (అక్షర కలం) ప్రతినిధి**

నేర నియంత్రణ,అసాంఘిక కార్యకలపాల అడ్డుకట్ట వేయుటకు సిసిటీవీ కెమెరాలు ఎంతగానో



దోహదపడతాయని జిల్లా ఎస్పీ గారు అన్నారు. మిర్యాలగూడ పట్టణంలో ఏర్పాటు చేసిన దాదాపు 100 కెమెరాలు పోలీస్ స్టేషన్ కి కమాండ్ కంట్రోల్ కి అనుసంధానం చేస్తూ ప్రారంభించి మాట్లాడుతూ అన్ని ప్రధాన కూడలిలో, కాలనీలలో ఏర్పాటు చేసిన ఈ సిసిటీవీ కెమెరాలను పట్టణ పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ కి అనుసంధానం చేసి నిరంతరం పర్యవేక్షించడం





జరుగుతుందనీ తెలిపారు.ప్రజా రక్షణే ధ్యేయంగా పోలీస్ శాఖ నేర నియంత్రణ, మెరుగైన సమాజ నిర్మాణం కొరకు సిసి కెమెరాల ఎంతో దోహదపడతాయని తెలిపారు. వీటిని ప్రతి ప్రాతంలో ఏర్పాటు చేయడం ద్వారా నేర రహిత సమాజాన్ని నిర్మించడంలో దోహదపడతాయని తెలిపారు.జిల్లాలో అనేక కేసులను ఛేదించడంలో, దొంగతనాలు,రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు సిసిటివి కెమెరాల ద్వారా నిందితులను గుర్తించినమని తెలిపారు. ప్రతి కాలనిలో వ్యాపార సముదాయాల్లో గ్రామంలో సిసి కెమెరాల ఏర్పాటుకు ముందుకు రావాలని అప్పుడే నేరాలను నియంత్రించడంతో పాటు అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా అడ్డుకట్ట వేయవచ్చని అన్నారు. ఈ సందర్భంగా పట్టణ వ్యాపార సముదాయాల యజమానులు మరిన్ని నూతన సిసిటివి కెమెరాలను ఏర్పాటుకు 10 లక్షల రూపాయలు అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా పోలీసు శాఖ తరుపున కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం



మిర్యాలగూడ డీఎస్పీ కార్యాలయాన్ని సందర్శించి పరిశీలించి పలు రికార్డులు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ డీఎస్పీ రాజశేఖర రాజు,2 టౌన్ సీఐ రామనర్సయ్య,1 టౌన్ సీఐ నాగభూషణ్,రూరల్ సీఐ పి.యన్. డి ప్రసాద్, యస్.ఐలు, సిబ్బంది మరియు స్థానిక వ్యాపారులు,ప్రజలు పాల్గొన్నారు.

# యూరియా కొరతకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలే కారణం

## ఎరువుల కోసం రైతుల పడరాని పాట్లు

## తక్షణమే యూరియా కొరత తీర్చాలి

## రైతుల కష్టాలు తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే రంగారెడ్డి

**మిర్యాలగూడ సెప్టెంబర్ 04 అక్షర కలం న్యూస్**

రాష్ట్రంలో యూరియా కొరతకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలే కారణమని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి ఆరోపించారు. పట్టణంలోని మిర్యాలగూడ ప్రాథమిక సహకార సంఘం కేంద్రాన్ని సందర్శించి రైతుల పడుతున్న కష్టాలను అడిగి తెలుసుకున్నారు. ఎంత యూరియా అవసరముంది.ఇప్పుడు వరకు వచ్చిన యూరియా ఎంత వచ్చింది. ఇంకా ఎంత



రావాల్సిందే అనే విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు అవసరమైన యూరియాను తెప్పించడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. ముందుగా ప్రణాళిక వేసుకోకపోవడం, ఆ మేరకు యూరియాను తెప్పించుకోవడంలో ప్రభుత్వం విఫలమైందని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం బిజెపియేతర ప్రభుత్వాలు ఉన్న రాష్ట్రాలకు యూరియా కేటాయింపు తగ్గించి రైతులకు తీరిన అన్యాయం చేసిందని విమర్శించారు. ఆయకట్టులో వరి పంట సాగు చేసుకుని నెలరోజులు దాటిందని ఇప్పటివరకు రెండుసార్లు యూరియా చల్లాల్సి ఉన్నప్పటికీ ఒకసారి కూడా చల్లలేదని పేర్కొన్నారు. యూరియా కొరత తీవ్రంగా ఉందని, దాని ఫలితంగా దిగుబడులు తగ్గే అవకాశం ఉందని చెప్పారు. యూరియా కోసం రైతులు పగలు రాత్రి అని తేడా లేకుండా సొసైటీల వద్ద అన్నం నీళ్లు మానేసి రోజుల తరబడి పడిగాపులు కాస్తున్నారని కొందరు అనారోగ్యాల పాలై స్పృహ తప్పి పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు నాటు వేసే నాటు నుండి పంట అమ్ముకున్నంత వరకు పోరాటాలు చేయవలసిన అవసరం ఏర్పడిందన్నారు. రైతు ప్రభుత్వాలు అని చెప్పుకునే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతులు కష్టాలు పడుతున్న పట్టించుకోకపోవడం విడ్డూరమన్నారు. తక్షణమే అవసరమైన యూరియాను తెప్పించి రైతులకు సకాలంలో అందించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రైతులను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, సిపిఎం మండల కార్యదర్శి రవి నాయక్, టూ టౌన్ కార్యదర్శి భావండ్ల పాండు, రైతు సంఘం నాయకులు నాగేశ్వర రావు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# రాఘవేంద్ర కాలనీలో మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి గురువారం ప్రత్యేక పూజలు...



**నల్లగొండ, సెప్టెంబర్ 4 (అక్షర కలం ):**

రాఘవేంద్ర కాలనీలో అన్నదానం.. గణేష్ నవరాత్రి ఉత్సవాల ముగింపు సందర్భంగా హైదరాబాద్ రోడ్ లోని రాఘవేంద్ర కాలనీలో మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదానం ప్రారంభించారు. ఈ సందర్భంగా సుమారు రెండు వేల మందికి అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు సత్తిరెడ్డి, మాజీ కౌన్సిలర్ బొజ్జ నాగరాజు, కాంగ్రెస్ నాయకుడు ఇటికాల శ్రీనివాస్, షిరిడి సాయిబాబా దేవాలయ చైర్మన్ రాంబాబు, రాజేష్ రెడ్డి, కృష్ణ, శేఖర్ రెడ్డి, శ్రీమన్నారాయణ, శ్రీనివాస్, కిరణ్, రాములు, పిచ్చయ్య, సత్యనారాయణ, ఇటికాల శ్రీకాంత్, శ్రీదేవి, పద్మ, మాధవి తదితరులు పాల్గొన్నారు.





# మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ప్రారంభోత్సవం.....



**అక్షర కలం /ప్రతినిధి :**

మిర్యాలగూడ పట్టణంలోని రెడ్డి కాలనిలో స్థానిక ఎమ్మెల్యే బి. లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీలు శంకర్ నాయక్, కోటిరెడ్డి ,గార్లతో కలిసి రమ మల్టిస్పెషలిటీ హాస్పిటల్ ని తెలంగాణ శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి గారు ప్రారంభోత్సవం చేశారు.

# నిబద్ధతతో పనిచేస్తేనే వ్యవస్థ మనుగడ..... అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి

## ఎంపికైన గ్రామపాలన అధికారుల నుండి ఆప్షన్ ఫారం స్వీకరణ

## పరీక్షలో ఉత్తీర్ణులైన గ్రామ పాలన అధికారులతో సమావేశం నిర్వహించిన అదనపు కలెక్టర్



**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**





నిబద్ధతతో పనిచేస్తేనే వ్యవస్థ మనుగడ సాధ్యమవుతుందని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అన్నారు.ఇటీవల నిర్వహించిన పరీక్షలో ఉత్తీర్ణులైన గ్రామ పాలన అధికారులతో కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ గురువారం సమావేశం నిర్వహించి, ఆప్షన్ ఫారం లను స్వీకరించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో ఉన్న 299 క్లస్టర్ లలో రెవెన్యూ పరిపాలన పటిష్టతకు ప్రభుత్వం గ్రామ పాలన అధికారుల నియామకానికి నిర్ణయం తీసుకుందని, ఇటీవల నిర్వహించిన పరీక్షలో 253 మంది ఉత్తీర్ణత సాధించారని, వీరిలో 240 మంది లోకల్, 13 మంది నాన్ లోకల్ ఉన్నారని తెలిపారు.3 సంవత్సరాల తర్వాత మళ్లీ సొంత ఇంటికి వచ్చినట్లు రెవెన్యూ శాఖకు గ్రామ పాలన అధికారుల రూపంలో విఆర్ఓ, విఆర్ఏలు రావడం జరుగుతుందని అన్నారు. గతంలో గ్రామీణ ప్రాంతం నుంచి సీసీఎల్ఏ వరకు రెవెన్యూ వ్యవస్థ పటిష్టంగా ఉండేదని, ఎప్పటికప్పుడు నియతకాల నివేదికలు సమర్పించాల్సి ఉండేదని అన్నారు. రెవెన్యూ వ్యవస్థ గ్రామీణ ప్రాంతం నుంచి మరోసారి బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని ప్రభుత్వం గుర్తించిందని అన్నారు. వరదల వంటి విపత్కర సమయంలో కూడా రెవెన్యూ వ్యవస్థ తరపున గ్రామీణ ప్రాంతాల్లో విఆర్ఓ బాధ్యతతో పనిచేసే వారని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న రెవెన్యూ వ్యవస్థ నిర్వహణ బాధ్యతలు మరోసారి ప్రభుత్వం నమ్మకంతో అప్పగిస్తున్నదని, అధికారులు నిబద్ధతతో పని చేస్తేనే వ్యవస్థ మనుగడ కొనసాగుతుందని, ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని మనల్ని మనం నిరూపించుకోవాలని అదనపు కలెక్టర్ స్పష్టం చేశారు.గ్రామపాలన అధికారులకు అవసరమైన శిక్షణ కూడా అందిస్తామని అన్నారు. శుక్రవారం సీఎం చేతుల మీదుగా నియామక పత్రాలు తీసుకున్న వెంటనే 15 రోజులలో విధులలో చేరాలని అన్నారు. శుక్రవారం హైదరాబాదులో ముఖ్యమంత్రి చేతుల మీదుగా ఆర్డర్ తీసుకునేందుకు జిల్లా కేంద్రం నుండి అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. అనంతరం అదనపు కలెక్టర్, డి.ఆర్.ఓ. లు ఎంపికైన గ్రామపాలన అధికారులతో కలిసి కేక్ కట్ చేశారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారిణి ఏ. పద్మశ్రీ, కలెక్టరేట్ ఏఓ కె. శ్రీనివాస రావు, జిల్లా క్రీడా అధికారి/రెవెన్యూ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షులు సునీల్ రెడ్డి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ శివ గణేష్, స్టార్ బాయ్స్ యూత్ ఆధ్వర్యంలో అన్నదానం..

## ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ నేత “చల్లా కృష్ణ”

ఖమ్మం నగరములో 59వ, డివిజన్ దానవాయిగూడెం కాలనీలో 5, 2, లైన్లో నిర్వహించిన శ్రీ శివ గణేష్ ఉత్సవ కమిటీ, స్టార్ బాయ్స్ యూత్ నవరాత్రోత్సవములులో భాగంగా గురువారం ఈ రెండు కమిటీ ల ఆధ్వర్యంలో అన్నదానం కార్యక్రమం నిర్వహించారు . ఈ కార్యక్రమానికి





ముఖ్యఅతిథిలుగా ఖమ్మం 59 వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత “చల్లా కృష్ణ “ పాల్గొని వినాయక స్వామి వారిని దర్శించుకుని అన్నదానం ప్రారంభించారు . అన్నం పరబ్రహ్మ స్వరూపం అంటారు . అన్నం లేనిది ఏ ప్రాణి జీవించలేదు . అన్నం ఎటువంటి లోటు లేకుండా దొరకడం అంటే సాక్షాత్తు ఆ కాశీ అన్నపూర్ణ అమ్మవారు . అన్నమును వృధా చేయకుండా తగినంతగా పెట్టుకోవాలని అన్నారు . ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రజలంతా పాల్గొని గణేష్ ఆశీర్వాదాలు అందరికీ ఉండాలని పేర్కొన్నారు.

Printed, Published and Owned by Pittala Ramakrishna, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana) Printed at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada,Nalgonda - 508 001. (Telangana) Published at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana)Editor: PITTALA RAMAKRISHNA, Cell: 9396218955